

ప్రజాహితమే మా అభిమతం
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
Telangana
హైదరాబాద్
గురువారం, 20 ఫిబ్రవరి 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.
సంపుటి: 16 | సంచిక: 50
పేజీలు: 08 | వెల: రూ.2:00



## సీఈసీగా బాధ్యతలు స్వీకరించిన జ్ఞానేశ్ కుమార్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి19(సాక్ష్యం): భారత 26వ ప్రధాన ఎన్నికల కమిషనర్(సిఈసి)గా జ్ఞానేష్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మార్చి 2024 నుండి ఎన్నికల కమిషనర్‌గా ఉన్న ఆయన సోమవారం నాడు సిఈసిగా పదోన్నతి పొందారు. మంగళవారం పదవీ విరమణ చేసిన రాజీవ్ కుమార్

మిగతా 2 లో..



## హైదరాబాద్ వేదికగా ప్రపంచ అందాల పోటీలు

72వ మిస్‌వరల్డ్ పోటీలకు తెలంగాణ ఆతిథ్యం

హైదాబాద్,ఫిబ్రవరి19(సాక్ష్యం): ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురుచూసే ప్రపంచ అందాల పోటీలకు హైదరాబాద్ వేదిక కానున్నది. ప్రతిష్టాత్మక మిస్ వరల్డ్ పోటీలను హైదరాబాద్‌లో నిర్వహించాలని

మిగతా 2 లో..



తెలంగాణలో మళ్లీ వందశాతం అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్‌లో జరుగుతున్నది. భేటీలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలపై కార్యక్రమాల నిర్వహణపై, సభ్యత్వ నమోదు, సంస్థాగత కమిటీలు, ప్లీనరి అంశాలపై నేతలతో కేసీఆర్ చర్చించి.. శ్రేణులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేస్తున్నారు. ఈ సందర్భంగా పార్టీ ఆవిర్భావం మొదలు ఇప్పటి వరకు సుదీర్ఘ ప్రస్థానాన్ని పార్టీ నేతలకు గుర్తు చేశారు.

# వందశాతం మళ్లీ మనదే అధికారం



## అన్నిరంగాల్లో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

- కాంగ్రెస్ వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- ఎప్పటికీ తెలంగాణ రక్షణ కవచం బీఆర్ఎస్సే
- డిలీట్ చేస్తే పదేండ్ల ప్రగతి మాయమైతదా?
- తెలంగాణ అసాధారణ పోరాట చైతన్యం ఆవిరికావొద్దు
- మరోపేరుతో మళ్లీ అడుగుపెట్టేందుకు చంద్రబాబు కుట్ర
- ఇంత తెలివితక్కువ పాలనను నా జీవితంలో చూడలేదు
- ఫిరాయింపు ఎమ్మెల్యేలపై సుప్రీం తీర్పు రాబోతున్నది
- పార్టీ సభ్యత్వ నమోదు, ప్లీనరీపై చర్చ
- బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో కేసీఆర్

హైదరాబాద్,ఫిబ్రవరి19(సాక్ష్యం): తెలంగాణలో మళ్లీ వందశాతం అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ధీమా వ్యక్తం చేశారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై ఇక దృష్టి పెడతానని కేసీఆర్ అన్నారు. బుధవారం ఉదయం బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో కెసిఆర్ మాట్లాడుతూ .. ఏప్రిల్ 10 నుంచి 27 వరకు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని ప్రకటించారు. ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అక్టోబర్, నవంబర్‌లో పార్టీ అధ్యక్ష ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్‌లో జరిగింది. భేటీలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలపై కార్యక్రమాల నిర్వహణపై, సభ్యత్వ నమోదు, సంస్థాగత కమిటీలు, ప్లీనరి అంశాలపై నేతలతో కేసీఆర్ చర్చించి.. శ్రేణులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా పార్టీ ఆవిర్భావం మొదలు ఇప్పటి వరకు సుదీర్ఘ ప్రస్థానాన్ని పార్టీ నేతలకు గుర్తు చేశారు. ఉద్యమం, తెలంగాణ అభివృద్ధి కోసం చేసిన కృషిని వివరించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని.. ప్రజల కోసం పోరాటం చేయాలని

మిగతా 2 లో..



# పకడ్బందీగా ఎల్ఆర్ఎస్ అమలు

నాలుగేళ్లుగా రిజిస్ట్రేషన్ కాని ప్లాట్లకు రెగ్యులరైజేషన్

ఎల్ఆర్ఎస్ పథకంలో రెగ్యులరైజేషన్కు అవకాశం

మార్చి 31 వరకు 25 శాతం రాయితీ పొందే అవకాశం

సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ కలిగిన వారికి 25 శాతం రాయితీ

## ఎల్ఆర్ఎస్‌పై మంత్రుల సమీక్ష

హైదరాబాద్,ఫిబ్రవరి19(సాక్ష్యం): సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఎల్ఆర్ఎస్ (భూ క్రమబద్ధీకరణ పథకం) అమలులో వేగం పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకం అమలు ప్రగతిపై బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుదిల్ల శ్రీధర్ బాబులు పాల్గొన్నారు. ఎల్ఆర్ఎస్ పథకం అమలులో వేగం పెంచే కార్యక్రమంలో భాగంగా 25 శాతం రాయితీ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ప్లాట్ కొనుగోలుదారులకు ఈ రాయితీని మార్చి 31 వరకు వెసులుబాటు కల్పించింది. దీంతో పాటు వ్యక్తిగతంగా ప్లాట్లు కొనుగోలు చేసి రిజిస్టర్ చేసుకోని వారికి, లే అవుట్లో పెద్ద సంఖ్యలో విక్రయం కాకుండా ఉన్న ప్లాట్ల రెగ్యులరైజేషన్కు పలు వెసులుబాట్లు కల్పిస్తూ మంత్రులు నిర్ణయం తీసుకున్నారు. ఒక లేఅవుట్లో 10 శాతం

మిగతా 2 లో..

## ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీశ్‌రావుకు ఊరట

కేసు దర్యాప్తుపై హైకోర్టు స్టే

హైదరాబాద్,ఫిబ్రవరి19(సాక్ష్యం): ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి హరీశ్‌రావు, రాధా కిషన్‌రావుకు హైకోర్టులో ఊరట లభించింది. పంజాగుట్ట పీఎస్‌లో నమోదైన కేసు దర్యాప్తుపై హైకోర్టు స్టే ఇచ్చింది. పిటిషన్‌పై తదుపరి విచారణ చేపట్టే వరకు ఎలాంటి చర్యలు చేపట్టవద్దని

## భారత్, ఖతార్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం

ద్వంద్వ పన్నుల విధానం రద్దు ఒప్పందాలపై సంతకాలు

ద్వైపాక్షిక వాణిజ్య రెట్టింపుపై కీలక ఒప్పందాలు

భారత్‌లో ఖతర్ పాలకుడు రెండు రోజుల పర్యటన



న్యూఢిల్లీ,ఫిబ్రవరి19(సాక్ష్యం): ఇరు దేశాల మధ్య వాణిజ్యాన్ని పరుగులు పెట్టించేందుకు, వ్యూహాత్మక భాగస్వాములుగా ఎదిగేందుకు భారత్, ఖతార్ నిర్ణయించాయి. ఇందులో భాగంగా వచ్చే ఐదేళ్లలో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రెట్టింపు చేస్తూ సుమారు రూ.2.43 లక్షల కోట్ల (28 బిలియన్ డాలర్ల)కు తీసుకువెళ్లాలని లక్ష్యం నిర్దేశించుకున్నాయి. అలాగే రెండు దేశాల మధ్య

మిగతా 3 లో..

# ఉత్కంఠకు తెర..

## ఢిల్లీ సీఎంపై వీడిన ఉత్కంఠ



- రేఖాగుప్తాను ఎంపిక చేసిన బీజేపీ
- ఆమోదించిన బీజేపీ శాసనసభా పక్షం
- ప్రధాని మోడీ అధ్యక్షతన బీజేపీ భేటీలో నిర్ణయం
- నేడు రామ్‌లీలా మైదానంలో సీఎంగా రేఖాగుప్తా ప్రమాణం
- ప్రమాణ కార్యక్రమానికి హాజరవుతున్న ఎన్‌డిఏ పక్ష నేతలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి19(సాక్ష్యం): ఢిల్లీ సీఎం ఎవరనే ఉత్కంఠకు తెరపడింది. షాలీమార్ బాగ్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన రేఖా గుప్తాను బీజేపీ ఎమ్మెల్యేలు సీఎంగా ఎన్నుకున్నారు. రేమ్‌లీలా మైదానంలో జరిగే కార్యక్రమంలో ఆమె ఢిల్లీ సీఎంగా ప్రమాణస్వీకారం చేస్తారు. ముందునుంచీ ఆమె పేరుపైనే ప్రధాని మోడీ,అమిత్ షాలు మొగ్గు చూపారు. విద్యార్థి దశ నుంచి బిజెపి రాజకీయాలతో పెనవేసుకున్న రేఖాగుప్తాను బిజెపి అధిష్టానం గుర్తించి సిఎం పీఠంపై కూర్చోబెట్టింది. ఢిల్లీ ఎన్నికలు 5న జరగగా ఫిబ్రవరి8వ తేదీన ఫలితాలు వెల్లడైనప్పటినుంచి ఢిల్లీ సీఎంగా బీజేపీ ఎవరిని ఎంపిక చేస్తుందనే ఉత్కంఠ కొనసాగుతూ వచ్చింది.ఈ క్రమంలో బుధవారం సమావేశమైన బీజేపీ శాసనసభ పక్షం

మిగతా 3 లో..

## కుంభమేళాతో అయోధ్య, వారణాసిలకు తాకిడి

- భారీగా తరలివస్తున్న భక్తులతో జనసంద్రం
- అయోధ్య రామాలయ పనులకు తీవ్ర అంతరాయం

అయోధ్య,ఫిబ్రవరి19(సాక్ష్యం): మహాకుంభమేళా సందర్భంగా వారణాసి, అయోధ్య రామమందిరానికి భక్తుల తాకిడి భారీగా పెరిగింది. దీంతో ఈ రెండు నగరాల్లో వాహన రాకపోకలు కూడా ఇబ్బందిగా మారాయి. కుంభమేళా తిరుగు ప్రయాణంలో భక్తులు అయోధ్య, వారణాసిలను దర్శించుకుంటున్నారు. ఈ క్రమంలో అయోధ్య రామమందిరం నిర్మాణ పనులు ఆగిపోయాయని కమిటీ ఛైర్మన్ నృపేంద్ర మిశ్రా తెలిపారు. రామాలయ నిర్మాణ పనులు

మిగతా 3 లో..



## రూ.1554.99 కోట్ల అదనపు సాయం

వివిధ రాష్ట్రాలకు వరదసాయం నిధులు విడుదల

ఏపీ, తెలంగాణకు కూడా కేటాయింపులు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి19(సాక్ష్యం): గత ఏడాది సంభవించిన విపత్తులు, వరదలకు సంబంధించిన సాయాన్ని కేంద్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ ఐదు

మిగతా 2 లో..

## రైతులకు కేంద్రం శుభవార్త

24న పీఎం కిసాన్ నిధులు విడుదల

న్యూఢిల్లీ,ఫిబ్రవరి19(సాక్ష్యం): దేశవ్యాప్తంగా ఉండే రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. అన్నదాతల పెట్టుబడుల సహాయార్థం ఇచ్చే పిఎం కిసాన్ పథకం 19వ విడత విడుదల తేదీని కేంద్రం ప్రకటించింది. బిహార్‌లోని భాగల్పూర్‌లో ఈ నిధులను ప్రధాని నరేంద్రమోదీ 24న విడుదల చేస్తారు. తద్వారా ఇందులో నమోదు చేసుకున్న ప్రతి రైతు ఖాతాలో రూ.2వేలు జమా కానున్నాయి.ఈ పథకం దార్వా 9.7 కోట్ల మంది రైతులకు లబ్ది చేకూరుతుందని అధికారులు తెలిపారు. ఈ నిధులను అందుకోవాలంటే.. ఇ-కెవైసి పూర్తి చేసి.. ఎన్‌పిసిఐ, ఆధార్‌తో అనుసంధానించిన బ్యాంకు ఖాతా ఉండటం తప్పనిసరి. పిఎం కిసాన్ వెబ్‌సైట్‌లో తమ స్టేటస్ కానీ, రైతుల పేరు ఉందో లేదో తెలుసుకోవచ్చని అన్నారు. అంతేకాక.. పిఎం కిసాన్ యాప్ కూడా అందులో ఉందని పేర్కొన్నారు..

## వనపర్తి జిల్లాలో బర్డ్‌ఫ్లూ కలకలం..

4వేలకుగా పైగా చనిపోయిన కోళ్లు

సమాచారం ఇచ్చినా పట్టించుకోని అధికారులు



వనపర్తి,ఫిబ్రవరి19(సాక్ష్యం): జిల్లాలోని బర్డ్ ఫ్లూ కలకలం రేపుతోంది. మదనపురం మండలం కొన్నూరు గ్రామంలో శివకేశవరెడ్డి అనే రైతుకు చెందిన కోళ్ల ఫామ్‌లో 4000 కోళ్లు మృత్యువాతపడ్డాయి. బర్డ్ ఫ్లూ వ్యాధితో ఇంత పెద్ద సంఖ్యలో కోళ్లులో మృతి చెందినట్లు తెలుస్తోంది. ఎప్పటి లాగే బుధవారం ఉదయం రైతు శివకేశవరెడ్డి కోళ్లఫామ్‌కు వచ్చి చూడగా వేల సంఖ్యలో కోళ్లు చనిపోయి కనిపించాయి. దీంతో వాటిని గుంతలో పోద్చేశారు. అయితే నాలు గువేళ్ల కోళ్ల మృతిపై వెటర్నరీ అధికారులకు రైతు సమాచారం ఇచ్చాడు. అయితే అధికారులు పట్టించుకోకపోవడంతో రైతు ఆగ్రహం వ్యక్తం చేశాడు. కోళ్లు చనిపోవడంపై రైతు మాట్లాడుతూ.. ఇన్ని కోళ్లు చనిపోవడానికి కారణం ఏంటో చెప్పాలని..

మిగతా 3 లో..

# సంపాదకీయం

## సమర్థ నాయకత్వమే కాంగ్రెస్ సమస్య !

గుర్రం ఎంత వడిగలదైనా..రౌతు సరిగా లేకపోతే అది కుంటుతూ నడుస్తుందని సామెత. ఇప్పుడు కాంగ్రెస్ పరిస్థితి అదే. కాంగ్రెస్ పార్టీకి సమర్థ నాయకత్వమే ఇప్పుడు లోపం. దానిని అందిపుచ్చుకునే ప్రయత్నం చేయడంలో రాహుల్ పెద్దగా పని చేయడం లేదు. ఆయన ఛరిష్మా పనిచేయడం లేదు. గత పార్లమెంట్‌లో ప్రతిపక్షహోదా కూడా దక్కని పార్టీకి ప్రజలు ఈ ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా కల్పించారు. లోక్‌సభలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రతిపక్షనేతగా ఉన్నారు. అయితే ఆయనక ఈ దేశంపైనా, సమస్యలపైనా పెద్దగా అవగాహన లేకపోవడం ప్రజలు చేసుకున్న దురదృష్టంగా చెప్పుకోవాలి. సమర్థత లేకపోవడం వల్లనే లోక్‌సభలో ప్రజల సమస్యలపై గట్టిగా నిలదీయలేక చతికిల పడుతున్నారు. విపక్షనేత ఎంత సమర్థుడ యితే అంతగా అధికార పక్షం ఒళ్లు దగ్గర పెట్టుకుని పాలన చేస్తుంది. కాంగ్రెస్‌లో ఆ లక్షణాలు కనిపించడం లేదు. అలాంటి లక్ష్యం కూడా కానరావడం లేదు. కేవలం సొంత ఎజెండాతో పోవడం వల్లనే మోడీ మరింత బలోపేతం అవుతున్నాడు. కూటమిగా ఏర్పడ్డ ఇండియా కూటమి ఓ రకంగా చెప్పాలంటే విచ్ఛిన్నం అయ్యిందనే చెప్పాలి. ఆప్ అంటే కాంగ్రెస్‌కు పడదు. కాంగ్రెస్ అంటే మమతా బెనర్జీకి పడదు. నాయకుడు అన్నవాడు విపక్షంలో ఉంటే విపక్ష పార్టీలను కలుపుకుని పోవాలి. కానీ ర ఆహుల్‌లో అలాంటి నాయకత్వ లక్షనాలు మచ్చుకైనా కానరావడం లేదు. ఇకపోతే ప్రాంతీయ పార్టీలు అధికారం వెలగబెట్టడం, అప్పులు చేయడం, రాష్ట్రాలను దివాళా తీయించడం అలవాటుగా చేసుకున్నాయి. కెసిఆర్, జగన్ పాలనతో ఉభయ తెలుగు రాష్ట్రాలు ఆర్థికంగా దివాళా తీసాయి. క్రమక్రమంగా ఆయా ప్రాంతీయ పార్టీలను, వాటి నాయకులు రాష్ట్రాలను తమ సొంత ఆస్తులుగా,జాగీర్లుగా మార్చి ఏలుతున్నారు. అయితే వాటిని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారు. దానికి స్పష్టమైన సంకేతంగా మన ఉమ్మడి ఎపి అని వేరుగా చెప్పనక్కరలేదు. ఈ రెండు రాష్ట్రాల్లో కుటుంబ పెత్తనం, నేతల అహంకారం పెరిగిపోవడంతో ప్రజలు వారిని అధికారం నుంచి దూరం పెట్టారు. కర్నాటకలో ఓ వెలుగు వెలిగిన దేవెగౌడ, కుమారస్వామిల జేడీఎస్ ఇప్పుడు బిజెపికి తోకపార్టీగా మిగిలిపోయింది. ఇక మొన్నటి ఢిల్లీ ఎన్నికల్లో ఆప్‌ను కూడా ప్రజలు ఊడ్చిపడేశారు. ఈ పరిస్థితులు చూస్తుంటే భవిష్యత్తులో పశ్చిమబెంగాల్లో మమత సారథ్యంలోని తృణమూల్ కాంగ్రెస్, బిహార్‌లో నితీష్ సారథ్యంలోని జేడీయూలకు ఇదే గతిపట్టినా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు. 2014కు ముందు దేశంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ స్థానాన్ని ఒక దశాబ్దం నుంచి ఆయా ప్రాంతీయ పార్టీలు ఆక్రమించు కున్నాయి. యూపిఎ కూటమిలోని పార్టీల అవినీతిని భూతద్దంలో చూపెట్టి రాజకీయాల్లోకి గోబెల్స్ ప్రచారంతో వచ్చిన అర్వింద్ కేజీ్రవాల్ సైతం నేడు అదే అవినీతి కేసులతో ప్రజల చేతిలో దెబ్బతిన్నాడు. ఇప్పుడు అవినీతి వ్యతిరేకత నినాదాన్ని తుడిచిపెట్టేశాడు. దేశానికి దిశా నిర్దేశం చేయగల సమర్థుడని నమ్మిన ప్రజలను కేజ్రీవాల్ మోసం చేశాడు. కాంగ్రెస్ ముక్త్ భారత్ అనే నినాదాన్ని నిజం చేయాలనే మోడీ కలలు ఏమాత్రం నెరవేరడం లేదు. ఎందుకంటే ప్రజలు మోడీ విధానాల పైనా గుర్రుగా ఉన్నారు. నిత్యావసర ధరల పెరుగుదల,నిరుద్యోగం, జిఎస్టీ వంటి సమస్యలను పట్టించుకోక పోవడంతో ప్రజలు మరోమారు కాంగ్రెస్‌కు ఊపిరి పోశారు. మోడీ సరిగా వ్యవహరించివుంటే కాంగ్రెస్‌కు ఈ అవకాశం కూడా వచ్చివుండేది కాదు. ఉత్తరాది హిందీ రాష్ట్రాల్లో బీజేపీకి కొంత అనుకూలించి అధికారంలోకి రాగలిగి నప్పటికీ బిజెపిలో భయాందోళనలను కలిగిస్తోంది. ఎందుకంటే దాదాపు పదేళ్ల తర్వాత పార్లమెంట్లో ప్రతిపక్ష హోదాను కాంగ్రెస్ దక్కించుకుంది. ఈ పరిణామాలు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ను బలీయ శక్తిగా నిలిపి జాతీయ రాజకీయాల్లో తన పూర్వవైభవానికి తీసుకొని రాకున్నా బిజెపికి డేంజర్ బెల్స్ కనిపించేలా చేశాయి. అయితే ఈ పరిణామాలతో బిజెపి మేల్కోవడం లేదు. అలాగే కాంగ్రెస్ కూడా సమర్థంగా పనిచేయడం లేదు. అవినీతి వ్యతిరేక ప్రచారంతో దూసుకువచ్చిన కేజ్రీవాల్ సైతం కొట్టుకు పోవడంతో భారత రాజకీయాల్లో ఇప్పుడు పెద్ద అగాథం ఏర్పడింది. దేశంలో కాంగ్రెస్, బీజేపీలను ఎదుర్కొనే సత్తా ప్రాంతీయ పార్టీలకు లేదు. ఉమ్మడిగా పోరాడలన్న ధైర్యం కాంగ్రెస్‌లో లేదు. సామర్థ్యం ఉన్న నాయకుడు గా రాహుల్ గాంధీ రాణించడం లేదు. పెద్ద రాష్ట్రమైన యూపీలో బీఎస్పీ పూర్తిగా చతికిలపడిపోయింది, దీంతో అక్కడి దళిత, మైనార్టీలంతా కాంగ్రెస్,సమాజ్‌వాది లను అక్కున చేర్చుకున్నారు. అయితే యోగి ఆదిత్యనాథ్ పాలన బాగున్నా జాతీయస్థాయి సమస్యలు ఆయనకు కూడా మింగుడు పడడం లేదు. విపక్ష నేతగా రాహుల్ గట్టిగా నిలబడాలంటే ఆయన చుట్టూ ఉన్న కోటరీ మారాలి. మంచి విపక్షనేతగా ఎదగాలి. సమసయలపై అధ్యయనం చేయాలి. కేవలం మోడీని తిడుతూ కూర్చోకుండా ఆయా సమస్యలను ముందుకేసుకుని పోరాడాలి. ప్రజల్లో అప్పుడే రాహుల్ పట్ల నమ్మకం ఏర్పడగలదు. ప్రతిపక్ష నేత పాత్రను పోషిస్తున్న రాహుల్ గాంధీకి ఆదరణ పెరగాలంటే పోరాటాలు చేయాలి. ఎక్కడ సమస్యలు ఉన్నా పరుగెత్తాలి. సమస్యల మూలాలను పసిగట్టాలి. ప్రజలకు అండగా పోరాడాలి. పెరిగిపోతున్న అసమానత లను, కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వం దాసోహం అవుతున్న తీరును మరింత సమర్థవంతంగా ప్రజలకు తెలియజేస్తూ పోరాట పంథాను మార్చుకోగలగాలి. రాహుల్ ఈ సమర్థ పోరాటమే కాంగ్రెస్ పార్టీ పునాదుల్ని మరింత సుస్థిరం చేస్తుంది. కర్నాటక, తెలంగాణల్లో అధికారం దక్కినా కాంగ్రెస్ పాలనా తీరులో మాత్రం మార్పు రాలేదు. రాబోయే రోజుల్లో ఉత్తరాదిలోనూ ప్రాంతీయ పార్టీల స్థానాన్ని తిరిగి కైవసం చేసుకోవ డానికి అన్ని అవకాశాలు అధికంగా ఉన్నాయి. కావాల్సిందల్లా కార్యాచరణ. ధృఢసంకల్పం మాత్రమే.ఇది తక్షణం బీజేపీకి నష్టం కలిగించకున్నా.. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ తన సామర్థ్యాన్ని, బలాన్ని పెంచుకో వడానికి ఉపయోగపడ్తుంది. దీన్ని అందిపుచ్చుకునే సమర్థ నాయకత్వం రాహుల్ గాంధీకి ఉందా లేదా అన్నది ఆయన చేసే పోరాటంతో మాత్రమే తెలుస్తుంది.



# వందశాతం మళ్లీ మనదే అధికారం



మొదటిపేజీ తరువాయి..

శ్రేణులకు కేసీఆర్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ కోసం పోరాడగలదని స్పష్టం చేశారు. ప్రజల కష్టాలు బీఆర్ఎస్‌కు మాత్రమే తెలుసునన్నారు. వందశాతం మళ్లీ అధికారంలోకి వస్తామని చెప్పారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ కాంగ్రెస్ పాలనలో మళ్లీ వెనక్కి వెళు తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాతికేళ్ల స్ఫూర్తితో మళ్లీ తెలంగాణను నిలబెట్టుకునేందుకు పోరాడాలని పిలుపునిచ్చారు.
భారాస మాత్రమే తెలంగాణ కోసం పోరాడగలదు. ప్రజల కష్టాలు భారాసకు మాత్రమే తెలుసు. వంద శాతం మళ్లీ అధికారంలోకి వస్తాం. పోరాడి సాధించుకున్న తెలంగాణ మళ్లీ వెనక్కిపోతోంది. పాతికేళ్ల స్ఫూర్తితో మళ్లీ తెలంగాణను నిలబెట్టుకునేందుకు పోరాడాలి.'ఏడాది పొడవునా భారాస రజతోత్సవ కార్యక్రమాలు నిర్వహించాలి. ఏప్రిల్ 10న హైదరాబాద్‌లో భారాస ప్రతినిధుల సభ. రజతోత్సవ కార్యక్రమాల కోసం సబ్ కమిటీలు ఏర్పాటు చేయాలి. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై ఇక నుంచి దృష్టి సారిస్తాం అని అన్నారు. ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ ఉంటుంది. ఏప్రిల్ 10 నుంచి 27 వరకు సభ్యత్వ నమోదు. ఆ తర్వాత సంస్థాగత కమిటీల ఏర్పాటు. అక్టోబరు, నవంబర్‌లో పార్టీ అధ్యక్షత ఎన్నిక. పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం అందరూ కష్టపడాలి. ఒక్కసారి ఓటమికే కొట్టుకుపోయే పార్టీ కాదు భారాస. ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని రాష్ట్రాన్ని సాధించిన పార్టీ. ఎమ్మెల్యేలు పార్టీ మారిన 10 స్థానాల్లో ఉప ఎన్నికలు ఖాయం. ప్రజల్లో ప్రభుత్వం గ్రాఫ్ పడిపోతోంది.. ఇక లేవదు. పార్టీని గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ పటిష్ఠంగా నిర్మించాలి. పార్టీ, ప్రజల శాశ్వత విజయం కోసం పనిచేయాలి' అని కేసీఆర్ సూచించారు. రాజుల కాలం నుంచి నిజాం రాజుల దాకా రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా సాగిన సాయుధ పోరాటాలు.. తద్వారా ప్రజల్లో రగలిన చైతన్యాన్ని కేసీఆర్ సోదాహరణగా వివరించారు. నాటి హైదరాబాద్ సంస్థానం ఒక దేశంగా వెలుగొందిన తెలంగాణ, ప్రజాస్వామిక భారతదేశంలో విలీనమైన తర్వాత ఒక రాష్ట్రంగా కూడా తన అస్థిత్వాన్ని చాటుకోలేక పోవడం శోచనీయమని వాపోయారు. అందుకు రాజకీయంగా తెలంగాణ నాయకత్వాన్ని విస్మరించి, నాటి కాంగ్రెస్ పార్టీ అడుగడుగునా అనుసరించిన కుట్రపూరిత రాజకీయాలను ఏకరువు పెట్టారు. 'తెలంగాణ సమాజం అనుభవించిన భయంకరమైన గాయాలు, కష్టాలు, బాధలు ఒకనాటివి కావు. ఒకటిన్నర శతాబ్దం పాటు కొనసాగిన బాధల.. గాయాల చరిత్ర తెలంగాణది. రాచరిక పాలన నుంచి భూస్వాములు, గడీల దొరల పీడన అంతా ఒక పెద్ద దుఃఖం. ఇప్పుడు చాలామంది చాలా మాట్లాడుతుంటారు కానీ, తెలంగాణ చరిత్రను అర్థం చేసుకుంటే గుండె బరువెకిపోతది. నేను ఒక వ్యక్తిగా ఒక దశాబ్దం పాటు స్వయంగా ఆ క్షోభ అనుభవించిన. నలిగిపోయిన. నేను మొదలైననాడు తెలంగాణ వస్తదని ఒకరిలో కూడా విశ్వాసం లేకుండె' అని కేసీఆర్ గుర్తుచేసుకున్నారు. ఎకడ చూసినా తెలంగాణలో నెత్తురు ఏరులై పారిన సందర్భంలో తన ఉద్యమ ప్రస్థానాన్ని వివరించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా తెలంగాణకు రాలేదని, తెలంగాణ ఇంకా నిజాంపాలనలో ఉంటే భారత మిలటరీ సైనిక ఆక్రమణకు పాల్పడిందని కేసీఆర్ వివరించారు. భారత ప్రభుత్వం చేపట్టిన సైనిక చర్యతో 20-30 వేల మంది ప్రాణాలు కోల్పోయారని, వీరిలో కొంత మంది రజాకార్లు ఉన్నా మరికొంత మంది సామాన్యులు, కమ్యూనిస్టులు కూడా ఉన్నారని, మాజీ హోంమంత్రి దివంగత నాయిని నర్సింహారెడ్డి తండ్రి వంటివారు ఎందరో మరణించారని గుర్తుచేశారు. సాయుధ పోరాటం తర్వాత తెలంగాణను ఆంధ్రాలో అన్యాయంగా విలీనం చేయడం వల్ల యువత, ప్రజల్లో అలజడి పెరిగిందని తెలిపారు. 'ఆత్మగౌరవ పోరాటాలు చేసిండ్రు. ఇడ్లీ సాంబార్ గో బ్యాక్' వంటి అనేక ఉద్యమాలు మొదలైనయి. తెలంగాణకు ప్రత్యేక రాష్ట్రంగా కొనసాగే అన్ని అర్హతలు ఉన్నయని మొదటి రాష్ట్రాల పునర్విభజన సంఘం (ఫజల్ అలీ కమిషన్) స్పష్టం చేసింది' అని గుర్తుచేశారు. 'ఫజల్ అలీ కమిషన్ సిఫారసులను తుంగలో తొకింది నాటి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం. అట్లా 1969 ఉద్యమంలో తెలంగాణ బిడ్డలను పిట్టలను కాల్చినట్టు కాల్చేసింది నాటి కాంగ్రెస్ ప్రభుత్వం. ములీ రూల్స్‌కు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. అదే ఇందిరాగాంధీ పార్లమెంటు సాక్షిగా రాజ్యాంగాన్ని సవరించి మరీ ములీ రూల్స్ రద్దు చేసింది. ఇట్లా చెప్పుకొంటూ పోతే ఒక ద్రోహం కాదు. నీటి వాటాల కోసం బచావత్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పు, పలు రకాలుగా తెలంగాణ హకులను కాలరాసింది కాంగ్రెస్ పార్టీ. వీటినుంచి కాపాడేందుకు నాడు ఒక నాయకుడు కూడా మాట్లాడలేదు' అని గత స్థితిగతులను కేసీఆర్ వివరించారు.అంతకు ముందు ఎర్రవెల్లిలోని వ్యవసాయక్షేత్రం నుంచి కేసీఆర్ తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు తెలంగాణ భవన్ వద్ద పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు రాష్ట్ర కార్యవర్గం, జిల్లా అధ్యక్షులు, ప్రస్తుత, మాజీ ఎంపీలు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, డీసీసీబీ, డీసీఎంఎస్ అధ్యక్షులు, పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీలు హాజరయ్యారు.

# పకడ్బందీగా ఎల్ఆర్ఎస్ అమలు



మొదటిపేజీ తరువాయి..

ప్లాట్లు రిజిస్టర్ అయి ఉండి మిగిలిపోయిన 90 శాతం ప్లాట్ లకు ఎల్ఆర్ఎస్ పథకంలో రెగ్యులరైజేషన్కు అవకాశం కల్పించారు. వీరు కూడా మార్చి 31 వరకు 25 శాతం రాయితీ పొందే అవకాశం కల్పించాలని నిర్ణయించారు. ప్లాట్లు కొనుగోలు చేసి సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ కలిగిన వారికి కూడా 31 లోగా ఎల్ఆర్ఎస్ చేసుకుంటే 25 శాతం రాయితీ కల్పిస్తూ మంత్రులు నిర్ణయం తీసుకున్నారు. పేద ప్రజలు, గత నాలుగు సంవత్సరాల నుంచి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం గురించి ఎదురు చూస్తున్నారు. పేదల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా మంత్రులు విజ్ఞప్తి చేశారు. ఈ పథకాన్ని రోజువారీగా సమీక్షించి నిర్ణయించారు. ఎల్ఆర్ఎస్ అమలులో భాగంగా పలు వెసలుబాట్లు కల్పిస్తున్న నేపథ్యంలో నిషేధిత జాబితాలో ఉన్న భూముల విషయంలో మాత్రం జాగ్రత్తగా ఉండాలని, వీటి విషయంలో కఠినంగా వ్యవహరించాలని మంత్రులు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సామాన్య ప్రజలు ఇబ్బంది పడకుండా ఎల్ఆర్ఎస్ పథకాన్ని సులభతరం చేయాలన్న ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. ఎల్ఆర్ఎస్ కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఎల్ఆర్ఎస్ రెగ్యులరైజేషన్ కోసం సంబంధించి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్దనే చెల్లింపులు చేసి ప్లాట్ల రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

# ఫామ్‌హౌజ్ వీడారు..కానీ ప్రజలను చేరుకోలేరు

## ఉప ఎన్నికలంటూ కార్యకర్తలను నమ్మించే యత్నం

## కెసిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ ఎంపి చామల

హైదరాబాద్,ఫిబ్రవరి19(సాక్ష్యం): ఉప ఎన్నికలంటూ ..బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ వ్యాఖ్యలపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ త్వరలో ఉప ఎన్నికలు వస్తాయి అంటున్నారు. ఐదు ఏండ్ల వరకు ఉప ఎన్నికలు వచ్చే అవకాశం లేదు. లోకల్ బాడీ ఎన్నికల్లో కూడా మీకు ఉనికి లేదు. అందుకే కేసీఆర్ ఇలాంటి మెసేజ్ లు ఇస్తున్నారని మండిపడ్డారు. ఇదంతా కేవలం కార్యకర్తల్లో ధైర్యం నింపడానికేనని అన్నారు. ఫామ్ హౌస్ నుంచి బయటకు వచ్చి కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోయిందని కార్యకర్తల ముందు అంటున్నారు. కేవలం కార్యకర్తలను ఉత్తేజ పర్చడానికే కేసీఆర్ కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోయింది చెప్పారు. ఆయనకు చిత్తశుద్దే లేదు. చిత్త శుద్ధి ఉంటే ప్రతిపక్ష నేతగా అసెంబ్లీ కి వచ్చి ప్రజల సమస్యలు చర్చించే వారుని ఎంపీ కిరణ్‌కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా.. తెలంగాణ భవన్‌లో కేసీఆర్ అధ్యక్షతన పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశర చేశారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలో ఉపఎన్నికలు వస్తాయని బాంబు పేల్చారు. 'సిల్వర్ జూబ్లీ వేడుకలే ఇంపా÷-టg÷ంట్. ఈ సీఎం ఇంతలా ప్రజల్లో వ్యతిరేకత ఇంత తొందరగా వస్తుందనుకోలేదు. మనం ప్రతి సంవత్సరం ఆదాయం పెంచుకుంటూ పోయాం. ఈ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆదాయం పడిపోతుంది. అదే అధికారులు ఉన్నారు. కానీ ఈ ప్రభుత్వానికి చేయించుకోవడం రావడం లేదు. త్వరలో ఉపఎన్నికలు వస్తాయి. మీరు సిద్ధంగా ఉండండి. మళ్లీ మనదే అధికారం.. మీరే ఎమ్మెల్యేలు అవుతారని కేసీఆర్ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలను చామల తీవ్రంగా ఖండించారు. బిఆర్ఎస్‌ను ప్రజలు ఇక నమ్మేస్థితిలో లేరని అన్నారు.

# భర్తకు సేవ చేయాల్సి వస్తుందని... అల్లుడితో కలిసి హత్య చేసిన భార్య

## సహజ మరణంగా చిత్రీకరణ..

## మృతదేహంపై గుర్తులతో అనుమానం

## కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

హైదరాబాద్,ఫిబ్రవరి19(సాక్ష్యం): కొందరు చిన్నచిన్న కారణాలు తమకు ఇబ్బందులు కలుగుతాయనే భావనతో హత్యలకు పాల్పడి కటకటాలపాలవుతున్నారు... భర్త కష్ట కాలంలో ఉన్నప్పుడు అతనికి తోడుగా ఉండాల్సిన భార్య అతనికి సేవ చేయాల్సి వస్తుంది అని.. అల్లునితో కలసి హత్య చేసింది. వివరాల్లోకి వెళ్తే.. పైగా దీనిని సహజ మరణంగా చిత్రీకరించేందుకు ప్రయత్నించింది. కానీ అతని మెడపై కమిలిపోయిన గాయాలు ఉండటంతో.. మృతుడి సోదరి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అసలు విషయం బయటపడింది. కాగా ఈ ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. పోలీసుల కథనం ప్రకారం.. మెదక్ జిల్లా పాపన్నపేట (మం) బాచారం గ్రామానికి చెందిన కర్రెల ఆశయ్య (45), శివ్వమ్మలకు కూతురు లావణ్య, కొడుకు శివకుమార్ ఉన్నారు. కాగా వీరికి ఉన్న ఎకరన్నర అసైన్డ్ భూమిలో పంటలు పండకపోవడంతో, హైదరాబాద్ నగరానికి కూలీలుగా వలస వెళ్లారు. కాగా రోడ్డు ప్రమాదంలో కొడుకు చనిపోవడంతో తిరిగి మళ్లీ వారి స్వగ్రామానికి వచ్చారు. కూతురు లావణ్యను జూకల్‌కు చెందిన రమేశ్ అనే వ్యక్తికి ఇచ్చి వివాహం చేసి ఇల్లరికం తెచ్చారు. కాగా ఆశయ్య గ్రామంలోనే పశువులు కాస్తు ఉండేవాడు.. కాగా ఇటీవల వారికి ఉన్న పోలంలో బోరు వేసి, ఆ భూమిని వ్యవసాయనికి ఉపయోగంగా మార్చారు.. అయితే శని వారం పొలం పనులకు వెళ్లిన ఆశయ్య.. పొలం గట్టు పై నుంచి జారిపడగా, అతనికి తుంటి ఎముక విరిగింది..దీనితో ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆశయ్యకు శస్త్ర చికిత్సకు లక్షల్లో ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పారు. ఇంటికెళ్లిన తర్వాత వైద్య ఖర్చులు ఎలా భరించాలి అనుకున్నారో, అవిటితనంతో కుటుంబానికి భారమవుతాడని భావించారో, లేక రైతు బీమా కోసం ఆశ పడ్డారో తెలియదు కానీ అల్లుడు రమేష్‌తో కలిసి, శివ్వమ్మ నిద్రలో ఉన్న భర్త ఆశయ్య మెడకు తువ్వాలతో ఉరేసి హత్య చేసింది. పొద్దున లేవగానే ఆశయ్యది సహజ మరణంగా చిత్రీకరించారు. అయితే సోమవారం సాయంత్రం అంతిమయాత్ర జరుగుతుండగా ఆశయ్య మృతదేహాన్ని దింపుడు కల్లం వద్ద ఆపారు. ఆ సమయంలో మెడపై ఉన్న గుర్తులు చూసి మృతుడి సోదరికి అనుమానం వచ్చింది. దీంతో పోలీసులకు సమాచార మిచ్చారు. అక్కడకు చేరుకున్న పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ శవాన్ని స్వాధీనం చేసుకొని మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుడి సోదరి గంగమణి ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.

# సీఈసీగా బాధ్యతలు స్వీకరించిన జ్ఞానేశ్ కుమార్

మొదటిపేజీ తరువాయి..

స్థానంలో జ్ఞానేష్ కుమార్ పోల్ ప్యానెల్ అధిపతిగా నియమితులయ్యారు. అయితే ఆయన నియామకాన్ని కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకించింది. అర్ధరాత్రి సమయంలో సీఈసీ పేరు ప్రకటించడమేంటి? అని నిలదీసింది. ఇక ఆయన నియామకాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. బుధవారం విచారణకు రానున్నాయి.



# హైదరాబాద్ వేదికగా ప్రపంచ అందాల పోటీలు

మొదటిపేజీ తరువాయి..

నిర్వాహకులు నిర్ణయించారు. 72వ మిస్ వరల్డ్ పోటీలకు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనున్నది. దాదాపు నాలుగు వారాల పాటు జరిగే ఈ పోటీల ప్రారంభ, ముగింపు వేడుకలతో పాటు గ్రాండ్ ఫినాలేను సైతం హైదరాబాద్‌లోనే నిర్వహించనున్నారు. ప్రతిష్టాత్మక మిస్ వరల్డ్ ఫెస్టివల్‌లో 120కిపైగా దేశాలు పాల్గొంటాయి. బ్యూటీ విత్ ఏ పర్పస్




అనే థీమ్‌తో ఈ మిస్ వరల్డ్ పోటీలు నిర్వహించనుండగా.. దేశ విదేశాల ప్రతినిధులకు తెలంగాణ స్వాగతం పలుకబోతున్నది. మే 7 నుంచి ఈ అందాల పోటీలు జరగనున్నాయి. మే 31న గ్రాండ్ ఫినాలే నిర్వహిస్తారు. గతంలో న్యూఢిల్లీ, ముంబయి నగరాల్లో ఈ అందాల పోటీలు జరిగాయి. 71వ ఎడిషన్ ముంబయిలో నిర్వహించిన విషయం తెలిసిందే. ప్రపంచంలోనే అత్యుత్తమ మౌలిక సదుపాయాలున్న హైదరాబాద్ ఇప్పటికే పలు అంతర్జాతీయ వేడుకలకు వేదికైంది. తెలంగాణను పర్యాటకంగా ప్రపంచ పటంలో నిలబెట్టేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక ప్రణాళికలు చేపట్టాయి. తెలంగాణ జరూర్ ఆనా నినాదంతో టూరిజం శాఖ దేశ విదేశీ పర్యాటకులను ఇప్పటికే ఆహ్వానిస్తుంది. గొప్ప చేనేత వారసత్వం.. అద్భుతమైన పర్యాటక ప్రదేశాలు.. అరుదైన వంటకాలు.. విభిన్నమైన కళా వారత్వం ఉన్న తెలంగాణలో మిస్ వరల్డ్ పోటీలను స్వాగతిస్తున్నామని.. మిస్ వరల్డ్ లిమిటెడ్ చైర్మన్, సీఈఓ జూలియా మోర్లీ, తెలంగాణ పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ ప్రకటించారు.

# రూ.1554.99 కోట్ల అదనపు సాయం

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్రాలకు రూ.1554.99 కోట్ల అదనపు సాయాన్ని ఆమోదించింది. 2024లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశాతో పాటు నాగాలాండ్, త్రిపుర రాష్ట్రాల్లో సంభవించిన విపత్తులకుగానూ మోడీ సర్కార్ ఆయా రాష్ట్రాలకు విపత్తు సాయంపై అందజేసింది. ఏపీ, తెలంగాణలో ఆకస్మిక వరదలు రావడంతో పాటు కొండ చరియలు విరిగి పడటం లాంటి ప్రకృతి విపత్తులు జరిగిన మిగితా మూడు రాష్ట్రాలకు కలిపి నిధులు రిలీజ్ చేసింది.తాజాగా, కేంద్ర ప్రభుత్వం అదనంగా కేటాయించిన మొత్తం నిధులు రూ. 1554.99 కోట్లలో ఏపీకి రూ. 608.08 కోట్లు, తెలంగాణకు రూ. 231. 75 కోట్లు.. త్రిపురకు రూ. 288.93 కోట్లు, ఒడిశాకు రూ. 255.24 కోట్లు, నాగాలాండ్ కు 170. 99 కోట్ల రూపాయలను విడుదలకు నిర్ణయం తీసుకుంది. కాగా, గతేడాది వరదలు, విపత్తు కారణంగా నష్టపోయిన రాష్ట్రాలకు ఇప్పటికే కొన్ని నిధులు విడుదల చేయగా.. నష్టపోయిన ప్రాంతాల్లో కేంద్ర బృందాలు పర్యటించి నివేదికలు ఇచ్చిన మరో ఐదు రాష్ట్రాలకు అదనంగా నిధులను కేటాయించింది. అయితే, 2024-25 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర సర్కార్ ÷ూఆఖీఈలో భాగంగా 27 రాష్ట్రాలకు రూ. 18,322.80 కోట్లు విడుదల చేయగా.. 18 రాష్ట్రాలకు రూ. 4,808.30 కోట్లు రిలీజ్ చేసింది.

## కేసీఆర్ అధ్యక్షతన కీలక సమావేశం

### పార్టీ రజతోత్సవాలపై చర్చ
### ఏప్రిల్ 27న బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ
### ప్రజా ఉత్సవంగా బీఆర్ఎస్ రజతోత్సవం
### ఏడాది పొడవునా కార్యక్రమాల నిర్వహణ: కేటీఆర్

హైదరాబాద్,ఫిబ్రవరి19(సాక్ష్యం): బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన పార్టీ కీలక సమావేశం జరుగుతోంది. 2001 ఏప్రిల్ 27న ఆవిర్భవించిన బీఆర్ఎస్ పార్టీ 25వ వసంతంలోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో ఈ భేటీపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. తెలంగాణభవన్‌లో రాష్ట్ర కార్యవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. రాష్ట్ర కార్యవర్గం, జిల్లా అధ్యక్షులు, ప్రస్తుత, మాజీ ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, డీసీసీబీ, డీసీఎంఎస్ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు సమావేశానికి హాజరయ్యారు. ఈ నెలాఖరులో బహిరంగ సభ నిర్వహించాలని పార్టీ నాయకత్వం మొదట నిర్ణయించింది. అయితే బహిరంగ సభను ఈ నెలలో నిర్వహించడం కన్నా.. పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజు నిర్వహిస్తే బాగుంటందాన్న అంశంపై చర్చించారు. అధ్యక్ష ఎన్నిక నాటికి పార్టీ సభ్యత్వ నమోదు, గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి దాకా పార్టీ ప్రధాన కమిటీలు, అనుబంధ కమిటీల ఎన్నికల నిర్వహణ, సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో అధ్యక్ష ఎన్నిక నిర్వహణ తదితర అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పార్టీ చేపట్టాల్సిన కార్యాచరణ, అనుసరించే వ్యూహంపై పార్టీ శ్రేణులకు అధినేత కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. భారాస రజతోత్సవం.. ప్రజా ఉత్సవంగా జరపాలని నిర్ణయించినట్టు ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. ఏడాది పాటు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. కాంగ్రెస్ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక పాలనను తిప్పికొడతామని అన్నారు. తెలంగాణ భవన్‌లో అధినేత కేసీఆర్ అధ్యక్షతన పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. సమావేశం వివరాలు వెల్లడించారు. 'ప్రజా ఉద్యమాలు, విప్లవ పోరాటాలకు పురిటిగడ్డ తెలంగాణ. తెలంగాణ పోరాటంలో ప్రాణత్యాగాల గురించి సమావేశంలో గుర్తు చేసుకున్నాం. రాబోయే కాలంలో పార్టీ కార్యక్రమాలపై కేసీఆర్ దిశానిర్దేశంచేశారు. అధికారమే పరమావధిగా పనిచేసే ఆలోచన లేదు. తెలంగాణ అస్తిత్వం, ప్రజల ప్రయోజనాలే ముఖ్యం. భారాస రజతోత్సవాలు ఏడాది పాటు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించాం. ఉత్సవాల నిర్వహణకు సీనియర్ నేతల ఆధ్వర్యంలో త్వరలో కమిటీలను ఏర్పాటు చేయబోతున్నామని కేటీఆర్ తెలిపారు. ఇదిలావుంటే ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రకటించారు. తెలంగాణ భవన్‌లో కేసీఆర్ అధ్యక్షతన పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశమైంది. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వ నమోదు, సిల్వర్ జూబ్లీ వేడుకలు, పార్టీ సంస్థాగత ఎన్నికలపై చర్చించారు. పార్టీ సిల్వర్‌జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారు. ఏడాది పొడవునా ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలను నిర్వహించాలని శ్రేణులకు సూచించారు. అలాగే, పార్టీ కమిటీలు వేయాలని నిర్ణయించిన కేసీఆర్.. కమిటీలకు ఇన్‌చార్జ్‌గా హరీశ్‌రావుకు బాధ్యతలు అప్పగించారు. త్వరలోనే మహిళా కమిటీలను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఏప్రిల్ పదో తేదీ నుంచి బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని.. ప్రతి జిల్లా కేంద్రంలో పార్టీ సభ్యత్వ నమోదు కొనసాగుతుందన్నారు. అనుబంధ సంఘాల పటిష్టత కోసం సీనియర్ నేతలతో సబ్ కమిటీలు వేయనున్నట్లు తెలిపారు. అదే నెల 10న పార్టీ ప్రతినిధుల సభ ఉంటుందని చెప్పారు.

## ఢిల్లీ రైలు ప్రమాద ఘటనపై హైకోర్టు ఆగ్రహం

### పరిమితికి మించి టిక్కెట్లు ఎందుకు అమ్మారని ప్రశ్న
### వివరణ ఇవ్వాలని కేంద్రానికి, రైల్వేశాఖకు ఆదేశం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి19(సాక్ష్యం): ఢిల్లీ రైలు ప్రమాద ఘటనపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిందిపరిమితికి మించి టిక్కెట్లు ఎందుకు అమ్మారని ప్రశ్నించింది. ఇందుకు వివరణ ఇవ్వాలని కేంద్రానికి, రైల్వేశాఖకు ఆదేశం ఇచ్చింది. ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో గతవారం తొక్కిసలాట జరిగి 18 మంది మృతి చెందిన ఘటనపై కేంద్రం, భారత రైల్వేలపై ఢిల్లీ హైకోర్టు బుధవారంనాడు తీవ్ర స్థాయిలో స్పందించింది. పరిమితికి మించి ఎక్కువ టికెట్లు ఎందుకు అమ్మారని చీఫ్ జస్టిస్ డీకే ఉపాధ్యాయ్, జస్టిస్ తుషార్ గేదెలతో కూడిన ధర్మాసనం ప్రశ్నించింది. దీనిపై సమాధానం ఇవ్వాల్సిందిగా కేంద్రంతో పాటు, రైల్వేశాఖను ఆదేశించింది. రైలు బోగీల్లో సంఖ్యను పరిమితం చేయడం, దానిని ఉల్లంఘించిన వారికి 6 నెలల జైలు విధించే రైల్వే యాక్ట్‌లోని సెక్షన్‌ను అమలు చేసేలా చూడాలని కోరుతూ దాఖలైన ప్రజాప్రయోజనాల వ్యాజ్యంపై కోర్టు విచారణ జరిపింది. 'ప్రయాణికుల సంఖ్యను పరిమితం చేసేలా ఉన్న నిబంధనలు అమలు చేయడం, జరిమానాలు విధించడంపై మీరు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? ఇంత చిన్న విషయాన్ని మీరు తూ.చ. తప్పకుండా అమలు చేసి ఉంటే పరిస్థితి ఇంతవరకూ వచ్చేది కాదు. రద్దీ సమయాల్లో కనీసం సంఖ్యకు తగ్గట్టుగా సీటింగ్ కెపాసిటీ పెంచి ఉండాలి. దాన్ని కూడా నిర్లక్ష్యం చేసినట్టు కనిపిస్తోంది. బెర్త్‌ల సంఖ్య కంటే ఎక్కువ టికెట్లు ఎందుకు అమ్మారు?' అని ధర్మాసనం ఈ సందర్భంగా ప్రశ్నించింది. ల్గ÷కోర్టు తీవ్ర స్థాయిలో నిలదీయడంలో రైల్వేల తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ, కోర్టు ఆదేశాలను పరిగణనలోకి తీసుకుంటామని, పరిస్థితికి సంబంధించిన అన్ని అంశాలను రైల్వే బోర్డు పరిశీలిస్తుందని తెలిపారు. దీంతో తదుపరి విచారణను మార్చి 26వ తేదీకి ధర్మాసనం వాయిదా వేసింది.

## ప్రయాణికులకు శుభవార్త

### హైదరాబాద్ టు విజయవాడ వెళ్లే వారికి 10శాతం రాయితీ

హైదరాబాద్,ఫిబ్రవరి19(సాక్ష్యం): ప్రయాణికులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ) విజయవాడ రూట్‌లో ప్రయాణించే వారికి ఈ గుడ్‌న్యూస్ అందించింది. హైదరాబాద్-విజయవాడ మార్గంలో ప్రత్యేక రాయితీలను ప్రకటిస్తున్నట్లు తెలంగాణ ఆర్టీసీ వెల్లడించింది. లహరి- నాన్ ఏసీ స్లీపర్ కమ్ సీటర్, సూపర్ లగ్జరీ సర్వీసుల్లో 10 శాతం రాయితీ, అదే రాజధాని ఏసీ బస్సుల్లో 8 శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు టీజీఆర్టీసీ తెలిపింది. ఈ మేరకు బుధవారం ఆర్టీసీ యాజమాన్యం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ రాయితీతో కల్పించే డిస్కౌంట్ సదుపాయాన్ని ప్రయాణికులు వినియోగించుకోవాలని సూచించింది. టీజీఎస్‌ఆర్టీసీ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ కోసం అధికారిక వెబ్‌సైట్‌ని సందర్శించాలని సూచించింది. ఈ విషయాన్ని టీజీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ (ట్విట్టర్) వెల్లడించారు. విజయవాడ రూట్‌లో ప్రయాణించే వారికి టికెట్లపై ఆర్టీసీ డిస్కౌంట్ ఇస్తున్నట్లు తెలిపారు.

## యాదాద్రిలో మహాకుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవాలు

### 23న స్వర్ణ గోపురం మహా కుంభాభిషేక ప్రతిష్టాపనం

యాదగిరిగుట్ట,ఫిబ్రవరి19(సాక్ష్యం): యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహా స్వామి ఆలయం లో బుధవారం నుంచి 23 వరకు మహాకుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవాలు ప్రారంభం అయ్యాయి. 23న సుదర్శన లక్ష్మీనరసింహా దివ్య విమాన స్వర్ణ గోపురం మహాకుంభాభిషేక ప్రతిష్టా మహోత్సవం జరుగుతుంది. ఈ రోజు ఉదయం 7.45 గంటలకు స్వస్తివాచనం, విష్వక్సేనారాధన, పుణ్యాహవాచనం, రక్షాబంధనం పూజలతో మహాకుంభ సంప్రోక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. సాయంత్రం విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, మృత్సంగ్రహణం, యాగశాల ప్రవేశం, అఖండ దీప ప్రజ్వలన, అంకురార్పణ, ద్వార తోరణం ధ్వజ కుంభారాధన, అంకురార్పణ హోమం చేపట్టారు. ఐదు రోజుల పాటు వానమామలై మఠం పీఠాధిపతి మధుర కవి రామానుజ జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో 108 మంది ఋత్వికులతో పంచకుండాత్మక యాగం జరుగుతుంది. కాగా 23వ తేదీ వరకు ఆలయంలో భక్తులచే జరిపే సుదర్శన నరసింహ హోమం రద్దు చేస్తున్నట్లు ఆలయ అధికారులు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి సిఎం రేవంత్ రెడ్డి హాజరవుతారని అనుకుంటున్నారు. అయితే ఆలయ అధికారులు ఈ విషయంలో ఎలాంటి సమాచారం తెలపలేదు.

## కుంభమేళాతో అయోధ్య, వారణాసిలకు తాకిడి

మొదటిపేజీ తరువాయి..

25 రోజులుగా ఆగిపోయినట్లు ఆయన తెలిపారు. మార్చి నెలలో పూర్తి కావాల్సిన పనులు జూన్ నాటికి అవుతాయని నృపేంద్ర వెల్లడించారు. అయోధ్యలోని రామ జన్మభూమి సముదాయంలో జరుగుతున్న ఆలయ నిర్మాణ పనులపై నృపేంద్ర మిశ్రా నేతృత్వంలో రెండు రోజులుగా సమావేశాలు జరుగుతున్నాయి. నిన్న(మంగళవారం) మె?దటి రోజు జరిగిన సమావేశంలో ఆలయానికి సంబంధించి అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు నృపేంద్ర తెలిపారు. ఆయన నిర్మాణాలు పరిశీలించామని, అలాగే కొన్ని కొత్త ప్రతిపాదనలకు ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. మహాకుంభమేళా సందర్భంగా అయోధ్య బాల రాముడి దర్శనార్థం వస్తున్న భక్తుల సౌకర్యార్థం ఆలయ దర్శన, నిష్క్రమణ ద్వారాలను విస్తరించాలని ప్రణాళికలు రూపొందించినట్లు నృపేంద్ర తెలిపారు. దీనికి సంబంధించి నిర్మాణ కమిటీలోని ముఖ్య సభ్యులందరూ నేడు ఆలయాన్ని పరిశీలించి చర్యలు చేపడతారని చెప్పారు. అలాగే ఎంపిక చేసిన ప్రాంతాల్లో భక్తుల బూట్లు, చెప్పులు ఉంచేందుకు ఏర్పాట్లు చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు.

రామ జన్మభూమి సముదాయంలోని 11వ నంబర్ గేట్ నిర్మాణ పనులు ఇప్పటికే ప్రారంభ మయ్యాయని, అయితే భక్తుల తాకిడి వల్ల గేట్ నంబర్ 3 పనుల పూర్తి ప్రస్తుతం సాధ్యం కాదని చెప్పారు. అయితే ప్రస్తుతం



మహాకుంభమేళాకు భక్తుల తాకిడి కొంతమేర తగ్గినందున ఇప్పటికే సిద్ధం చేసిన తులసీదాస్ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని నిర్ణయించినట్లు నృపేంద్ర తెలిపారు. మరోవైపు జూన్ నాటికి ఆలయ నిర్మాణ పనులు పూర్తవుతాయని, సెప్టెంబర్ నాటికి ప్రాకార నిర్మాణం పూర్తవుతుందని నిపేంద్ర వెల్లడించారు. కాగా, నేడు జరిగే సమావేశంలో మరికొన్ని కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది

## వనపర్తి జిల్లాలో బర్డ్‌ఫ్లూ కలకలం..

మొదటిపేజీ తరువాయి..

తనకు న్యాయం చేయాలని కోరారు. బర్డ్ ఫ్లూ వల్లే కోళ్లు చనిపోయాయని అనుకుంటున్నానని.. దానిపై అధికారులు నిర్ధారణ చేయాలన్నారు. ప్రతీసారి తనకు కోళ్లపై లాభం వచ్చేదని.. కానీ ఈసారి మాత్రం పూర్తి నష్టపోయాయనని న్యాయం చేయాలని రైతు కోరుతున్నారు. కాగా.. 5500 కోళ్ల కెపాసిటీతో నిర్మించిన శివకేశవరెడ్డికి చెందిన కోళ్లఫామ్‌లో నాలుగువేల కోళ్లు మృత్యువాతపడ్డాయి. ఈ కోళ్లను ప్రీమియర్ కంపెనీ నుంచి సాకుతున్నాడు రైతు. అయితే నిన్నటి నుంచి కోళ్లు చనిపోవడాన్ని గుర్తించిన శివకేశవ రెడ్డి కంపెనీ యాజమాన్యానికి ఫోన్‌లో సమాచారం అందించారు. అయితే దీన్ని తేలిగ్గా తీసుకున్న కంపెనీ యాజమన్యం ఎలాంటి చర్యలు తీసుకోవద్దని రైతుకు చెప్పింది. అయితే బర్డ్ ఫ్లూగా అనుమానించిన శివకేశవరెడ్డి నిన్న చనిపోయిన 500 కోళ్లను గొయ్యి తీసి పాతిపెట్టాడు. దాదాపు 4000 కోళ్లు మృత్యువాత పడటంతో వాటిని కూడా గోతి తీసి పాతిపెట్టాడు రైతు. ఇలా వరుసగా కోళ్లు చనిపోవడంపై పశుసంవర్ధక శాఖ అధికారులకు ఫోన్‌లో సమాచారం ఇచ్చినప్పటికీ పట్టించుకోవడం లేదని గ్రామంలో పౌల్ట్రీ రైతులు ఆందోళనకు దిగారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీశ్‌రావుకు ఊరట

మొదటిపేజీ తరువాయి..

న్యాయస్థానం స్టే విధించింది. తన ఫోన్ ట్యాప్ చేశారంటూ రియల్టర్ చక్రధర్ ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదుచేశారు. ఈ కేసులో హరీశ్‌రావు వద్ద గతంలో పనిచేసిన కంప్యూటర్ ఆపరేటర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఎఫ్ఐఆర్ క్వాష్ చేయాలని హరీశ్‌రావు, రాధాకిషన్‌రావు పిటిషన్ దాఖలు చేయగా.. అరెస్టు చేయొద్దని గతంలోనే హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ఈకేసులో ప్రభుత్వం తరఫున వాదనల కోసం లాయర్ సిద్దార్థ లూథ్రా వస్తారని పీపీ తెలిపారు. మరో కేసులో లూథ్రా బిజీగా ఉన్నందున వాదనలకు పీపీ సమయం కోరారు. దీంతో తదుపరి విచారణను హైకోర్టు మార్చి 3వ తేదీకి వాయిదా వేసింది.

## భారత్, ఖతార్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం

మొదటిపేజీ తరువాయి..

వ్యూహాత్మక భాగస్వామ్యం నెలకొల్పేందుకు ఉద్దేశించిన, సవరించిన ద్వంద్వ పన్నుల విధానం రద్దు ఒప్పందాలపై భారత్-ఖతార్ ప్రతినిధులు మంగళవారం సంతకాలు చేశారు. అంతేకాకుండా అయిదు అవగాహన ఒప్పందాల (ఎంవోయూ)పైనా సంతకాలు చేశారు ఇరు దేశాల ప్రతినిధులు. వాటిలో ఆర్థిక భాగస్వామ్యం బలోపేతం, అర్కైవ్స్ నిర్వహణ, యువజన వ్యవహారాలు, క్రీడల్లో సహకారం వంటివి ఉన్నాయి. ప్రధాని మోదీ, ఖతార్ పాలకుడు షేక్ తమీమ్ బిన్ హమద్ అల్ థాని సమక్షంలో దిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో జరిగింది. ఉగ్రవాదాన్ని ఇరు దేశాల నేతలు ఖండించారు. ద్వైపాక్షిక, బహుపాక్షిక యంత్రాంగాల ద్వారా ఈ ముప్పును ఎదుర్కొవడానికి పరస్పరం సహకరం అందించుకోవడాని అంగీకరించారు. ఈ మేరకు విడుదల చేసిన



జాయింట్ స్టేట్‌మెంట్‌లో ఇరు దేశాలు తెలిపాయి. సమాచారం, నిఘా భాగస్వామ్యం, చట్టాల అమలు, మనీలాండరింగ్‌కు వ్యతిరేకంగా పోరాడటం, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, సైబర్ నేరాలు, అంతర్జాతీయ నేరాలకు సంబంధించి సహకారాన్ని బలోపేతం చేసుకోవడంపై ఇరు దేశాల నేతలు చర్చించినట్లు స్టేట్‌మెంట్ వెల్లడించాయి. ఖతార్ పాలకుడు షేక్ తమీమ్‌తో ఫలవంతమైన చర్చలు జరిగాయని నరేంద్ర మోదీ అన్నారు. ఇరు దేశాలు వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరించ మెరుగుపరుచుకున్నందున్న షేక్ తమీమ్ పర్యటన మరింత ప్రత్యేకమైనదని చెప్పారు. ఖతార్ పాలకుడిని తన సోదరుడిగా అభివర్ణించిన మోదీ, సమావేశంలో ప్రధానంగా వాణిజ్యం గురించి చర్చించినట్లు తెలిపారు. ఇంతేకాకుండా ఇరు దేశాలు వాణిజ్యం సంబంధాలను బలోపేతం, విస్తృతం చేయాలనుకుంటున్నట్లు వెల్లడించారు.అంతకుముందు నేతలు ఇద్దరు విస్తృతస్థాయి చర్చలు జరిపారు. మంగళవారం ఉదయం అల్ థాని రాష్ట్రపతి భవన్‌లో సంప్రదాయ గౌరవ వందనం అందుకున్నారు. ఆయనకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము స్వాగతం పలికారు. రాత్రి రాష్ట్రపతి భవన్‌లో విందు ఇచ్చారు. దీనికి ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తదితరులు హాజరయ్యారు.

# ఉత్కంఠకు తెర..

మొదటిపేజీ తరువాయి..

సీఎం అభ్యర్థిని ఎన్నుకుంది. రేఖాను ఎంపిక చేసినట్లు ప్రకటించారు. గురువారం రామ్‌లీలా మైదానంలో జరిగే ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో పాటు ఎన్డీయే పాలిత రాష్ట్రాల సీఎంలు హాజరవుతారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబునాయుడు ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొంటారు. ఢిల్లీ సీఎం ఎంపిక కోసం కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్, బీజేపీ జాతీయ కార్యదర్శి ఓపీ దన్కర్‌ను బీజేపీ అధిష్టానం నియమించింది. ఢిల్లీ బీజేపీ ఎమ్మెల్యేలతో సమావేశమైన ఈ ఇద్దరు పరిశీలకులు శాసనసభ్యుల అభిప్రాయాలను తెలుసుకున్నారు.

అదే సమయంలో అధిష్టానం నిర్ణయాన్ని సభ్యుల ముందుంచారు. చివరిగా ఏకగ్రీవంగా రేఖా గుప్తా పేరును ఢిల్లీ సీఎంగా ఎన్నుకున్నారు. ఢిల్లీ శాసనసభ ఎన్నికల ఫలితాలు విడుదలై 12 రోజులు పూర్తయినా.. సీఎం ఎవరనేదానిపై క్లారిటీ రాలేదు. బీజేపీ శాసనసభపక్ష సమావేశం జరగడానికి ముందువరకు కూడా పది పేర్లు వినిపించాయి. ముందుగానే బీజేపీ అధిష్టానం ఢిల్లీ సీఎం ఎవరనేదానిపై ఓ నిర్ణయానికి వచ్చినప్పటికీ ఆ పేరు బయటకు రాకుండా చివరవరకు గోప్యత పాటించింది. ఢిల్లీ సీఎం ఎంపిక కోసం నియమించిన పరిశీలకులు ఎమ్మెల్యేల సమావేశంలో అధిష్టానం నిర్ణయాన్ని వెల్లడించారు. బీజేపీ హైకమాండ్ నిర్ణయానికి ఎమ్మెల్యేలంతా ఓకే చెప్పడంతో ఎలాంటి వివాదం లేకుండా ఢిల్లీ సీఎం ఎంపిక జరిగిపోయింది. ముఖ్యంగా రేఖా గుప్తా, ఢిల్లీ



బీజేపీ మాజీ అధ్యక్షుడు విజేందర్ గుప్తా, సతీష్ ఉపాధ్యాయ్, పవన్ శర్మ, ఆశిష్ సూద్, శిఖా రాయ్, పర్వేష్ సాహిబ్ సింగ్, రవీంద్ర ఇంద్రరాజ్ సింగ్, కైలాష్ గంగ్వాల్, అనిల్ గోయల్, రాజ్ కుమార్ భాటియా పేర్లు వినిపించాయి. అనూహ్యంగా రేఖ గుప్తాను బీజేపీ ఢిల్లీ సీఎంగా ఎంపిక చేసింది. గతంలో మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్ సీఎంల ఎంపికలో అనూహ్యంగా కొత్తపేర్లను తెరపైకి తీసుకువచ్చింది. సామాజిక సమీకరణలతో పాటు తాజా రాజకీయ పరిస్థితులను పరిగణలోకి తీసుకుని బీజేపీ ముఖ్యమంత్రులను ఎంపిక చేస్తూ వస్తున్న విషయం తెలిసిందే. ఇదే సూత్రాన్ని ఢిల్లీ సిఎం ఎంపికలోనూ బిజెపి పాటించింది.

## కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ బాటలోనే నడుస్తుంది

### బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు : ఎంపీ ఈటల రాజేందర్

హైదరాబాద్,ఫిబ్రవరి19(సాక్ష్యం): కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కేసీఆర్ బాటలోనే



నడుస్తోందని ఎంపీ ఈటల రాజేందర్ మండిపడ్డారు. ఇలాగే చేస్తే కేసీఆర్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు కూడా పడుతుందని హెచ్చరించారు. బుధవారం మీడియాతో మాట్లాడిన ఈటెల రాజేందర్.. తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థలను కేసీఆర్ భ్రష్టు పట్టించారని విమర్శించారు. అదే తరహాలో కాంగ్రెస్ నడుస్తోందన్నారు. బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్ పార్టీకి పడుతుందని వ్యాఖ్యానించారు. పార్లమెంట్ చట్టం ప్రకారం భూ నిర్వాసితులకు 3 రెట్లు అధికంగా పరిహారం ఇవ్వాల్సి ఉంటుందని.. కానీ, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఈటల ఆరోపించారు. జాతీయ రహదారుల కోసం సేకరించే భూములను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని.. కేంద్రం డబ్బులు చెల్లిస్తుందని ఈటల రాజేందర్ తెలిపారు. గ్రీన్ ఫిల్డ్ భూ సేకరణలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఈటల ఆందోళన వ్యక్తం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా గ్రీన్ ఫిల్డ్ భూ నిర్వాసితులు తీవ్రంగా నష్టపోతున్నారని విమర్శించారు.

గ్రీన్ ఫిల్డ్ హై వే పనులు వేగంగా జరుగుతున్నా.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం.. కేంద్రంపై బురద జల్లే ప్రయత్నం చేస్తోందని ఈటల విమర్శించారు. రేవంత్ రెడ్డి ఇకనైనా కళ్లు తెరవాలని హితవు చెప్పారు ఎంపీ. ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలపై పోరాటం చేస్తామని ఎంపీ ఈటల ప్రకటించారు. దేశ వ్యాప్తంగా కులగణన చేసే పరిస్థితి లేదని ఈటల స్పష్టం చేశారు. కుల గణనకు బీజేపీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారాయన. కాంగ్రెస్ పార్టీ చేసిన కులగణనకు చట్టబద్ధత ఉందా? అని ఎంపీ ప్రశ్నించారు. తమిళనాడులో చేసిన విధంగా చేస్తే స్వాగతిస్తామన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీకి కట్టుబడి కులగణన చేసి స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు.

## గుండెపోటుతో మరో లాయర్ మృతి

హైదరాబాద్,ఫిబ్రవరి19(సాక్ష్యం): లాయర్లు గుండెపోటు ఘటనలు గుండెల్లో గుబులు పుట్టిస్తున్నాయి. కోర్టు ఆవరణల్లో కుప్పకూలుతున్నారు. ఓ కేసుకు సంబంధించి తన క్లయింట్ తరుపున వాదనలు వినిపిస్తున్న లాయర్ వేణుగోపాల్ గుండెపోటుతో అక్కడికక్కడే కుప్పకూలిపోయారు.

వెంటనే అక్కడున్న తోటి లాయర్లు, కోర్టు సిబ్బంది హాస్పిటల్‌కు తరలించే లోపే మార్గమధ్యలో మృతి చెందారు. ఇటీవల తెలంగాణ హైకోర్టులో ఇలాంటి ఘటన చోటు చేసుకుంది.. తాజాగా మరో ఘటన వెలుగులోకి వచ్చింది. సికింద్రాబాద్ కోర్టులో గుండెపోటుతో అడ్వకేట్ మృతి చెందారు. కోర్టు ఆవరణలో ఉన్న బ్యాంకులో డబ్బులు డిపాజిట్ చేస్తుండగా గుండెపోటుకు గురైన వెంకటరమణ మృత్యువాత పడ్డారు. ఆసుపత్రికి తరలించే లోపే ప్రాణాలు కోల్పోయారు. 25 సంవత్సరాలుగా సికింద్రాబాద్ కోర్టులో అడ్వకేట్‌గా విధులు నిర్వహిస్తున్న వెంకటరమణ మృతితో లాయర్లు సంతాపం వ్యక్తం చేశారు. వరుస లాయర్ల మరణాలతో సాధారణ ప్రజల్లో కూడా భయం మొదలైంది. లాయర్లు ఈ గుండెపోటు విషయంలో సరైన జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉంది. నిత్యం వాదనలు, కేసులతో బిజీగా ఉంటున్న లాయర్లు తమ ఆరోగ్యంపై కూడా దృష్టి పెట్టాలని వైద్యులు సూచిస్తున్నారు.

## పగటి కలలుకంటున్న గులాబీ నేత

హైదరాబాద్,ఫిబ్రవరి19(సాక్ష్యం): మాజీ సీఎం కేసీఆర్ సీజనల్ రాజకీయవేత్త అని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. తిరిగి అధికారంలోకి వస్తామని కేసీఆర్ పగటికలలు కంటున్నారని విమర్శించారు. 14 నెలల నుంచి అజ్ఞాతంలో ఉన్న వ్యక్తికి అభివృద్ధి ఎలా కనిపిస్తుందని ప్రశ్నించారు. మేడిగడ్డ కుంగినప్పుడు, రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలు వచ్చినప్పుడు ఆయనకు ప్రజలు గుర్తుకురాలేదా అని నిలదీశారు. శాసనసభలో కీలకమైన తీర్మానాలు, కులగణన, ఎస్సీ వర్గీకరణ, భూభారతి బిల్లు, తెలంగాణ ఏర్పాటులో కీలక భూమిక పోషించిన మన్మోహన్ సింగ్ సంతాప తీర్మానానికి కూడా కేసీఆర్ హాజరుకాలేదని ఆరోపించారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు సైతం గైర్హాజరయ్యారని విమర్శించారు. తెలంగాణ ప్రజలు కష్టపడి కేసీఆర్‌ను ప్రతిపక్షంలో కూర్చోబెడితే, ఆయన ఏనాడు ప్రజాతీర్పును గౌరవించ లేదన్నారు. ఆయన అసెంబ్లీకి వస్తే పదేళ్ల తన పాలనలో రాష్ట్రాన్ని ఏవిధంగా తిరోగమన దిశలోకి తీసుకెళ్లారో తెలుస్తుందని ధ్వజమెత్తారు. పదేళ్లలో కేసీఆర్ చేసిన అప్పులకు తెలంగాణ సమాజం ఆయనను ఎన్నటికీ క్షమించదన్నారు. ఇవన్నీ మరచిపోయి ఇప్పుడు అధికారంలోకి వస్తామని పగటి కలలు కంటున్నారని మండిపడ్డారు. కెసిఆర్ మాటలను ఆ పార్టీ కార్యకర్తలు కూడా నమ్మరని అన్నారు.

# సంక్షేమాన్ని మరిచిన కేంద్ర బడ్జెట్




* అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇచ్చేలా పున సమీక్షించాలి
* సీపీఎం ఆధ్వర్యంలో నిరసన

**మిర్యాలగూడ డివిజన్ ఫిబ్రవరి 19 (సాక్ష్యం న్యూస్)** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సంక్షేమానికి పూర్తిగా విస్మరించిందని, అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇచ్చేలా బడ్జెట్ పున సమీక్షించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. కేంద్ర కమిటీ మేరకు సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తమకు అనుకూలంగా ఉన్న మద్దతు ఇచ్చిన బీహార్ ఆంధ్రప్రదేశ రాష్ట్రాలకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చారని విమర్శించారు తెలంగాణకు తీరని అన్యాయం చేశారని బడ్జెట్లో తెలంగాణకు నిధులు కేటాయించకపోవడం దారుణం అన్నారు. ప్రధానంగా వ్యవసాయ విద్య వైద్య కార్మిక రంగాలకు తీవ్ర నిర్లక్ష్యం చేశారని దీనివలన భవిష్యత్తులో ఈ రంగాలలో ఆధారపడిన వారు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పేద ప్రజల సంక్షేమం కోసం బడ్జెట్లో అధిక నిధులు కేటాయించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కార్పొరేట్లకు రాయితీలు ఇస్తూ పేద ప్రజలపై బారాలు మోపే విధంగా బడ్జెట్ ఉందని ఆరోపించారు. కేంద్ర బడ్జెట్ పై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, జిల్లా నాయకులు రవి నాయక్ డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, పాదూరి శశిధర్ రెడ్డి,వినోద్ నాయక్, రొంది శ్రీను, ఆయూబ్,నాయకులు రాంరెడ్డి, కోటిరెడ్డి, దేశిరం నాయక్, ఊర్మిల, దయనంద్,కోన్ రెడ్డి వెంకట్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మట్టా రెడ్డి, రామారావు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న పట్లోళ్ల సుధాకర్ రెడ్డి



**నారాయణఖేడ్ ఫిబ్రవరి 19(సాక్ష్యం న్యూస్ )** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని శివాజీ చౌక్ లో గల శివాజీ విగ్రహం వద్ద ఈరోజు శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ గారి జయంతి సందర్భంగా శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలవేసి చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలిపిన పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు అనంతరం వారు అక్కడ ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు గుండె రావు పాటిల్, జ్ఞానోబారావు పాటిల్, గోవిందరావు , పండరి నాథ్ పాటిల్, సచిన్ పాటిల్ నాగల్ గిద్ద యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల్లో నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు




**నారాయణఖేడ్ ఫిబ్రవరి 19(సాక్ష్యం న్యూస్ ) నారాయణఖేడ్** : చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు సందర్భంగా బుధవారం నారాయణఖేడ్‌లోని శివాజీ చౌక్‌లో చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు న్యాయవాది మోహీద్ పటేల్ పుష్పాంజలి అర్పించారు . ఈ సందర్భంగా న్యాయవాది మోహీద్ పటేల్ మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ దేశానికే గర్వకారణమని కొనియాడారు, భారత దేశానికి అపారమైన సేవలు అందించిన శివాజీ మహారాజ్ వీరత్వం స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు మజహర్, అబ్దుల్ జబార్, అమీర్ ఖాన్, షేక్ అంజద్, ఇమ్రాన్, అమీర్ ఖాన్, అహద్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# సహచర విద్యార్థిని కుటుంబానికి తోటి విద్యార్థినులుఆర్థిక చేయూత



**వేములపల్లి ఫిబ్రవరి19 సాక్ష్యం:** తనతో పాటు చదువుతున్న తోటి విద్యార్థి అకాల మరణం చెందడంతో ఆ కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేసి విద్యార్థులు మానవత్వం చాటుకున్నారు. వేములపల్లి మండల కేంద్రానికి చెందిన గుండెబోయిన ఈశ్వరి గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది.తమతో పాటు చదువుకుంటూ ఉన్న స్నేహితురాలు మృతి చెందడం బాధాకరమని వారి కుటుంబం కుంగిపోకుండా తోడుగా మేమున్నామంటూ మిర్యాలగూడ పట్టణంలోని అభ్యాస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన విద్యార్థులు 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వం చాటుకున్నారు.చిన్నతనంలో విద్యార్థులు చేసిన సహకారానికి పాఠశాల చైర్మన్ వంగాల పుష్పలత నిరంజన్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# సడాలమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే పాయం



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఫిబ్రవరి 19 ,(సాక్ష్యం న్యూస్ ):** సడాలమ్మ తల్లిని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు దర్శించుకున్నారు .బుధవారం పినపాక గ్రామంలో సంక వారి కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్న దేవి సడాలమ్మ తల్లి జాతర మహోత్సవం లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యే క పూజలు నిర్వహించారు .అనంతరం మాట్లాడుతూ సంక వారి కుటుంబ సభ్యులు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వ హించే సడాలమ్మ తల్లి జాతరలో పాల్గొనడం చాలా సంతోషకరమని అన్నారు.తల్లి దీవెనలు పినపాక నియో జకవర్గ ప్రజలకు ఎల్లవేళలా కలిగి ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిశాల రామనాథ , పినపాక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, పినపాక దేవి సడాలమ్మా తల్లి ఆలయ కమిటీ సభ్యులు, ఆదివాసి పెద్దలు, పాల్గొన్నారు.

# తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి

* జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
* మిర్యాలగూడ ఎంపీడీవో కార్యాలయంలో తాగునీటి సరఫరా పై ఎంపీడీవో, ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, మున్సిపల్ అధికారులతో సమీక్ష





**నల్గొండ ఫిబ్రవరి 19(సాక్ష్యం న్యూస్):** మిర్యాలగూడ మున్సిపాలిటీతో పాటు, గ్రామీణ ప్రాంతంలో వేసవిలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మిర్యాలగూడ మున్సిపల్ అధికారులు, ఎంపీడీవోను ఆదేశించారు. బుధవారం ఆమె మిర్యాలగూడ ఎంపీడీవో కార్యాలయంలో తాగునీటి సరఫరా పై ఎంపీడీవో, ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డివిజన్ వారిగా తాగునీటి పథకాలు, వనరులు,బోర్లు, నల్ల కనెక్షన్లు, మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేస్తున్న తాగునీరు, మరమ్మతులు ,వేసవి కార్యాచరణ ప్రణాళిక తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాలు, మున్సిపల్ పట్టణ ప్రాంత వార్డులలో ఎలాంటి తాగునీటి కొరత లేకుండా చర్య తీసుకోవాలని అన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉత్పన్నమైతే తక్షణమే పరిష్కరించాలని ,వారి స్థాయిలో పరిష్కారం కానివి వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆమె సూచించారు. తాగునీటి సరఫరాకై పంపులకు వినియోగిస్తున్న విద్యుత్తు వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు తాగునీటి పరిస్థితిని సమీక్షించాలని, మున్సిపల్ కమిషనర్ను, ఎంపీడీవోను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో డంపింగ్ యార్డ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శర్మ, ఈఈ వెంకన్న, అసిస్టెంట్ ఇంజనీర్ మౌనిక తదితరులు ఉన్నారు.

# మహిళల అభివృద్ధిలో మలబార్ గోల్డ్ సేవలు అభినందనీయం




**సాక్ష్యం న్యూస్ సదాశివపేట:** సంగారెడ్డి జిల్లా తారా ప్రభుత్వ కళాశాలలో మలబార్ గోల్డ్ వారి ఆధ్వర్యంలో వివిధ కళాశాలల అమ్మాయిలకు అందించిన విద్యా స్కాలర్షిప్ కార్యక్రమము విజయవంతంగా నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సంగారెడ్డి జిల్లా సివిల్ సీనియర్ జడ్జ్ మరియు డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ అయిన బి రమేష్ గారు మాట్లాడుతూ మలబార్ గోల్డ్ బాలు పేద విద్యార్థులకు స్కాలర్షిప్ ను అందించడం అభినందనీయమని సామాజిక సేవలో భాగంగా ప్రతిరోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం, వృద్ధ ఆశ్రమాన్ని నిర్వహించడం కాకుండా పేద విద్యార్థులకు ప్రతి ఒక్కరికి ఎనిమిది వేల రూపాయల చొప్పున అందించడము చాలా గొప్ప విషయమని భవిష్యత్తులో వీరి సేవలో అమ్మాయిలకే కాకుండా పూర్తి పేద విద్యార్థులైన అబ్బాయిలకు కూడా విస్తరిస్తే బాగుంటుందని తెలిపినారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన కళాశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ రాజేందర్ సింగ్ మాట్లాడుతూ బాలికల విద్యాభివృద్ధిలో మలబార్ గోల్డ్ వారి యొక్క సేవలు అభినందనీయమని అన్ని రంగాలలో మహిళలు రాణించడం భారతదేశానికి శుభ పరిణామం అని దానితోపాటు బాలికల విద్యాభివృద్ధికి తమ వంతు సేవను ప్రతి సంవత్సరం అందించడం ముఖ్యంగా ఈ సంవత్సరము సంగారెడ్డి జిల్లాలో 192 మంది బాలికలకు ఒక్కరికి ఎనిమిది వేల నుండి పదివేల రూపాయలు చొప్పున స్కాలర్షిప్ గా అందించడము సంతోషకరమైన విషయం అని తెలిపినారు. మలబార్ గోల్డ్ చందానగర్ శాఖ అధికారి అయిన దీపక్ మాట్లాడుతూ తెలంగాణ మాత్రమే కాకుండా ఇతర రాష్ట్రాలలో కూడా తమ శాఖలు మహిళలు మరియు వృద్ధులకు వివిధ రకాలుగా సేవలను అందిస్తున్నాయని తమ శాఖ ఉన్నత అధికారులు తమకు ఎల్లవేళల అండదండలుగా ఉండడం వల్లనే ఇది సాధ్యమవుతుందని పేద విద్యార్థులకు తమ సంస్థ చేయూతని ఇవ్వడము మా అదృష్టంగా భావిస్తున్నామని తెలిపినారు.

ఈ కార్యక్రమానికి ఇతర అతిథులుగా విచ్చేసిన సంగారెడ్డి జిల్లా యువజన వ్యవహారాలు మరియు క్రీడల అధికారి కాసిం బేగ్ గారు, సదాశివపేట డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బంగ్లా భారతి గారు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుమలత గారు మాట్లాడుతూ మలబార్ గోల్డ్ చందానగర్ శాఖ వారు తమ కళాశాలలకు చెందిన పేద విద్యార్థులకు స్కాలర్షిప్ రూపంలో ఆర్థిక సహాయాన్ని అందించడం వల్ల భవిష్యత్తులో వారు ఉన్నత చదువులు చదవడానికి ప్రోత్సహించినట్లు అవుతుందని తెలిపినారు. జిల్లా క్రీడల అధికారి సంగారెడ్డి జిల్లాలోని అన్ని డిగ్రీ కళాశాలలకు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు క్రీడా సామగ్రిని అందించడము పట్ల అందరూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అంతకు ముందు తారా కళాశాలకు చెందిన విద్యార్థుల యొక్క సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆలరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మలబార్ గోల్డ్ చందానగర్ శాఖకు చెందిన అధికారులు కళాశాల వైస్ డాక్టర్ జగదీశ్వర్ ఎన్ఎస్ఎస్ అధికారులు ఇతర అధ్యాపక బృందము విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలు ఆరోగ్యంగా ఉండేందుకు మంచి పౌష్టికాహారం తీసుకోవాలి




జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ ఫిబ్రవరి 19(సాక్ష్యం న్యూస్):** మహిళలు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండేందుకు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. బుధవారం ఆమె నల్గొండ జిల్లా మిర్యాలగూడ ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బేటీ బచావో- బేటి పడావో కార్యక్రమం కింద కౌమార బాలికలకు ఉద్దేశించి రుతుస్రావం, వ్యక్తిగత శ్రద్ధ అనే అంశంపై నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆడవారి ఆరోగ్యానికి రుతుక్రమం అనేది చాలా ముఖ్యమని, ఆడవారు ఆరోగ్యంగా ఉంటేనే ఎదుగుదల సాధ్యమవుతుందని అన్నారు. ఆడవారు తీసుకునే పౌష్టికాహారం, ఆరోగ్యం పైనే రుతుస్రావం పునరుత్పత్తి ఆధారపడి ఉంటాయని, అందువల్ల దీనిని దృష్టిలో ఉంచుకుని మంచి పౌష్టికాహారం తీసుకోవాలని కోరారు. కౌమార బాలికలు జంక్ ఫుడ్, చిరుధాన్యాల వంటివి తినవద్దని చెప్పారు. ఆడవారు మగవారి కన్నా తక్కువ అనే భావాన్ని వదిలేయాలని, ఆడవారు దేనిలోనూ తక్కువ కాదని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి, సిడిపివోలు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# మొబైల్ వ్యాన్ ద్వారా హెచ్ఐవి నిర్ధారణ పరీక్షలు



* సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ తొర్రూరు టిఐ ఆధ్వర్యంలో

సాక్ష్యం న్యూస్ ఫిబ్రవరి19 దంతాలపల్లి ప్రతినిధి స్థానిక మండల కేంద్రంలోని అంగడి సంతలో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ తొర్రూరు టిఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి సహకారంతో వరంగల్ డాప్క్ - ములుగు దిశ సమన్వయంతో మొబైల్ వ్యాన్ ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ నిర్ధారణ పరీక్షలు నిర్వించినట్టు సంస్థ ప్రాజెక్టు మేనేజర్ శాంతరాజ్ తెలిపారు. ఎయిడ్స్ పై ప్రజలకు ఉన్న అపోహను తొలగించుటకు అనేక రకాలుగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని, అంటువ్యాధి కాదు అంటించుకునే వ్యాధి అని అవగాహన తోనే దీనిని అంతరించడం సాధ్యం అన్నారు. ఏదైనా సందేహాలకు టోల్ ఫ్రీ నెంబర్ 1097 సంప్రదించి పలు సూచనలు తెలుసుకోవచ్చు అని ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చూపినట్లైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ మొబైల్ వ్యాన్ ద్వారా 58 నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కుమారస్వామి, నాగేందర్ బాబు, మానిటరింగ్ ఆఫీసర్ రాయిశెట్టి యాకేందర్, అవుట్ రిచ్ వర్కర్లు బాలాజీ, పద్మ సిబ్బంది సలేహా, అచ్చమ్మ, సంధ్య, సారయ్య, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి స్పెషల్ క్లాస్ పరిశీలన మండల విద్యాధికారి యన్.శంకర్





**సాక్ష్యం న్యూస్,సదాశివపేట:** సంగారెడ్డి జిల్లాసదాశివపేట. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిజాంపూర్ పాఠశాలలో సాయంత్రం పూట జరుగుతున్న ప్రత్యేకతలను మండల విద్యాధికారి ఎన్ శంకర్ ఆకస్మికంగా పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థుల నిదేశించి మాట్లాడుతూ మండల విద్యాధికారి ఎన్.శంకర్ ప్రతిరోజు హాజరై కష్టపడి చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని విందు వినోదాలకు వెళ్లకూడదని టీవీలు సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని ప్రణాళిక ప్రకారం చదివి, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రాథమికోన్నత పాఠశాల పొట్టి పల్లి కూడా దర్శించడం జరిగింది అని మండల విద్యాధికారి తెలిపారు. కార్యక్రమంలో సబ్జెక్టు ఉపాధ్యాయురాలు ఎస్ స్వరూప రాణి పిఆర్పి రాజేష్ విద్యార్థులు ఉన్నారు.

# నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే



**దేవరకొండ; కొండమల్లేపల్లి: (సాక్ష్యం)** కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామానికి చెందిన బొడ్డుపల్లి జంగయ్య - కోటమ్మ చిన్నారుల (ప్రవళిక, సిద్ధార్థ)నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, చిన్నారులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ,మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వేంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,మాజి ఎంపీటీసీ సైదులు, బచ్చనబోయిన శ్రీనివాస్ యాదవ్. ఆదిరాల రమేష్ ఎం ఆర్ పి ఎస్ .ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండలో ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ర్యాలీ




**దేవరకొండ; ఫిబ్రవరి 19 (సాక్ష్యం)** దేవరకొండ మేజర్ చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా హిందూ బంధువులు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ శోభాయాత్ర శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి గుడి నుండి పాతా రామాలయం వీధుల నుండి నిర్వహించడం జరుగుతుంది శోభ యాత్రలో యువకులు హిందూ బంధు వులు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సదాశివపేట పట్టణంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి శోభయంత్ర లో దేశ్ పాండే



**సాక్ష్యంన్యూస్,సదాశివపేట:** సంగారెడ్డి జిల్లా సదాశివాపేట పట్టణం లో ఛత్రపతి శివాజీ మహారాజ్ శోభయాత్ర ఘనంగా నిర్వహించారు. శివాజీ సేన, హిందూ సంఘాల ఆధ్వర్యంలో శివాజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణంలోని గాంధీ చౌక్ శాస్త్రి రోడ్, హైవే గుండా చత్రపతి శివాజీ విగ్రహ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణపుర ప్రముఖులు ప్రజా ప్రతినిధులు యువకులు హిందూ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కొడకంచి శివ గౌడ్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ 375 వ జయంతి శోభాయాత్ర!!



**సాక్ష్యం న్యూస్,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ 395 వ జయంతిని కొడకంచి శివ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా శివంపేటలో శోభయాత్రము నిర్వహించారు. అంతకుముందు శివాజీ విగ్రహమునకు పాలాభిషేకం చేసి పూలమాలలు వేశారు. డిజె సౌండ్ తో చత్రపతి శివాజీ శోభాయాత్రను ఘనంగా ఊరేగింపు ర్యాలీ తీశారు. అనంతరం కొడకంచి శివ గౌడ్ మాట్లాడుతూ చత్రపతి శివాజీ అత్యంత పరాక్రమవంతుడు ధైర్యం మరియు వీరత్వానికి ప్రతీక ధర్మరక్షణకై అంకితమైన చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆయనకు నా శతకోటి వందనాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొంతన్ పల్లి అరుణ్ గౌడ్, కొడకంచి సాయి మణికంఠ గౌడ్, బుర్ర సాయి గౌడ్, రుస్తుంపేట సాయి, రేవంత్, శ్యామ్, మరియు కొడకంచి శ్రీనివాస్ గౌడ్ యువసేన సభ్యులు తదితరులు శివాజీ శోభాయాత్రలో పాల్గొన్నారు.

సాక్ష్యం
హైదరాబాద్
గురువారం,20-ఫిబ్రవరి-2025


# బేటి బచావో - బేటి పడావో




* కిశోర బాలికలకు రుతుక్రమంపై అవగాహన సదస్సు
* ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఇలాత్రిపాటి

**మిర్యాలగూడ డివిజన్ ఫిబ్రవరి 19 (సాక్ష్యం న్యూస్)** ఈరోజు నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ముఖ్య అతిథిగా, డి డబ్ల్యు ఓ కృష్ణవేణి సిడిపిఓ మిర్యాలగూడ మమత జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో- భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా, కిశోర బాలికలకు ఋుతుక్రమం పై అవగాహన సదస్సు ను ,మిర్యాలగూడ రైతు వేదికలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, కిశోర బాలికలకు ,బాలికలు ఋుతుక్రమం సమయంలో పాటించవలసిన జాగ్రత్తలు ఆహార నియమాలు, వ్యక్తిగత పరిశుభ్రత గురించి ఋుతుక్రమ సమస్యలు వారు ఎంచుకున్న లక్ష్యాలకు ఆటంకం కలిగించకుండా ఉండాలంటే ,తగిన పౌష్టికాహారం ను తీసుకోవాలని చెప్పడం జరిగింది. అదేవిధంగా జిల్లా సంక్షేమ అధికారిణి కృష్ణవేణి మాట్లాడుతూ ,బాలికలకు సమాజంలో సమస్యలు ఎదురైనప్పుడు, ధైర్యం గా ఎదుర్కోవాలని, ఒక లక్ష్యం ను ఏర్పాటు చేసుకోవాలని, వారి యొక్క భవిష్యత్తు ను బంగారు బాటగా మలచుకోవాలని వివరించడం జరిగింది.అదేవిధంగా ఈ యొక్క ప్రోగ్రాం కు గుడ్ యూనివర్స్ ఎన్జీవో నుంచి తబసుమ్ బాలికలకు అవగాహన రీయుజబుల్ ప్యాడ్స్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బి ఆర్ బి కో-ఆర్డినేటర్ హరిత మిర్యాలగూడ ఎమ్మార్వో ఎంపీడీవో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ గీతా వాణి, వేములపల్లి పీహెచ్సీ డాక్టర్ -సుచరిత ఐసిడిఎస్ సూపర్వైజర్స్,సఖి లీగల్ కౌన్సిలర్-గీత అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్, మరియు గాంధీనగర్ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థినులు, స్కూల్ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## శివంపేట మండలంలోని ప్రతి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు వంద శతం ఉత్తీర్ణత సాధించాలి!



డిఇఓ రాధా కిషన్.

**సాక్ష్యంన్యూస్,శివంపేట.** శివంపేట మండలంలోని వివిధ పాఠశాలను జిల్లా విద్యాధికారి సందర్శించి 10వ తరగతి విద్యార్థులను ఉద్దేశించి మార్చిలో నిర్వహించే పరీక్షలపై సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు అయిన చెంది, దొంతి, కొంతంపల్లి మరియు శివంపేట పాఠశాలను సందర్శించారు. 10వ తరగతి విద్యార్థులు పరీక్షల సమయంలో మంచి ఆహారం తీసుకోవాలని ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. ఉపాధ్యాయులు పిల్లల డౌట్లను తీర్చి పిల్లలందరూ పాస్ అయ్యే విధంగా చూడాలని చెప్పినారు. ప్రతి పాఠశాలలో 100% రిజల్ట్ రావాలని ప్రత్యేక తరగతులు ఉదయం సాయంత్రం తప్పకుండా నిర్వహించాలని విద్యార్థులకు అల్పాహారం అందించాలని తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల విద్యాధి కారి బుచ్చ నాయక్ మరియు సి ఆర్ పి రవీందర్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కొడకంచి శివ గౌడ్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ 395వ జయంతి శోభాయాత్ర



**సాక్ష్యం న్యూస్ ,శివంపేట:** శివంపేట మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ 395 వ జయంతిని కొడకంచి శివ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా శివంపేటలో శోభయాత్రము నిర్వహించారు. అంతకుముందు శివాజీ విగ్రహమునకు పాలాభిషేకం చేసి పూలమాలలు వేశారు. డిజె సౌండ్ తో చత్రపతి శివాజీ శోభాయాత్రను ఘనంగా ఊరేగింపు ర్యాలీ తీశారు. అనంతరం కొడకంచి శివ గౌడ్ మాట్లాడుతూ చత్రపతి శివాజీ అత్యంత పరాక్రమవంతుడు ధైర్యం మరియు వీరత్వానికి ప్రతీక ధర్మరక్షణకై అంకితమైన చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆయనకు నా శతకోటి వందనాలు అని అన్నారు.

ఈ కార్యక్రమంలో కొంతన్ పల్లి అరుణ్ గౌడ్, కొడకంచి సాయి మణికంఠ గౌడ్, బుర్ర సాయి గౌడ్, రుస్తుంపేట సాయి, రేవంత్, శ్యామ్, మరియు కొడకంచి శ్రీనివాస్ గౌడ్ యువసేన సభ్యులు తదితరులు శివాజీ శోభాయాత్రలో పాల్గొన్నారు.


## హాస్పటల్ వ్యర్థాలతో దుర్గంధం వెదజల్లుతున్న డాక్టర్స్ కాలనీ



* ఎక్కడ చెత్త అక్కడే
* మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలి

**మిర్యాలగూడ డివిజన్ ఫిబ్రవరి 19 (సాక్ష్యం న్యూస్)** మిర్యాలగూడ పట్టణ పరిసర ప్రాంతాలతో పాటు డాక్టర్స్ కాలనీ చెత్తకు కేంద్రంగా మారడం శోచనీయం రోడ్లమీద ఎక్కడబడితే అక్కడ నిర్మిత ప్రదేశాలని కాకుండా వివిధ కూడళ్ళలో చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి కనీసం మున్సిపల్ అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని దీనిపై దృష్టి సారించకపోవడం ప్రజలను అనేక రకాలైన ఇబ్బందులకు గురిచేస్తుంది స్థానిక డాక్టర్స్ కాలనీలో ప్రతినిత్యం వేలాదిగా వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చే జనం కనీసం వీదుల వెంట నడవాలంటే దుర్గంధం వెదజల్లుతున్న దారులు దర్శనమిస్తున్నాయి ప్రతినిత్యం రద్దీ పెరుగుతున్న దృశ్య మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు.

# ఘనంగా ఛత్రపతి జయంతి వేడుకలు



మహా అన్నదాన కార్యక్రమం

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 సాక్ష్యం న్యూస్:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ఎల్లంపేట గ్రామపంచాయతీలో చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ 395 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం చత్రపతి శివాజీ యూత్ అధ్యక్షులు మానేపల్లి ఉమేష్ మాట్లాడుతూ భారతదేశంలో ఉన్నటువంటి భగవద్గీత, రామాయణం,నీతి కథలు, ఉపనిషత్తులు చెప్పడం ద్వారా మంచి స్వభావాన్ని రూపొందించుకోవడం జరిగిందన్నారు.చత్రపతి శివాజీ మహారాజ్ గొప్ప వీరుడని అతి చిన్న వయసులోనే క్రీస్తు శకం 1630లో ఫిబ్రవరి 19 వ తేదీన మహారాష్ట్ర పూణే జిల్లాలో ఉన్న జనార్‌లోని శివనీర్ కోటలో జిజియాబాయ్, షహాజీ దంపతులకు శివాజీ జన్మించారు.ఆయన తల్లి క్షత్రియ వంశీయురాలు.శివాజీ పుట్టకముందే పుట్టిన వారంతా చని పోవడంతో, ఆమె శివపార్వతులను పూజించగా శివాజీ క్షేమంగా ఉన్నాడు. దీంతో ఆయనకు శివాజీ అనే పేరు పెట్టారు.శివాజీ మహారాజ్ కన్న తల్లి దగ్గరే పరమత సహనం,మహిళల పట్ల గౌరవంగా ఉండటం నేర్చుకున్నాడు.అతి చిన్న వయసులోనే తను పుట్టిన భూమికి మేలు చేయాలని,ప్రజలతో ఎలా నడుచుకోవాలో శివాజీకి జిజియబాయి పూస గుచ్చినట్టు వివరించారు.మరోవైపు తన తండ్రి పూణేలో జాగీరుగా ఉండేవారు. తన తండ్రి దగ్గర నుంచి యుద్ధ విద్యలు నేర్చుకున్నాడు.రాజనీతి మెళకువలు నేర్చుకుంటూ..తన తండ్రి ఓటముల గురించి అధ్యయనం చేసేవాడు. అప్పుడే సరికొత్త యుద్ధ తంత్రాలను నేర్చుకున్నాడు.శివాజీ 17వ ఏటలోనే కత్తి పట్టాడు. అంతేకాదు వెయ్యి మంది సైన్యంతో వెళ్లి బీజాపూర్‌కు చెందిన తోర్నా కోటను స్వాధీనం చేసుకున్నాడు.ఆ తర్వాత మూడేళ్లలోపే రాజ్‌ఘడ్, కొండన ప్రాంతాలను ఛేజిక్కుంచుకుని పూణే ప్రాంతాన్ని తన స్వాధీనంలోకి తెచ్చుకున్నా ఓటమి తప్పదు అనిపిస్తే యుద్ధం నుంచి తప్పుకోవాలి.. అనుకూల సమయాన్ని చూసి దాడి చేసి గెలవాలి.ఈ సూత్రాన్ని శివాజీ ఎక్కువగా నమ్మేవారట. ఇదే శివాజీ పాటించే యుద్ధ తంత్రం. దీన్నే గెరిల్లా యుద్ధం అంటారు.శివాజీ మహారాజు ముస్లిముల దురాక్రమణను వ్యతిరేకించినప్పటికీ, తన రాజ్యంలో లౌకికవాదాన్ని పాటించారు.అన్ని మతాల వారినీ సమానంగా ఆదరించారు.ఇతర మతాల వారిని కూడా గౌరవించారు. అంతేకాదు హిందువుగా మారిన ఓ వ్యక్తికి తన కుమార్తెను ఇచ్చి వివాహం కూడా జరిపించారట.తన సైన్యంలో..ఛత్రపతి శివాజీ స్నేహితుల్లో చాలా మంది మహమ్మదీయులు ఉన్నారు. తన సైనిక వ్యవస్థలో కూడా ఎందరో ముస్లింలకు సముచిత స్థానం కల్పించారు.శివాజీ యుద్ధ తంత్రాలు శత్రువులకు అస్సలు అంతుబట్టని విధంగా ఉండేవని తిరుగులేని యుద్ధ వ్యూహాలను అనుసరించడమే శివాజీ అసమాన ప్రతిభకు నిదర్శనం. పటిష్టమైన సైన్యంతో పాటు నిఘా వ్యవస్థను కూడా కలిగి ఉండటమే కాకుండా,ఆధునిక యుద్ధ తంత్రాలను ఉపయోగించారన్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ నడిచిన మార్గంలో నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలన్నారు.చత్రపతి శివాజీ మహారాజ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలోశివాజీ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మానేపల్లి ఉమేష్ ఉపాధ్యక్షులు ఉర్లుగొండ మహేష్ ప్రధాన కార్యదర్శి దిండిగాల సాయిబాబు కోశాధికారి దండే ఉమేష్ గౌరవ సభ్యులుదండే బద్రి సాయిబాబా అల్వాల రమేష్ గుండా దశరథ చిన్న సాయి కొంపెల్లి నాగరాజు. సేరి ప్రవీణ్ ఆవుల గోవర్ధన్ పాటియాకన్న. బుచ్చి రాములు. రాజు .సోమరాజు. లింగమూర్తి శేరి నరేష్. బత్తెం అశోక్. తాడూరి వీరన్న.వెంకటేష్. ఎల్లంపేట గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటి సరఫరాపై జిల్లా కలెక్టర్ అధికారులకు కీలక ఆదేశాలు



**మిర్యాలగూడ డివిజన్ ఫిబ్రవరి 19 (సాక్ష్యం న్యూస్)** మిర్యాలగూడ మున్సిపాలిటీ తో పాటు గ్రామీణ ప్రాంతంలో వేసవిలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మిర్యాలగూడ మున్సిపల్ అధికారులను ఎంపీడీవోను ఆదేశించారు. బుధవారం ఆమె మిర్యాలగూడ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఆర్డబ్ల్యూఎస్ మిషన్ భగీరథ మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డివిజన్ వారీగా తాగునీటి పథకాలు వనరులు నల్లాల కలెక్షన్లు మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేస్తున్న తాగునీరు మరమ్మతులు వేసవి కార్యాచరణ ప్రణాళిక తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాలు మున్సిపల్ పట్టణ ప్రాంత వార్డులలో ఎలాంటి తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉత్పన్నమైతే తక్షణమే పరిష్కరించాలని వారి స్థాయిలో పరిష్కారం కానీ వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు విద్యుత్తు వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు ఎప్పటికప్పుడు తాగునీటి పరిస్థితి సమీక్షించాలని మున్సిపల్ కమిషనర్ను ఎంపీడీవోను ఆదేశించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో డంపింగ్ యార్డ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు ఈ సమావేశంలో ఎంపీడీవో శర్మ ఈ వెంకన్న అసిస్టెంట్ ఇంజనీర్ మౌలిక తదితరులు ఉన్నారు.

## మనువాదుల గుండెల్లో సింహాసనం చత్రపతి శివాజీ మహారాజు



తొర్రూర్‌లో భారీ ర్యాలీ టిడిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు విజయ్ నాయక్.

**సాక్ష్యం న్యూస్ ఫిబ్రవరి19 తొర్రూర్ ప్రతినిధి:** చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా తొర్రూరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసినటువంటి ర్యాలీలో టిడిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు విజయ నాయక్ పాల్గొని ఆర్యభట్ట స్కూల్లో వరకు కొనసాగిన ర్యాలీ అనంతరం శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలయ నివాళులర్పించారు. ఈ సందర్భంగా విజయ నాయక్ మాట్లాడుతూ మరాఠా యోధుడు.. భవానీ మాత చేత వీరఖడ్గం పొందిన గమ్యం గమనం హిందుత్వమని నినాదించి మొఘులు సామ్రాజ్యాన్ని ఎదురించి ఛత్రపతిగా పేరుకెక్కిన వీరుడు అసుర మూకలకు జ్ఞాన మార్గంలోనే కాదు క్షాత్రంతో సమాధానం ఇవ్వాగలమని చాటి చెప్పిన హైందవ జాతి సూర్యుడు వీరోచిత పోరాటాలు భీకరా యుద్ధాలతో రాజ్యస్థాపన ,ప్రజలలో అంతులేని ప్రేమాభిమానాలతో ఛత్రపతిగా శాశ్వత కీర్తినీ సంపా దించుకున్న గొప్ప వీరుడు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో టిడిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మాలోతు సురేష్ బాబు, ప్రెసిడెంట్ కునుసోతో ప్రవీణ్ నాయక్,యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రంజాన్ భక్తుల డ్యూటీ మినహాయింపు హర్షణీయం

* అదేవిధంగా హిందూ భక్తులకు కూడా వర్తింపచేయాలి
* టీటీడీపీ నాయకులు పోగుల సైదులు గౌడ్.



**మిర్యాలగూడ డివిజన్ ఫిబ్రవరి 19 (సాక్ష్యం న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో ముస్లింల ముఖ్యమైన పండుగ రంజాన్ సందర్భంగా డ్యూటీలకు సమయం మినహాయింపు కల్పించరాని హర్షం వ్యక్తం చేస్తూ అదే విధంగా హిందువులకు కూడా అయ్యప్ప స్వాములు,భవాని, ఆంజనేయ, శివ భక్తుల మాలధారణ రోజుల్లో డ్యూటీ సమయాన్ని మినహాయింపు కల్పించాలని టిటిడిపి నాయకులు పోగుల సైదులు గౌడ్ ప్రభుత్వానికి సూచించారు. సర్వమత సామరస్యాన్ని కోరుకునే తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాల ప్రజలకు ఒకే విధమైన సడలింపులు కల్పిస్తే ప్రజలందరూ కులమత తారతమ్యాలు లేకుండా సంతోషంగా ఉంటారన్నారు కొందరికి మాత్రమే కల్పించడం వల్ల మత వేదాలు ఏర్పడుతున్నాయన్నారు అలా కాకుండా మిగతా మతాల వారిని కూడా సమానంగా చూసే విధంగా డ్యూటీ సమయం చదివింపు చేసి మత విభేదాలకు తావు లేకుండా చూడాలని హితవు పలికారు.

## బొమ్మరిల్లు బిర్యాని రెస్టారెంట్ ప్రారంభించిన సిఐ

* మరిపెడ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ గౌడ్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 సాక్ష్యం న్యూస్** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని రాజీవ్ సెంటర్ లో ప్రోప్రేటరు ఊరుకొండ గణేష్ బొమ్మరిల్లు ఫ్యామిలీ రెస్టారెంట్ ను మరిపెడ సిఐ రాజ్ కుమార్ గౌడ్ బుధవారం ప్రారంభించారు.అనంతరం సిఐ రాజకుమార్ గౌడ్ మాట్లాడుతూ యువత వ్యాపార రంగాన్ని ఎంచుకొని అభివృద్ధి పథంలో ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కండేయ రమేష్, భద్రాచలం కారంపూడి, ఊరుకొండ శ్రీనివాస్ కారంపూడి లింగన్న ఎండి సబ్జల్ స్టాలిన్ ,కే ప్రశాంత్ ,కోమటి అరుణ్ కుమార్, కోమటి నర్సయ్య, తుమ్మ సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## అన్నపరెడ్డిగూడెంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు




**వేములపల్లి ఫిబ్రవరి 19 సాక్ష్యం:** వేములపల్లి మండలం అన్నపరెడ్డిగూడెం గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షులు గుండెబోయిన శివ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ధర్మ స్థాపన కోసం సామ్రాజ్యం స్థాపించిన యోధుడు శౌర్యానికి, ధైర్యానికి ప్రతీక హిందూ హృదయ సామ్రాట్ శివాజీ మహారాజ్ అని కొనియాడారు. మారాటాల సామ్రాజ్యం కోసం స్వరాజ్యం కోసం పోరాడి ప్రాణాలు అర్పించిన గొప్ప యోధుడని,ధర్మస్థాపనకై అతను చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శమని అన్నారు.

## పిఎంశ్రీ లో భాగంగా వ్యవసాయ విజ్ఞాన యాత్రకు వెళ్లిన విద్యార్థులు

**సాక్ష్యం న్యూస్ ఫిబ్రవరి19 దంతాలపల్లి ప్రతినిధి** మండల కేంద్రంలోని దంతాలపల్లి జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలోని ఏడవ ఎనిమిదవ తొమ్మిదవ తరగతి విద్యార్థులను పిఎంశ్రీ లో భాగంగా మహబూబాబాద్ సమీపంలోని మల్యాల ఉద్యానవన కేంద్రానికి విజ్ఞాన విహార యాత్రకు తీసుకెళుతున్నట్లు జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు మాధవరెడ్డి తెలిపారు. ఈ పర్యటనలో విద్యార్థులకు మల్యాల ఉద్యానవన శాస్త్రవేత్తలతో వ్యవసాయం పట్ల అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా విద్యార్థుల కు ఇలాంటి పర్యటనల వలన భవిష్యత్తులో ఉన్నత స్థాయిలకు ఎదిగే అవకాశాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.





తియ్యని వంటకాలు అంటే సహజంగానే చాలా మందికి ఎంతో ఇష్టంగా ఉంటుంది. ఇంట్లో లేదా బయట ఫంక్షన్లలో, ఇతర ఎక్కడైనా సరే తీపి వంటకాలు కనిపిస్తే రుచి చూసే దాకా వదలరు. తియ్యని వంటకాలను చూడగానే చాలా మందికి నోట్లో నీళ్లూరతాయి. అయితే తియ్యని వంటకాల కోసం ఎక్కువగా ఫూల్ మఖనాలను ఉపయోగిస్తారు. వీటిని ఆయా వంటల్లో వేసినట్లు కూడా చాలా మందికి తెలియదు. ఇక ఫూల్ మఖనాలను చాలా మంది బయట మార్కెట్‌లో చూసే ఉంటారు. వీటినే లోటస్ సీడ్స్ అని, తామర విత్తనాలు అని కూడా అంటారు. తామర విత్తనాలను వేయించి వీటిని తయారు చేస్తారు.

# ఫూల్ మఖనా లాభాలు తెలుసా..?

ఫూల్ మఖనాలు కాస్త ఖరీదు ఎక్కువగానే కలిగి ఉంటాయి. అయితే ఇవి అందించే ప్రయోజనాలు మాత్రం అద్భుతమనే చెప్పాలి. ఫూల్ మఖనాలను తరచూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక అద్భుతమైన ఆరోగ్యకర ప్రయోజనాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

**అధిక బరువు ఉన్నవారికి..**


ఫూల్ మఖనాలలో ఫైబర్ అధికంగా ఉంటుంది. అలాగే వీటిల్లో క్యాలరీలు కూడా తక్కువగానే ఉంటాయి. వీటిని తింటే ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండి ఉన్నట్లుగానే అనిపిస్తుంది. ఆకలి వేయదు. దీంతో తీసుకునే ఆహారం పరిమాణం తగ్గుతుంది. ఫలితంగా అధిక బరువును తగ్గించుకోవచ్చు. బరువు తగ్గాలని చూస్తున్నవారు తమ డైట్ ప్లాన్‌లో ఫూల్ మఖనాలను చేర్చుకుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. అలాగే వీటిని తింటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఫూల్ మఖనాలలో మెగ్నిషియం ఎక్కువగా ఉంటుంది. సోడియం తక్కువగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే బీపీ అదుపులో ఉంటుంది. దీని వల్ల గుండె పనితీరు మెరుగు పడుతుంది.

**కిడ్నీ సమస్యలు ఉన్నవారికి..**

ఫూల్ మఖనాలలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో గుండె జబ్బులు రాకుండా అడ్డుకోవచ్చు. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం ఫూల్ మఖనాలను తినడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుందట. హార్ట్ ఎటాక్‌లు రాకుండా చూసుకోవచ్చని చెబుతున్నారు. ఫూల్ మఖనాలను తింటే కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. కిడ్నీల్లో ఉండే వ్యర్థాలు బయటకు పోతాయి. దీంతో కిడ్నీ స్టోన్లు ఏర్పడకుండా చూసుకోవచ్చు. అలాగే పొటాషియం ఎక్కువగా ఉంటుంది కనుక కిడ్నీలపై పడే భారం తగ్గుతుంది. దీంతో కిడ్నీ వ్యాధులు రాకుండా ఉంటాయి. ఫూల్ మఖనాలను తింటే క్యాల్షియం సమృద్ధిగా లభిస్తుంది. ఇది ఎముకలను దృఢంగా మారుస్తుంది. ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల వ్యాధులు రాకుండా నివారిస్తుంది. కనుక ఫూల్ మఖనాలను తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి.


**వీరు తినకూడదు..**

అయితే ఫూల్ మఖనాలను తింటే ఆరోగ్య ప్రయోజనాలు కలిగినప్పటికీ కొందరికి వీటిని తింటే పడవు. గ్యాస్, అజీర్తి, మలబద్ధకం వంటి సమస్యలు




వచ్చే అవకాశాలు ఉంటాయి. అలాంటి వారు ఫూల్ మఖనాలను తినడం మానేయాలి. ఇక ఫూల్ మఖనాలను మోతాదులో తింటే ఏమీ కాదు. కానీ అధికంగా తింటే మాత్రం షుగర్ లెవల్స్ పెరిగిపోయే ప్రమాదం ఉంటుంది. కనుక షుగర్ వ్యాధి ఉన్నవారు వీటిని తింటే అప్రమత్తంగా ఉండాలి. అలాగే కొందరికి వీటిని తింటే అలర్జీలు వచ్చే చాన్స్ ఉంది. ఫుడ్ అలర్జీ సమస్య ఉన్నవారు కూడా వీటిని తినకపోవడమే మంచిది. ఇక మిగిలిన ఎవరైనా సరే ఫూల్ మఖనాలను తినవచ్చు. దీంతో లాభాలను పొందవచ్చు.

# రోజూ ఒక కప్పు చెర్రీపండ్లు



చెర్రీ పండ్లు చూసేందుకు ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తాయి. వీటిని ఎక్కువగా తీపి వంటకాల తయారీలో ఉపయోగిస్తుంటారు. చెర్రీ పండ్లను స్వీట్లు లేదా కేకులపై పెట్టి ఇస్తుంటారు. కేవలం ఆ సమయంలో మాత్రమే ఈ పండ్లను తింటుంటారు. అయితే వాస్తవానికి తీపిగా ఉన్నప్పటికీ ఈ పండ్ల ద్వారా మనకు లభించే క్యాలరీలు చాలా తక్కువే. చెర్రీ పండ్లను రోజువారి ఆహారంలో కచ్చితంగా భాగం చేసుకోవాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. చెర్రీ పండ్లతో అనేక లాభాలు ఉంటాయని వారు అంటున్నారు. చెర్రీ పండ్లలో మన శరీరానికి ఉపయోగ పడే అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా విటమిన్ సి, పొటాషియం, ఫైబర్ వంటి పోషకాలు చెర్రీ పండ్లలో సమృద్ధిగా ఉంటాయి. ఇవి మనకు రోగాలు రాకుండా చూస్తాయి. శరీరానికి పోషణను అందిస్తాయి. దీంతో పోషకాహార లోపం ఏర్పడకుండా చూసుకోవచ్చు.

**గౌట్, యూరిక్ యాసిడ్ నుంచి విముక్తి..**

చెర్రీ పండ్లు మనకు మార్కెట్‌లో ఏడాది పొడవునా అందుబాటులో ఉంటాయి. అయితే ఇవి ఎక్కువగా వేసవి సీజన్‌లో వస్తాయి. ఈ సీజన్‌లో మనకు బయట రహదారుల పక్కన బండ్లపై ఈ పండ్లు ఎక్కువగా కనిపిస్తుంటాయి. అందువల్ల ఈ పండ్లను మనం ఎప్పుడు కావాలంటే అప్పుడు కొని తినవచ్చు. ఇక చెర్రీ పండ్లలో ఆంథో సయనిన్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. వీటి వల్లే ఈ పండ్లు అంత ఎర్రని రంగులో ఆకర్షణీయంగా కనిపిస్తాయి. అందువల్ల చెర్రీ పండ్లను తింటుంటే శరీరంలోని వాపులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్, గౌట్ వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. శరీరంలో యూరిక్ యాసిడ్ అధికంగా ఉన్నవారికి చెర్రీ పండ్లు ఎంతగానో మేలు చేస్తాయి. ఈ పండ్లను రోజూ తింటుంటే యూరిక్ యాసిడ్ లెవల్స్ తగ్గుతాయి. దీంతో గౌట్ నుంచి ఉపశమనం లభిస్తుంది.

**నిద్రలేమి సమస్యకు..**

చెర్రీ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. అలాగే పొటాషియం, ఫైబర్ కూడా సమృద్ధిగానే ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. పొటాషియం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హైబీపీ తగ్గుతుంది. జీర్ణక్రియ మెరుగు పడుతుంది. రోజూ విరేచనం సాఫీగా అవుతుంది. మలబద్దకం తగ్గుతుంది. చెర్రీ పండ్ల ద్వారా మనకు మెలటోనిన్ అనే హార్మోన్ సహజసిద్ధంగా లభిస్తుంది. ఇది నిద్రను ప్రేరేపిస్తుంది. కనుక రాత్రి పూట చెర్రీ పండ్లను తింటున్నా లేదా వాటి జ్యూస్‌ను తాగినా చక్కగా నిద్రపోవచ్చు. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు.

**గుండె ఆరోగ్యానికి..**

ఈ పండ్లలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి శారీరక శ్రమ లేదా వ్యాయామం చేసేవారికి ఎంతో మేలు చేస్తాయి. ఈ పండ్లను తింటే ఒళ్లు నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే కండరాల నొప్పులు, వాపులు తగ్గుతాయి. శారీరక శ్రమ నుంచి త్వరగా రికవరీ అవుతారు. మళ్లీ చురుగ్గా పనిచేసేందుకు కావల్సిన శక్తి లభిస్తుంది. చెర్రీ పండ్లలో గుండెకు ఎంతగానో మేలు చేసే అనేక సమ్మేళనాలు ఉంటాయి. ముఖ్యంగా ఆంథో సయనిన్స్, ఫ్లేవనాయిడ్స్ ఈ పండ్లలో ఉంటాయి. ఇవి గుండె జబ్బులు వచ్చే అవకాశాలను గణనీయంగా తగ్గిస్తాయి. కొలెస్ట్రాల్, బీపీని అదుపులో ఉంచుతాయి. దీంతో గుండె సంబంధ వ్యవస్థ మెరుగ్గా పనిచేస్తుంది. ఇలా చెర్రీ పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# మితిమీరిన కోపం తీవ్రమైన వ్యాధులకు దారి తీస్తుంది..



కోపం రావడం సర్వసాధారణం, కానీ మీకు ఎక్కువ కోపం వచ్చినప్పుడు అది తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది. దీని వల్ల మీరు వివిధ రకాల సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. దానిని ఎలా నియంత్రించాలో ఇప్పుడు తెలుసుకుందాం..

మనిషికి కోపం రావడం సర్వసాధారణం, కానీ మీకు ఎక్కువ కోపం వచ్చినప్పుడు అది తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది. దీని వల్ల మీరు వివిధ రకాల సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. చిన్న చిన్న విషయాలకే కోపం వస్తుందా? లేదా మీరు చిరాకు పడుతున్నారా? మీ సమాధానం అవును అయితే, మీరు కోపానికి సంబంధించిన సమస్యలతో ఇబ్బంది పడుతుండవచ్చు. అయితే, దానిని ఎలా నియంత్రించాలో ఇప్పుడు తెలుసుకుందాం..

**మితిమీరిన కోపం వల్ల ఆరోగ్య సమస్యలు**

మితిమీరిన కోపం నిద్ర రుగ్మతలకు దారితీస్తుంది. ఇది ఆందోళన, నిరాశ, అధిక రక్తపోటు, చర్మ సమస్యలు, తామర, గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచుతుంది. అదనంగా, ఇది మిమ్మల్ని డిప్రెషన్‌కు గురి చేస్తుంది, ఆందోళనను పెంచుతుంది. గుండె సంబంధిత సమస్యలకు దారితీస్తుంది. అందువల్ల, మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కోపాన్ని నియంత్రించుకోవడం చాలా అవసరం.

**కోపాన్ని నియంత్రించే మార్గాలు**

మీకు ఎక్కువ కోపం వచ్చినప్పుడు.. మీ మనస్సు, మెదడు ప్రశాంతంగా ఉండే వరకు కొంత సమయం వరకు పరిస్థితి నుండి దూరంగా ఉండండి. మీకు కోపం వచ్చినప్పుడు మీ సమస్యను ఇష్టమైన వారితో షేర్ చేసుకోండి.
మీకు విపరీతమైన కోపం వచ్చినప్పుడు, ఒక గ్లాసు చల్లని నీరు తాగాలి.
మీకు ఎక్కువ కోపం వచ్చినప్పుడు లోతైన శ్వాస తీసుకోండి. కాసేపు కళ్ళు మూసుకొని మీ శరీరానికి విశ్రాంతి ఇవ్వండి.
అలాగే, మీరు ఎందుకు కోపంగా ఉన్నారో అర్థం చేసుకోవడానికి ప్రయత్నించండి. మీ కోపాన్ని నియంత్రించుకోండి. అలాంటి పరిస్థితులను ఎదుర్కోవటానికి తగిన ప్రణాళికను రూపొందించండి.

# చర్మానికి పెర్‌ఫ్యూమ్ డేంజర్..

ఈ రోజుల్లో పెర్‌ఫ్యూమ్ వేసుకోకుండా ఇప్పుడు బయట అడుగుపెట్టేవారు అతితక్కువ. మంచి సువాసన కలిగించే పెర్‌ఫ్యూమ్ పొరపాటున ఈ శరీర భాగాలపై వేసుకుంటే మాత్రం చర్మానికి చాలా డేంజర్. కాబట్టి, చర్మ వ్యాధులు రాకుండా సురక్షితంగా పెర్‌ఫ్యూమ్ ఎలా ఉపయోగించాలో తెలుసుకోండి..పెర్‌ఫ్యూమ్ వాడటం చాలా సులభం. జస్ట్ స్ప్రే చేస్తే చాలు. ఇది శరీరానికి రాసుకోవడం వల్ల మంచి సువాసన మిమ్మల్ని చుట్టుముట్టి మనసుకి హాయిగా అనిపిస్తుంది. ఇందులో చక్కటి పరిమళాలు వల్ల మానసిక ప్రశాంతత కలిగి ఆత్మవిశ్వాసమూ పెరుగుతుంది. కానీ రసాయనాలతో తయారయ్యే పెర్‌ఫ్యూమ్ సరిగ్గా ఉపయోగించకపోతే అత్యంత హానికరం కావచ్చు. శరీరంలోని కొన్ని భాగాల్లో అవగాహన లేక సెంటు స్ప్రే చేస్తే అందులో వాడే కెమికల్స్ తీవ్ర దుష్ప్రభావాలు కలిగిస్తాయి. ఈ రసాయనాలు అనేక చర్మవ్యాధులకు కారణమవుతాయి. అందువల్ల, ఏయే భాగాల్లో పెర్‌ఫ్యూమ్ ఉపయోగించకూడదో ఇప్పుడు తెలుసుకుందాం..

ఈ శరీర భాగాల్లో పెర్‌ఫ్యూమ్ వాడవద్దు.. 1.పెర్‌ఫ్యూమ్‌లో ఆల్కహాల్, ఇతర రసాయనాలు ఉంటాయి. ఇవి ముఖం, కళ్ళకు హానికలిస్తాయి. కాబట్టి జాగ్రత్తగా స్ప్రే చేసుకోవాలి.
2. అండర్ ఆర్మ్‌లకు ఎట్టి పరిస్థితుల్లో పెర్‌ఫ్యూమ్ పూయవద్దు. ప్రత్యేకించి షేవ్ చేసిన వెంటనే అస్సలు అప్లై చేయకండి. ఎందుకంటే ఇది చర్మంపై చికాకు, దద్దుర్లు కలిగిస్తుంది.
3. ప్రైవేట్ పార్ట్స్ చుట్టూ పెర్‌ఫ్యూమ్ పూయడం చాలా హానికరం. ఇది చికాకుతో పాటు ఇతర చర్మ వ్యాధులు వచ్చేందుకు కారణమవుతుంది.
4. స్క్రాచ్ లేదా గాయం ఉన్న ప్రదేశానికి పెర్‌ఫ్యూమ్ రాయవద్దు. చికాకుతో, నొప్పిని కలిగి చెడు ప్రభావం చూపిస్తుంది.
5. నోరు, ముక్కు చుట్టూ పెర్‌ఫ్యూమ్ పూయడం మానుకోవాలి. పొరపాటున ఇలా చేస్తే ఇందులోని హానికరమైన రసాయనాలు



నేరుగా శరీరంలోకి చేరి హాని కలిగిస్తాయి.
6. కడుపు, నాభి చుట్టూ ఉన్న చర్మం సున్నితంగా ఉంటుంది. ఇక్కడ పెర్‌ఫ్యూమ్ పూయడం అంత మంచిది కాదు.
7. చెవి లోపల లేదా చుట్టూ అప్లై చేయడం వల్ల చికాకు పట్టి క్రమంగా ఇన్ఫెక్షన్ వస్తుంది. అయితే, చెవి వెనుక పూయవచ్చు.
8. మీ చర్మంపై చెమట మరియు ధూళి ఉంటే, పెర్ఫ్యూమ్ రాయవద్దు. ఇది చికాకు మరియు సంక్రమణకు కారణమవుతుంది.
పెర్ఫ్యూమ్‌ను పరీక్షించడానికి చిట్కాలు
1. చర్మం పైన లేదా సాధారణ క్లాత్ పైన : మణికట్టు లేదా చెవి వెనుక చర్మం లేదా సాదా రంగు బట్టపైన కొద్ది మొత్తంలో అప్లై చేసి15-30 నిమిషాలు తర్వాత సువాసన ఎంత బలంగా ఉంది అనే దాన్ని బట్టి నాణ్యత అంచనా వేయండి.
2. ఉదయం పూట వాసన పీల్చుకునే సామర్థ్యం ఎక్కువ ఉంటుంది. అప్పుడు పరీక్షిస్తే మేలు.
3. ఒకేసారి అనేక పెర్ఫ్యూమ్‌లను పరీక్షించడం మానుకోండి.
4.పెర్ఫ్యూమ్ టెస్టింగ్ స్ట్రిప్ ఉపయోగించి కూడా సువాసనను మరింత ఖచ్చితంగా అంచనా వేయవచ్చు.
5.పెర్ఫ్యూమ్‌ను రుద్దవద్దు. మీ చర్మం లేదా ఫ్యాబ్రిక్‌పై సున్నితంగా అద్దండి.

**ఇన్ఫెక్షన్ నివారణకు చిట్కాలు:**

1. మంచి నాణ్యత, స్వచ్ఛత కలిగిన పెర్ఫ్యూమ్‌లనే ఎంచుకోండి. ఎందుకంటే, చౌకైన పెర్‌ఫ్యూమ్‌లలో నకిలీవే అధికం. ఇందులో ఇన్ఫెక్షన్‌లకు కారణమయ్యే హానికరమైన రసాయనాలు అధికంగా ఉంటాయి.
2. పెర్‌ఫ్యూమ్‌ను నేరుగా పీల్చుకోవద్దు. కాస్త గాలి ఎక్కువగా ఉన్న గదిలో స్ప్రే చేసుకుంటే శ్వాస సంబంధిత సమస్యలు రావు.
3. స్ప్రే చేసుకునేటప్పుడు ఎంత పరిమాణంలో వేసుకుంటున్నారో గమనించండి. ఎందుకంటే పెర్‌ఫ్యూమ్ అధిక మొత్తంలో వాడితే ఇన్‌ఫెక్షన్లు వస్తాయి.
4. మణికట్టు, మెడ, చెవుల వెనుక, మోచేతులు వంటి పల్స్ పాయింట్లు ఉన్న ప్రదేశాలకే ఎల్లప్పుడూ పెర్‌ఫ్యూమ్ రాయండి. ఇలా చేస్తే సువాసన ఎక్కువసేపు ఉండి మీరు తాజా అనుభూతి చెందుతారు.
5. పెర్‌ఫ్యూమ్ బాటిల్ మూత శుభ్రంగా ఉంచుకోండి. ఎల్లప్పుడూ మూసి ఉంచండి. అప్పుడు దుమ్ము లేదా బ్యాక్టీరియా దానిలోకి ప్రవేశించదు.
6. కొత్త పెర్‌ఫ్యూమ్ అప్లై చేసుకునేటప్పుడు చిన్న ప్రాంతంలో ప్యాచ్ టెస్ట్ చేయండి. ఇది మీకు పెర్‌ఫ్యూమ్ అలెర్జీ ఉందో లేదో తెలియజేస్తుంది.
7. పెర్‌ఫ్యూమ్ రాసుకున్న తర్వాత చేతులను శుభ్రంగా కడుక్కోవాలి.
8. పెర్‌ఫ్యూమ్ పిల్లలు. పెంపుడు జంతువులకు దూరంగా ఉంచండి.
9. గడువు ముగిసిన ఉత్పత్తుల విషయంలో జాగ్రత్తగా ఉండండి. లేబుల్ చదివి హైపోఅలెర్జెనిక్ లేదా సువాసన లేని వాటినే ఎంపిక చేసుకోండి.

# కాళ్ల వాపు వేధిస్తోందా?



శరీరానికి ప్రొటీన్లు ఎంతో అవసరం. అయితే, ఇవి జీర్ణం కాని పక్షంలో కొన్ని రకాల సమస్యలు ఉత్పన్నమవుతాయి. అవేంటో ఈ కథనంలో కూలంకషంగా తెలుసుకుందాం.

**కాళ్ల వాపు వేధిస్తోందా? మీకీ సమస్య ఉన్నట్టే!**

ఇంటర్నెట్ డెస్క్: ప్రొటీన్లు, పీచు పదార్థం పుష్కలంగా ఉన్న ఆహారం అత్యుత్తమమైనది. ఈ ఆహారం తింటే రోజంతా కడుపు నిండుగా ఉన్నట్టు అనిపిస్తుంది. తద్వారా అతిగా తినే సమస్య నుంచి బయటపడతారు. ఈ తరహా ఫుడ్స్ ఆకలికి సంబంధించిన హార్మోన్లను కూడా నియంత్రణలో ఉంచుతుంది. షుగర్ లెవెల్స్ స్థిరంగా ఉండేలా చేస్తుంది. అయితే, ప్రొటీన్ సరిగా జీర్ణం కాని వ్యక్తుల్లో కొన్ని సమస్యలు కూడా వస్తాయి.ప్రొటీన్లు సరిగా జీర్ణం కావట్లేదనేందుకు కాళ్లు చేతుల్లో వాపు ఓ ముఖ్య సంకేతం. అయితే, ఈ సమస్యకు ఇతర ప్రమాదకర కారణాలు కూడా ఉండొచ్చు. కాబట్టి, కాళ్లు చేతులు వాస్తున్నాయనగానే ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలి.
ప్రొటీన్లు ఉన్న ఆహారం తింటే కడుపు చాలా సేపు నిండుగా ఉన్నట్టు అనిపిస్తుంది. అయితే, ప్రొటీన్లు సరిగా జీర్ణం కాని పక్షంలో పదే పదే ఆకలిగా అనిపిస్తుంది. కాబట్టి, ఈ విషయంపై దృష్టి పెట్టాలి.

**అలర్ట్.. ఈ లక్షణాలు కనిపిస్తే ఫ్యాటీ లివర్ ఉన్నట్టు అనుమానించాలి**

ప్రొటీన్లు తక్కువగా ఉంటే గాయాలు నయం కావడం ఆలస్యం అవుతుంది. అంతేకాకుండా, కాళ్లు బెణకడం, లేదా పని ప్రదేశాల్లో తరచూ గాయాలపాలవడం వంటివి జరుగుతుంటాయి. ప్రొటీన్ల కొరత కారణంగా శరీరంలో కొల్లాజెన్ తయారీ తగ్గి ఇలాంటి సమస్యలు ఉత్పన్నమవుతాయని వైద్యులు చెబుతున్నారు.
ఇక శరీరానికి ప్రొటీన్లు సరిగా అందకపోతే నడక తీరులో కూడా మార్పులు వస్తాయి. కాబట్టి, 55 ఏళ్లు పైబడిన వారు ఈ విషయంలో జాగ్రత్త వహించాలి. ప్రొటీన్ల కొరతతో కండరాలు క్షీణిస్తాయి. జీవక్రియలు కూడా నెమ్మదిస్తాయి. చివరకు రక్తహీనత బారిన కూడా పడతారు.

**పంటి నొప్పితో బాధపడుతున్నారా? ఈ చిన్న ట్రిక్‌తో తక్షణ రిలీఫ్!**

ఇక ప్రొటీన్లు సరిగా అందకపోతే భావోద్వేగాల్లో కూడా తీవ్రస్థాయిలో మార్పులు చోటుచేసుకుంటాయి. మెదడులో భావోద్వేగాలను నియంత్రించే న్యూరోట్రాన్స్‌మిటర్ల తయారీకి ప్రొటీన్లు అవసరం. ప్రొటీన్లు సరిగా అందని పక్షంలో న్యూరోట్రాన్స్‌మిటర్ల తయారీ మందగించి భావోద్వేగాలపై నియంత్రణ తగ్గుతుంది. ఇలాంటి సందర్భాల్లో చివరకు చికాకు, ఆగ్రహం పెరుగుతాయి. కొన్ని సందర్భాల్లో డిప్రెషన్ తలెత్తుతుంది. కాబట్టి, శరీరంలో ఈ మార్పులు కనిపించినప్పుడు వెంటనే తగు దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. లేని పక్షంలో సమస్య తీవ్రమైన మరిన్ని ఆరోగ్య సమస్యలు చుట్టుముడతాయని హెచ్చరిస్తున్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

## ఏడు ట్రాక్టర్లు సీజ్ చేసిన సీఐ..

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఫిబ్రవరి 19,( సాక్ష్యం న్యూస్)
అక్రమంగా ఇస్తున తరలిస్తే కఠిన చర్యలు తప్పవని,ఏడు ట్రాక్టర్లను సీజ్ చేయడం జరిగిందని మణుగూరు సిఐ సతీష్ కుమార్ తెలిపారు. బుధవారం





విశ్వసనీయ సమాచారం మేరకు మణుగూరు మండలంలో రామానుజవరం, చినరావి గూడెం గ్రామంలో అక్రమంగా గోదావరి నుండి ఇసుకను తరలిస్తున్న ఏడు ట్రాక్టర్లు సీజ్ చేసి వాటిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూఎటువంటి పరిమితులు లేకుండా ఇసుకని అక్రమంగా తరలిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ,వారిపై కేసు నమోదు చేసి వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

# అక్రమ ఇసుక రవాణాను సమర్థవంతంగా అరికట్టాలి ..

## ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఫిబ్రవరి 19, (సాక్ష్యం న్యూస్):
జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు అధికారులందరు సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు.





బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణా అరికట్టేందుకు చేపడుతున్న చర్యలలో భాగంగా ఆయన భద్రాచలం , నాగారం(పాల్వంచ) వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చెక్పోస్టులతో పాటు చర్ల మండలంలోని మొగళ్లపల్లి,వీరాపురం,చింతకుంట ఇసుక ర్యాంపులను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ విధులలో ఉన్న అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే విధంగా ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రస్తుతం ప్రభుత్వ అనుమతితో కొనసాగుతున్న ర్యాంపుల నుండి ఇసుక తరలించే విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆపార్ తప్పనిసరిగా చేయించాలి

## విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు చారి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఫిబ్రవరి 19 ,(సాక్ష్యం న్యూస్ )
విద్యార్థులకు అపార్ తప్పనిసరిగా చేయించాలని విద్యాశాఖ అధికారి ఎం





వెంకటేశ్వర చారి అన్నారు . బుధవారం బూర్గంపాడు మండలంలోని పలు పాఠశాలల్లో ఆయన, సెక్టోరియల్ ఆఫీసర్స్ ఏ సతీష్, నాగరాజుశేఖర్, సైదులు కలిసి సందర్శించారు. సందర్భంగా ఏపీఎస్ ఉప్పు శాఖ పాఠశాలలో నాన్ బోర్డర్స్ విద్యార్థులకు ఎండిఎంను పరిశీలించారు. అనంతరం ఏహెచ్ఎస్ ఉప్పుశాఖ పాఠశాలను సందర్శించి పాఠశాలల్లోని విద్యార్థుల అపార్ ఆన్లైన్ చేయడంలో వెనక ఉండటం వలన వాటిపై తగు సూచనలు చేశారు. అనంతరం టి ఎస్ ఆర్ ఎస్ గర్ల్స్ బూర్గంపాడు పాఠశాల సందర్శించి పాఠశాలలో ఎఫ్ ఆర్ ఎస్ అటెండెన్స్, అపార్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ,తదితరులు, పాల్గొన్నారు

# చిన్నబోయినపల్లిలో వే బ్రిడ్జి అకస్మాత్తుగా తనిఖీ

## నిబంధనల మేరకే ఇసుక తరలించాలి

## ఇసుక అక్రమ రవాణా పై నిరంతర పర్యవేక్షణ

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

## ఏటూరు నాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఐపీఎస్

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 19 (సాక్ష్యం):
ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఏటూరు నాగారం ఏ ఎస్పీ శివం ఉపాధ్యాయ. ఐపిఎస్. ఆదేశించారు. బుధవారం ఎటూర్ నాగారం మండలంలోని చిన్న బోయినపల్లి వే బ్రిడ్జి ఆకస్మిక తనిఖి నిర్వహించారు. ఈ సందర్భంగా క్వారీలో నుండి వచ్చే ఇసుక నిల్వలపై ఆరా తీసి, ఇసుక లారీల వే బిల్లులను క్షుణ్ణంగా పరిశీలించారు. వే బ్రిడ్జి వద్ద పనిచేసే సిబ్బంది ఎవరైనా ఎటువంటి అక్రమాలకు పాల్పడిన, అధిక లోడ్ ఉన్న ఇసుక లారీలకు తక్కువ లోడింగ్ చూపిస్తూ బిల్లులు ఇచ్చి విక్రమాలకు పాల్పడినట్లు తెలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమార్కులు ఎవరైనా జీరో బిల్లులు, డబుల్ ట్రిప్, అదనపు లోడ్, నకిలీ బిల్లులు, తప్పుడు వాహనంలో రవాణా, తప్పుడు గమ్యం స్థానం లాంటి ఉల్లంఘన లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా పరిధిలోని అన్ని క్వారీలలో అలాగే



ఇసుక తవ్వకం జరిపే అవకాశం ఉన్న నదులు, వాగుల వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, ఎవరైనా అక్రమ రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇట్టి తనిఖీలో, ఏటూరు నాగారం సీఐ ఏ. శ్రీనివాస్, ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్.మంగపేట ఎస్సై టివిఆర్ సూరి, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యతోనే విజయం సాధ్యం..

## పాఠశాలను అకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ ..

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఫిబ్రవరి 19,( సాక్ష్యం న్యూస్ )
విద్యతోనే విజయం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం లక్ష్మీదేవి పల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ పాధ్యాయులు ప్రతి ఒక్క విద్యార్థి మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకొని 100 శాతం ఉత్తీర్ణత కు కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం తొమ్మిదవ తరగతి గదిలో విద్యార్థులతో మమేకమై వారికి మెనూ ప్రకారం భోజనం అందుతుందా, ఉ పాధ్యాయులు పాఠాలు ఎలా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మునగ ,కరివేపాకు ను వంటలలో ఉపయోగిస్తున్నారా అని అధికారులను అడిగి, విద్యార్థులకు ఆహారంలో వీటిని ఉపయోగించడం ద్వారా విద్యార్థుల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది కావున వంటలో ఉపయోగించాలని





చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో ఆయన మాట్లాడుతూకృషి,పట్టుదల క్రమశిక్షణతో పదవ తరగతిలో విజయం సాధించి భవిష్యత్తులో ఏం చదవాలి అనే లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ దిశగా ముందుకు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు. తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టు కుని తమ పిల్లలు బాగా చదవాలని పాఠశాలలకు పంపు తుంటారని ,విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా బాగా చదివి ఉన్నత శిఖరాలను అవరోధించాలన్నారు . భవిష్యత్తులో ఏమి చదువుతారని, ఏ గ్రూపు తీసుకుంటారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివే విద్యతోనే భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు.
పరీక్షలకు కొన్ని రోజుల సమయం ఉన్నందున సమయాన్ని వృధా చేయకుండా చదవాలన్నారు. పరీక్ష సమయంలో ఒత్తిడికి గురి కాకుండా ఏదైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయులు అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఉ



చెబుతున్నారని ఆరా తీశారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన ఫేషియల్ రికగ్నైజేషన్ సిస్టం లో హాజరును ఎలా నమోదు చేస్తున్నారు అని అధికారులు అడిగి తెలుసుకున్నారు.ప్రతిరోజు నమోదు కచ్చితంగా చేయాలని, ఆపార్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. వంట గదిలో రాళ్ల పొయ్యి మీద వంట వండటానికి గమనించి రాళ్ళకు బదులు ఐరన్ తో చేసిన పొయ్యిలను ఉపయోగించాలని సూచించారు. పాఠశాల ఆవరణలో నాటిన మొక్కలను సూచించారు. అనంతరం పాఠశాలలో సైన్స్ ల్యాబ్ నిర్మాణం , రెండు బిల్డింగుల మధ్య రేకుల షెడ్డు నిర్మాణం ఆవశ్యకతను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక ఎంఈఓ ద్వారా సైన్స్ ల్యాబ్ , రేకుల షెడ్డు నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండలరావు, ఎంపీడీవో చలపతి, గ్రామ పంచాయతీ సెక్రెటరీ సాంబయ్య ,పాఠశాల సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# పాఠశాలలో ఘనంగా బాలమేళా ..

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఫిబ్రవరి 19,( సాక్ష్యం న్యూస్)
జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో బాలమేళా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బుధవారం అశ్వాపురం మండలంలోని జడ్పీహెచ్ఎస్, మిట్ట గూడెం పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎన్ బాలమేళా 2025 కార్యక్రమం అశ్వాపురం మండలం విద్యాశాఖ అధికారి, మిట్టెగూడెం కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు వీరస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు తయారుచేసినటిఎల్ఎం నమూనాలను పరిశీలించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు . బాలమేళా 2025 కార్యక్రమాన్ని జిల్లా ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగిందన్నారు. మారుమూల ప్రాంతమైన అశ్వాపురం మండలం లోని పాఠశాలలు మిగతా మండలాల వారికి ఆదర్శవంతంగా ఉంటున్నాయని,ఇది గర్వించదగ్గ విషయమని కొనియాడారు. మిట్ట గూడెం కాంప్లెక్స్ స్థాయి లో ఉత్తమ పాఠశాలగా ఎంపికైన ఎంపీయుపిఎస్ జగ్గారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులను అభినందించారు. సబ్జెక్టుల వారిగా ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ స్థాయిలోనే 15 పాఠశాలల నుండి విద్యార్థులు, ఉపాధ్యాయులు జిల్లా కోఆర్డినేటర్స్ నాగ రాజశేఖర్ , సైదులు , సతీష్ , కాంప్లెక్స్ స్థాయి లోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి: ఎస్సై రంజిత్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఫిబ్రవరి 19 ,(సాక్ష్యం న్యూస్ )
విద్యార్థి దశ నుంచే యువత సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై రంజిత్ అన్నారు.బుధవారం రామానుజవరం జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో మణుగూరు పోలీసు వారి ఆధ్వర్యంలో సైబర్ నేరాలు మాదకద్రవ్యాల కట్టడిలో భాగంగా ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థి దశ



నుంచే యువతకు మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్థాలపైన అవగాహన కలిగి ఉండాలన్నారు. మాదకద్రవ్యాల మత్తులో పడి యువత తమ బంగారు భవిష్యత్తును బలి చేసుకుంటున్నారని, డ్రగ్స్ మహమ్మారి నేడు ప్రపంచాన్ని పట్టిపీడిస్తుందని తెలిపారు. దీనిని తరిమికొట్టాల్సిన బాధ్యత యువత ,విద్యార్థులదేనని ఆయన పేర్కొన్నారు. మొబైల్ ఫోన్లో వచ్చే ఎటువంటి లింక్స్ ను ఓపెన్ చేయకూడదని మీ అకౌంట్ హ్యాక్ అయి డబ్బులు పోయినట్లయితే సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు డయల్ చేయాల్సిందిగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యశోద ,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు , తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ను నిరసిస్తూ ప్రతులు దగ్ధం

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఫిబ్రవరి 19 ,(సాక్ష్యం న్యూస్ )
కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ను నిరసిస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో ప్రతులను దగ్ధం చేశారు. బుధవారం సిపిఐ కార్యాలయం ముందు సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో బడ్జెట్ కు వ్యతిరేకంగా ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర ప్రకటించాలనీ, భీమా రంగంలో 100 శాతం



ఎఫ్ డి ఐ ల ను ఉపసం హరించుకోవాలనీ, ఉపాధి హామీ పథకంలో 50 శాతం నిధులు పెంచాలనీ,పట్టణాల్లో ఉపాధి హామీ పనులు కల్పించాలనీ,ఎస్సీ ఎస్టీ మహిళా సంక్షేమానికి ఆర్థిక నిధులు కేటాయించా లనీ, స్కీం వర్కర్ల వేతనంలో కేంద్రం వాటాను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పుల్లారెడ్డి, సత్ర పల్లి సాంబశివరావు, ఆర్ మసూదన్ రెడ్డి ,దుర్గ్యాల సుధాకర్,గడ్డం వెంకటేశ్వర్లు, ఆదర్ల రాములు, బొల్లం రాజు, నరసయ్య, రాములు, వెంకన్న,తదితరులు ,పాల్గొన్నారు.

# అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి నిరంతరం విద్యుత్ అందించాలి

## త్రాగునీటీ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి: కలెక్టర్ జితేష్ వి పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఫిబ్రవరి 19 ,(సాక్ష్యం న్యూస్)
అధికారులందరు ప్రజలకు అందుబాటులో ఉంటూ విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరంగా సరఫరా అయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లాలోని విద్యుత్, త్రాగునీరు, సాగునీరు, రేషన్ కార్డ్ దరఖాస్తుల పరిశీలన ,రైతు భరోసా దరఖాస్తుల నమోదు ప్రక్రియ ల పై అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి,, సంబంధిత జిల్లా అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, ఎం ఏ ఓ లు, ఎంసీఎస్లు, డిఇలు ,మిషన్ భగీరథ , విద్యుత్ శాఖ ఏఈలతో టెలికాన్ కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల గృహ, వాణిజ్య అవసరాలకు అంతరాయం లేకుండా విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆటో జనరేటర్లు అందుబాటులోకి



తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలనిఅన్నారు. రైతు భరోసా దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియలో భాగంగా పార్షియల్ సబ్ డివిజన్ మార్కింగ్ ఆప్షన్ అందుబాటులోకి వచ్చినందున తహ సిల్దారులు, మండల వ్యవసాయ అధికారులు తమ పరిధిలోని వ్యవసాయానికి యోగ్యం కానీ భూముల మార్కింగ్ ప్రక్రియను వారం రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో యూరియా ఎంత అందుబాటులో ఉంది ఎంత అవసరం పడుతుందో తగిన నివేదికల సమర్పించాలని, రైతులకు తగినంత ఎరువులు అందుబాటులో ఉండేల చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని సాగు అవసరాలకు నీరు అందేలా ఇరిగేషన్, మండల వ్యవసాయ అధికారులు మరియు తహసిల్దార్లు సమన్వయంతో పర్యవేక్షించి చివరి రైతులకు కూడా సాగునీరు అందేలా చూడాలన్నారు. జిల్లాలో రైతు భరోసా ఫిర్యాదులపై సమగ్ర నివేదికలు మండల , జిల్లాస్థాయిలో అందించాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో త్రాగునీటి అవసరాలకు సరిపడా నీరు ఉందన్నారు.
త్రాగునీటి సరఫరా లో వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడం ద్వారా వేసవిలో తాగునీటి సమస్యలు రాకుండా చూడాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు పంచాయతీ సెక్రటరీలు ఏ వార్డులో ఏ పంచాయితీలో త్రాగునీటి సరఫరాకు సమస్యలు ఉన్నాయో గుర్తించి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ట్యాంకులను ప్రతినెల రెండు సార్లు శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లాలని ఆదేశించారు. ఎంపీడీవోలు ఎంపీలు తమ పరిధిలోని పాత మోటర్లు బాగు చేసి వాటిని అదనంగా అందుబాటులో ఉంచుకోవాలని, ప్రతి గ్రామంలో 10 శాతం మోటర్లు ఘనంగా అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. చేతిపంపులు ఎక్కడైతే రిపేరు ఉన్నాయో గుర్తించి వాటిని రిపేర్లను వెంటనే పూర్తి చేయాలని ,ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున కొత్త రేషన్ కార్డ్ ల పంపిణీ ఎన్నికల అనంతరం చేపడతామని కలెక్టర్ అన్నారు. మీ సేవలో కొత్త రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలన పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో సోలార్ పవర్ ప్లాంట్ ల స్థాపన కొరకు స్థల గుర్తింపును త్వరితగతిన పూర్తి చేయాలని కొత్తగూడెం భద్రాచలం ఆర్డీవో లను ఆదేశించారు. ఈ సమావేశంలో అధికారులు, తదితరులు ,పాల్గొన్నారు.

## చిలుకూరు పూజారి రంగరాజన్‌కు జగన్ పరామర్శ

హైదరాబాద్,ఫిబ్రవరి19(సాక్ష్యం): రంగారెడ్డి జిల్లా చిలుకూరు బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకుడు సీఎస్ రంగరాజన్‌పై దాడి ఘటన తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించింది.. రామరాజ్యం పేరుతో.. ఓ అర్చకుడిపై దాడి చేయడం ఏంటి అంటూ.. అంతా ఆందోళన వ్యక్తం చేశారు.. చిలుకూరు ప్రధాన అర్చకులు రంగరాజన్‌ను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరామర్శించారు. రంగరాజన్‌కు ఫోన్ చేసిన వైఎస్ జగన్.. దాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన యోగక్షేమాలు తెలుసుకున్నారు. ధర్మ పరిరక్షణకు అంకితభావంతో సేవలందిస్తూ, భక్తులకు ఆధ్యాత్మిక మార్గదర్శనం చేస్తూ ఉన్నతమైన ధార్మిక విలువలను పాటిస్తున్న రంగరాజన్ కుటుంబంపై దాడి బాధాకరమైన విషయం అన్నారు. కాగా, రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండల పరిధిలోని చిలుకూరు బాలజీ ఆలయం సమీపంలోని రంగరాజన్ నివాసానికి వచ్చిన పలువురు వ్యక్తులు. రామరాజ్య స్థాపనకు మద్దతు ఇవ్వాలని కోరడం అందుకు ఆయన నిరాకరించడం.. ఆ తర్వాత రంగరాజన్‌తో పాటు ఆయన కుమారుడిపై దాడి చేయడం.. ఆ వీడియో కాస్త వైరల్‌గా మారడం.. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పలువురిని అరెస్ట్ చేసిన విషయం విదితమే..

## గుంటూరులో జిబిఎస్‌తో మరొకరు మృతి

గుంటూరు,ఫిబ్రవరి19(సాక్ష్యం): గులియన్ బారీ సింద్రోమ్ జీబీఎస్‌తో బాధపడుతూ గుంటూరు సర్వజన ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న మరొకరు బుధవారం మృతి చెందారు. జీబీఎస్ లక్షణాలతో ఈనెల 2న ఆసుపత్రిలో చేరిన షేక్ గౌహర్ జాన్ బుధవారం మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఇటీవల ప్రకాశం జిల్లాకు చెందిన కమలమ్మ ఇదే వ్యాధితో మృతి చెందిన విషయం తెలిసిందే. ప్రస్తుతం రాష్ట్రంలో ఈ వ్యాధి బారినపడి ఆసుపత్రుల్లో చేరుతున్న రోగుల సంఖ్య పెరుగుతుండడంతో కలకలం రేగుతోంది. జీబీఎస్‌తో మరి కొందరు బాధితులు గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారు.

## మిర్చి రైతులు ఇప్పుడు గుర్తుకు వచ్చారా?

### జగన్ తీరుపై మాజీమంత్రి సోమిరెడ్డి విమర్శలు

గుంటూరు,ఫిబ్రవరి19(సాక్ష్యం): జగన్ మిర్చి యార్డుకు వెళ్లడం హాస్యాస్పదంగా ఉందని తెదేపా సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. మంగళగిరిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జగన్ హయాంలో మిర్చి రైతులు అనేక సమస్యలు ఎదుర్కొన్నారన్నారు. వైకాపా ప్రభుత్వంలో వ్యవసాయశాఖను మొత్తానికే మూసేశారని మండిపడ్డారు. మిర్చి పంటకు తెగుళు వస్తే జగన్ పట్టించుకోలేదని, కనీసం రైతులకు స్ప్రేయర్లు కూడా జగన్ ప్రభుత్వం ఇవ్వలేదని దుయ్యబట్టారు. '201419, 201924 మధ్య రైతులకు ఎవరేం చేశారో చర్చకు సిద్ధంగా ఉన్నాం. వైకాపా హయాంలో రైతు ఆత్మహత్యలు ఎక్కువ జరిగాయి. ధాన్యం కొన్న ఆరు నెలలకు జగన్ డబ్బులు ఇచ్చారు. రేపు చంద్రబాబు దిల్లీ వెళ్తారు. అక్కడ కేంద్రమంత్రిని కలిసి మిర్చి రైతుల సమస్యల గురించి వివరిస్తారు. మరి జగన్ దిల్లీ వెళ్లినప్పుడు ఏనాడైనా రైతుల గురించి మాట్లాడారా? జైలు, బెయిల్ గురించి తప్ప మరో అంశం చెప్పారని సోమిరెడ్డి ప్రశ్నించారు.

## 11 సీట్లు ఇచ్చి ప్రజలే జగన్ బట్టలూడదీశారు

### అధికారులను బట్టలూడదీస్తామని అనడం దుర్మార్గం
### ఎపి ప్రభుత్వ చీఫ్ విప్ జివి ఆంజనేయులు విమర్శ

గుంటూరు,ఫిబ్రవరి19(సాక్ష్యం): మళ్లీ అధికారంలోకి వస్తానని జగన్ పగటికలలు కంటున్నారని ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఎద్దేవా చేశారు. పోలీసు అధికారులు, ఉద్యోగులపై ఆయన అవాకులు, చవాకులను తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ప్రజలు 151 సీట్ల నుంచి 11 సీట్లకు దించి జగన్ బట్టలూడదీశారని వ్యాఖ్యానించారు. ప్రజలు షాక్ ట్రీట్‌మెంట్ ఇచ్చినా ఆయన మారలేదన్నారు. వినుకొండలో కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మీడియాతో మాట్లాడుతూ మంగళవారం జగన్ చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ప్రజలు అధికారం నుంచి దించి రోడ్డుపై నిలబెట్టినా జగన్‌కు బుద్ధి రాలేదు. హత్యలు, కిడ్నాప్‌లు, దుర్మార్గాలు చేసిన వాళ్లను జైలుకెళ్లి మరీ ఎవరైనా పరామర్శిస్తారా? జగన్ చట్టాన్ని గౌరవించేవాడైతే ఇలాంటి సంఘ విద్రోహశక్తులను వెనకేసుకొస్తారా?వైకాపా పాలనలో ఏనాడూ పోలీసులు, ఉద్యోగులను గౌరవించలేదు. ఐఏఎస్, ఐపీఎస్‌లనూ ఇబ్బంది పెట్టారు. పోలీసులపై జగన్ నోరు పారేసుకోవడాన్ని ఎట్టి పరిస్థితుల్లో క్షమించలేం. ఆయన్ను నమ్మిన విశాల్ గున్నీ, పీఎస్ఆర్ ఆంజనేయులు, కాంతి రాణా టాటా పరిస్థితి ఏమైందో గమనించాలి. నటి జెత్వానీ, రఘురామకృష్ణరాజు కేసుల్లో తప్పులు చేసిన అధికారులు జైలుకు వెళ్లాల్సి వచ్చింది. రాష్ట్రంలో రౌడీయిజం, గూండాయిజం, గుట్కాలు, గంజాయి కనపడకుండా చేసిన పోలీసుల్ని శభాష్ అనాల్సింది పోయి దుర్భాషలాడడం దుర్మార్గం. చంద్రబాబు పాలనలో పోలీసు విభాగం గౌరవం పెరిగింది. కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు, అభివృద్ధితో పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఆలపాటి గెలుపు ఎప్పుడో ఖాయమైంది. పట్టభద్రులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులంతా ఆలపాటికి, కూటమి ప్రభుత్వానికి అండగా ముందుకు రావడం మంచి పరిణామం. గత ప్రభుత్వంలో నిరుద్యోగులను గాలికి వదిలేస్తే కూటమి ప్రభుత్వం వచ్చాక జాబ్ మేళాలు పెట్టి ఉద్యోగాలు ఇప్పిస్తున్నాం. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుతో 4 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించనున్నాం' అని జీవీ ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు మక్కెన మల్లికార్జున రావు, జనసేన నాయకుడు నాగశ్రీను రాయల్, భాజపా నాయకుడు లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్‌పై మరోమారు పాక్ అక్కసు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి19 : అంతర్జాతీయ వేదికలపై ప్రతిసారీ భారత్‌పై తమ అక్కసు వెళ్లగక్కడం పాకిస్థాన్‌కు ఓ దురలవాటుగా మారింది. దాయాది దేశం తోకముడిచేలా చెంపచెళ్లుమనిపించే సమాధానం మనం ఇస్తున్నా దానికి బుద్ధి మారడం లేదు. తాజాగా మరోసారి పాక్ చేసిన ఆరోపణలను భారత్ ఖండించింది. ఆ దేశం ఎగదోస్తున్న ఉగ్రవాదానికి తాము బాధితులమని వెల్లడించింది. జైషే మహమ్మద్ వంటి సంస్థలను ప్రోత్సహించే పాక్.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్నామని చెప్పడం అత్యంత హాస్యాస్పదమని ఆగ్రహం వ్యక్తంచేసింది. చైనా అధ్యక్షతన జరిగిన భద్రతా మండలి సమావేశంలో జమ్మూకశ్మీర్‌ను ఉద్దేశించి పాక్ విదేశాంగ మంత్రి మహమ్మద్ ఇషక్ దార్ వ్యాఖ్యలు చేశారు. ఐరాసలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీస్ వాటికి దీటుగా బదులిచ్చారు. 'ఐరాస ఉగ్రవాద సంస్థల జాబితాలో ఉన్న 20 సంస్థలను పాక్ పెంచి పోషిస్తోంది. సీమాంతర ఉగ్రవాదాన్ని ఎగదోస్తోంది. అలాంటి దేశం ఉగ్రవాద వ్యతిరేక పోరులో ముందువరుసలో ఉందని చెప్పుకోవడం హాస్యాస్పదం. ఈ దేశ ఉగ్ర కార్యకలాపాలకు మేం బాధితులం. అమాయక పౌరులపై జరిగే ఉగ్రవాద చర్యలకు ఎలాంటి సమర్థన ఉండదు. ఉగ్రవాదుల్లో మంచి, చెడు అని తేడా ఉండదు. ఇక ఇలాంటి మాటలతో మండలి సమయాన్ని వృథా చేయొద్దు' అని పాక్ మంత్రికి హితవు పలికారు. జమ్మూకశ్మీర్ ఎప్పుడూ భారత్‌లో అంతర్భాగ మేనని తేల్చిచెప్పారు. కొన్నినెలల క్రితం జమ్మూకశ్మీర్‌లో నిర్వహించిన ఎన్నికలు, కొత్త ప్రభుత్వం ఏర్పడటం గురించి ప్రస్తావించారు. 'కశ్మీర్ ప్రజల ఎంపిక చాలా స్పష్టంగా ఉంది. పాకిస్థాన్ మాదిరిగా కాకుండా అక్కడ ప్రజాస్వామ్యం బలంగా ఉంది' అని సోదాహరణంగా పాక్‌కు మొట్టికాయలు వేశారు. కశ్మీర్ అంశానికి సంబంధించి పాకిస్థాన్ తన మొండి వాదనను వినిపిస్తూనే ఉంది. కశ్మీరీలు తమ ప్రజాస్వామ్య హక్కులు వినియోగించుకునేందుకు వీలుగా ఐరాస భద్రతా మండలి తీర్మానాలను భారత్ అమలుచేయాలని కోరింది. కశ్మీర్‌లో ప్రజాభిప్రాయ సేకరణకు అనుమతించాలని కోరుతూ చేసిన ఓ తీర్మానాన్ని పాక్ పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదించింది. అయితే, కశ్మీర్‌కు మద్దతుగా పాకిస్థాన్ తీర్మానం చేయడం ఇదే మొదటిసారి కాదు. ఈ తీర్మానం సందర్భంగా కశ్మీర్ వ్యవహారాల మంత్రి ఇంజనీర్ అమీర్ ముకమ్ మాట్లాడుతూ.. కశ్మీరీ ప్రజల హక్కుల కోసం పాకిస్థాన్ నైతిక, రాజకీయ, దౌత్యపరమైన మద్దతు ఇస్తుందన్నారు. మానవ హక్కుల పరిస్థితులను మెరుగుపరచాలని, నిర్బంధించిన నేతలను విడుదల చేయడంతో పాటు అణచివేత ధోరణిని విడనాడాలని భారత్‌ను కోరుతున్నట్లు తీర్మానంలో పేర్కొన్నారు.

## డాక్టర్.కొలిపాక వెంకటస్వామిని మీ మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించండి

ములుగు ప్రతినిధి
ఫిబ్రవరి 19 (సాక్ష్యం)

తెలంగాణ బీసీ బహుజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వరంగల్ కాశిబుగ్గ పంతొమ్మిదోవ డివిజన్ లో రాష్ట్ర కారదర్శి గోగికార్ అధ్యక్షతన సమావేశం జరిగినది. ముఖ్య అతిథులగా తెలంగాణ బీసీ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయ్ కుమార్ మాట్లాడుతూ వరంగల్ నల్లగొండ ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గం యం ఎల్ సీ గా బరిలో వున్నా (టి ఎస్ సి పి ఎం యు) అభ్యర్థి డా. కొలిపాక వెంకటస్వామి గారికి జరుగబోయే ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలరని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తూ దేశానికి స్వతంత్ర%శీ% వచ్చిన నాటి నుండి నేటి వరకు విద్య ఉద్యోగం ఉపాధి రాజకీయ రంగాలలో వెనుకబడి వున్నారని అనేక సంవత్సరాలనుండి ఈ యొక్క వర్గాల అభివృద్ధి కొరకు కృషి చేయలేక పోయారని ప్రస్తుతం రాష్ట్రం లో బడుగు బలహీన వర్గాల హక్కులు సాదించుకోవడం కోసం బీసీలు రాజకీయల్లో క్రియ శీలకంగా పనిచేస్తూ ప్రజా ప్రతినిధులు గా రావాల్సిన అవసరం ఉందని భావిస్తూ అందులో భాగంగానే డా. కొలిపాక వెంకటస్వామి గారు ప్రభుత్వ డాక్టర్ అయివుండి తాను ఉద్యోగరీత్యా యం బీ బీ ఎస్ విద్యార్థులకు విద్య ను బోదిస్తూ అలాగే అనేక సామజికంగా సేవా కార్యక్రమాలు చేస్తూ డాక్టర్ గా నిరుపేదలకు ఉచిత వైద్యం సహాయం అందిస్తూ తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ ద్వారా జరిపిన అనేక ఉద్యమలలో పాల్గొంటు తన బాధ్యత గా కృషి చేయడం జరుగుతుంది, అలాంటి



వ్యక్తి అయినటువంటి వీరు తన ప్రభుత్వ ఉద్యోగం కు రాజీనామా చేసి ఈ సమాజానికి సేవా చేయాలనీ గొప్ప సంకల్పం తో వచ్చారు,బీసీ కులాలలో నాయి బ్రాహ్మణ (ఎంబీసీ) సామజిక వర్గానికి చెందిన వారు కాబట్టి వారికి తప్పనిసరిగా మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలరని అన్నీ వర్గాల వారిని కోరారు. ఈ సమావేశంలో బీసీ బహుజన రాష్ట్ర ఉపాధ్యక్షులు బర్కం రామ్ మోహన్ గంగపుత్ర, రాష్ట్ర కార్యదర్శి దొడ్డిపాటి శేఖర్ రజక, రాష్ట్ర నాయకులు,బేతి రాజు పద్మశాలి, ఎదులాపురం బ్రాహ్మచారి, ఆరికల రవి నేత, నాయకులు అల్లేపు శ్యామసుందర్ వడ్డెర,తదితరులు పాల్గొన్నారు.

## పెత్తందారులకు అనుకూలంగా బడ్జెట్..

### బడ్జెట్ పద్దుల్లో మార్పులు చేయాలి..కల్లూరి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఫిబ్రవరి 19 ,(సాక్ష్యం న్యూస్ )

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన జాతీయ వార్షిక పద్దు గందరగోళంగా, కార్పొరేట్ పెత్తందారులకు





అనుకూలంగా ఉందని దాన్ని వెంటనే సవరించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, భద్రాచలం డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావు అన్నారు.బుధవారం చర్ల మండల కేంద్రంలోవామపక్షాల నిరసన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సామాన్యులు, రైతులు, కార్మికులు, అర్షకులకు వ్యతిరేకంగా బడ్జెట్ను రూపొందించారని మండిపడ్డారు.దేశంలో 200 మంది కోటీశ్వరులపై 4 శాతం సంపద పన్ను ప్రవేశపెట్టాల ని,కార్పోరేట్ పన్ను పెంచాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దత్తు ధరకు హామీ కల్పించాలని,భీమా రంగంలో 100 శాతం ఎఫ్డిఐ ఉపసంహరించాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ వారికి అప్పగించటం దేశానికి మంచిది కాదని ఆవేదన వ్యక్తం చేశారు.
ఉపాధి హామి పథకం 50 శాతం నిధులు కేటాయింపులు పెంచి పట్టణాలకు కూడా వర్తింప చేయాలని, ఆరోగ్య, విద్యారంగాలకు జిడిపిలో 3 శాతం చొప్పున కేటాయించాలు చేయాలనీ,ప్రజాపంపిణీ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఆహార సబ్సిడీ పెంచాలన్నారు. ఎస్సి, ఎసిటి రంగాలకు, మహిళా, శిశు సంక్షేమానికి కేటాయింపులు పెంచాలని, స్కీం వర్కర్ల గౌరవ వేతనంలో కేంద్రం వాటాను పెంచాలని ,రాష్ట్రాలకు నిధులు పెంచాలని,పెట్రోలియం ఉత్పత్తులపై సెస్సులు, సర్ చార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో మార్పులు తీసుకొచ్చి నూతన పద్దులను ప్రవేశపెట్టాలని, లేదంటే వామపక్షాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళనకు సిద్ధమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు అడ్డగర్ల తాతాజీ, మండల కార్యదర్శి నూప పోతయ్య, ఉప్పులూరి నాగరాజు ,తోట శ్రీనివాస్, చల్ల లక్ష్మినారాయణ, మడకం శ్రీను , ఎర్రం వెంకటేశ్వరరావు ,కనితి శ్రీను, పోడియం సీతయ్య నాగేశ్వరరావు, నరసింహారావు, తేజ ,సిపిఎం మండల కార్యదర్శి మచ్చా రామారావు, బాలాజీ సమ్మక్క, భద్రకేళి రమేష్ ,శ్యామ్ వెంకటేశ్వర్లు ,వర్మ, మాస్ లైన్ నాయకులు దాసరి సాయన్న ,చుక్కయ్య ,సుజాత ,సరళ ,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ ,తదితరులు ,పాల్గొన్నారు.

## యమునా నదికి మహర్దశ పట్టనుంది

### కాలుష్యం నుంచి బయటపడేసే ప్రయత్నం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి19 :

నదులను దేవతలుగా కొలిచే మన దేశంలో జీవనదులు మురికి కూపాలుగా మారుతున్నాయి. ఇలాంటి సెంటిమెంట్లు ఏవీ లేని యూరప్, అమెరికా వంటి పశ్చిమ దేశాల్లో నదులను అత్యంత శుభ్రంగా కాపాడుకుంటున్నారు. ఆ దేశాల్లో అనుసరిస్తున్న విధానాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మన దేశంలోనూ అందిపుచ్చుకుని నదులను కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. నదీమతల్లులకు ప్రతిరోజూ హారతి ఇస్తున్న దేశంలో.. నదీ జన్మస్థానం నుంచి సముద్రంలో కలిసే వరకు అడుగడుగునా దేవతగానే భావించాలి. అప్పుడే నదిని కలుషితం చేయకూడదన్న భావన ప్రతి ఒక్కరిలోనూ కలుగుతుంది. ఒకసారి నదిని శుభ్రంగా కాపాడుకోగల్గితే.. ఆ తర్వాత సుందరీకరణ పనులు కూడా చేపట్టేందుకు ఆస్కారం ఉంటుంది. యమునా నదిలో కాలుష్యం




స్థాయిలు నానాటికీ పెరిగిపోయింది. చర్ పూజ, మౌని అమావాస్య వంటి పర్వదినాల్లో నదీ స్నానాలు చేసే ఉత్తరాదివాసులకు మురికి కాలువను తలపించేలా మారిన యమునా నది ఒక శాపంగా మారింది. దీన్ని దృష్టిలో పెట్టుకున్న కమలదళం, ఎన్నికల్లో ఈ అంశాన్ని విస్తృతంగా ప్రస్తావించి తాము అధికారంలోకి వచ్చిన వెంటనే యమునా నది శుద్ధి పనులు చేపడతామని ప్రకటించింది. ఈ నెల 16 నుంచే యమునా నది శుద్ధి పనులను ప్రారంభించింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన ప్రచారాంశంగా మారిన యమునా నది శుద్ధి పనులు ప్రభుత్వం ఏర్పాటు కంటే ముందు నుంచే ప్రారంభమయ్యాయి. ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ యమునా నది శుద్ధి చేస్తామంటూ హామీ ఇచ్చింది. 2020లో ఆమ్ ఆద్మీ పార్టీఈ హామీ ఇచ్చినప్పటికీ.. ఐదేళ్లలో అమలు చేయలేకపోయింది. ఈ నెల 20న కొత్త ముఖ్యమంత్రి సహా మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేయనుంది. ఈలోగా ఢిల్లీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కీలక నిర్ణయాలు తీసుకుని అమలు చేస్తున్నారు. యమునా నది ఉత్తరాఖండ్‌లో హిమాలయాలను వీడిన తర్వాత హర్యానా, యూపీ సరిహద్దుల మీదుగా ప్రవహించి ఢిల్లీ నగరాన్ని చేరుకుంటుంది. ఇక్కడి వరకు సాగించే ప్రయాణంలో నది పెద్దగా ఎక్కడా కలుషితం కావడం లేదు. కానీ ఎప్పుడైతే ఢిల్లీలోకి ప్రవేశిస్తుందో.. అక్కణ్ణుంచే నదికి కష్టాలన్నీ మొదలవుతున్నాయి. 3 కోట్లకు పైగా జనాభా నివసిస్తున్న ఢిల్లీ-నేషనల్ క్యాపిటల్ రీజయన్ నుంచి అనునిత్యం మురుగు, పారిశ్రామిక వ్యర్థాలు వచ్చి నదిలో కలుస్తున్నాయి. ఢిల్లీని దాటిన తర్వాత మథుర, ఆగ్రా నగరాల నుంచి కూడా పెద్ద మొత్తంలో మురుగు, పారిశ్రామిక వ్యర్థాలు వచ్చి చేరుతున్నాయి. ఢిల్లీలో 57 కి.మీ మేర ఈ నది ప్రవహిస్తోంది. ప్రభుత్వం ఢిల్లీలో ప్రవహించినంత మేర శుభ్రం చేయాలని నిర్ణయించుకుంది. ఇందుకోసం 4 అంచెల ప్రణాళికతో ప్రభుత్వం ముందుకెళ్తోంది. వాటిలో ఇప్పటికే కలగలిసిపోయిన కాలుష్యం చెత్తను తొలగించడం ఒకెత్తయితే, ఇకపై నదిలో కలుషిత జలాలు, మురుగు చేరకుండా నిరోధించడం మరో ఎత్తు. ఇప్పటికే టన్నుల కొద్దీ చెత్త యమునా నదిలో ఉంది. దాన్ని శుభ్రం చేయడం కోసం ఫిబ్రవరి 16న యంత్రాలతో క్లీనింగ్ ఆపరేషన్ మొదలుపెట్టారు. ట్రాష్ స్కిమ్మర్లు, వీడ్ హార్వెస్టర్లు, డ్రెడ్జి యుటిలిటీ యూనిట్లతో నదిని శుభ్రం చేయడం ప్రారంభించారు. ఈ యంత్రాలు నదిలో అడ్డదిడ్డంగా పెరిగిన కలుపు మొక్కలను తొలగించడంతో పాటు నదిలో పేరుకుపోయిన చెత్తను తొలగిస్తాయి. అలాగే మురుగునీటితో పేరుకుపోయిన మేటలను కూడా డ్రెడ్జింగ్ యంత్రాలు తొలగిస్తాయి. సాధారణంగా నగరాల్లో మురుగు నీరు నేరుగా నదిలో కలపకుండా శుద్ధి చేసిన తర్వాతనే విడుదల చేయాలి. నగరంలోని వివిధ కాలనీల నుంచి వచ్చిన ఆ మురుగునీటిని శుద్ధి చేయడం కోసం 'సీవరేజి ట్రీట్మెంట్ ఎ÷-లాంట్లు' (÷ఖ)లు అవసరమవుతాయి. కానీ ఢిల్లీలో ఇప్పటికే ఉన్న ఎస్టీపీల సామర్థ్యం సరిపోవడం లేదు. పైపెచ్చు అవి సరిగా పనిచేయడం లేదు. దీంతో ఉన్నవాటిని పూర్తి సామర్థ్యంతో పనిచేయించడంతో పాటు కొత్తగా మరో 6 ఎస్టీపీలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అధికారులు గ్రహించారు. యుద్ధ ప్రాతిపదికన కొత్త ఎ÷-లాంట్లను ఏర్పాటు చేసే చర్యలకు శ్రీకారం చుట్టినట్టు అదనపు ప్రధాన కార్యదర్శి నవీన్ చౌదరి వెల్లడించారు.

## నూతన ఉద్యోగులకు డిజిటలైజేషన్ పై అవగాహన ..

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,
ఫిబ్రవరి 19 ,(సాక్ష్యం న్యూస్

సింగరేణిలో కొత్తగా నియమాకం కాబోయే ఉద్యోగుల వివరాలను డిజిటలైజేషన్ ద్వారా నమోదు చేయడానికి ప్రక్రియ చేసిన ప్రీ హియరింగ్ కార్యక్రమం మణుగూరు ఏరియా సింగ్ జిఎం కార్యాలయ సమావేశం మందిరంలో బుధవారం డీజిఎం పర్సనల్ సలగల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ సింగరేణిలో కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగుల నియామక ప్రక్రియ డిజిటలైజేషన్ లో భాగంగా మణుగూరు ఏరియాను పైలట్ ప్రాజెక్ట్ గా సింగరేణి యాజమాన్యం ఎంపిక చేసిందన్నారు.
దీనిలో భాగంగా మణుగూరు ఏరియా సంక్షేమ అధికారులు , సంబంధిత సిబ్బందికి డిజిటలైజేషన్ ప్రక్రియ ద్వారా కారుణ్య నియామకం ద్వారా బదిలీ వర్కర్ నియామకానికి ముందు వివరాలను నమోదు చేయడానికి సింగరేణి వ్యాప్తంగా డిజిటలైజేషన్ ప్రక్రియలో భాగంగా ఎస్ ఏ పి హెచ్ ఆర్ లో కొత్త నిబంధన సృష్టించబడిందన్నారు. డిజిటలైజేషన్ ప్రక్రియ ద్వారా డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ ప్రాసెస్ మైన్,డిపార్ట్‌మెంట్ స్థాయిలో డిపెండెంట్ ఉద్యోగానికి అభ్యర్థిని ప్రతిపాదించినప్పటి నుంచి యూనిట్ లెవెల్ అధికారులు మొదలుకొని ఏరియా స్థాయిలో అధికారులు ఎంక్వైరీ పరిశీలిన అనంతరం తదుపరి ఏరియా హాస్పిటల్ లో మెడికల్ గా ఫిట్ అయి మరల వారి వివరాలు ఓవరాల్ సీనియారిటీ లిస్ట్ కార్పొరేట్ లో అప్లోడ్ చేస్తారని అన్నారు.తదుపరి కార్పొరేట్ ఉ






త్తర్వులు అనుసరించి ఆయా ఏరియాలలో పోస్టింగ్ ఆర్డర్స్ ఏరియా నందు జనరేట్ చేయబడి ఉద్యోగికి సంబంధిత గని,డిపార్ట్మెంట్ పోస్టింగ్ ఆర్డర్స్ ఇవ్వబడుతాయన్నారు. చివరగా యూనిట్ లెవెల్ లో ఉద్యోగి రిపోర్టింగ్ అనంతరం ఉద్యోగుల పూర్తి వివరాలతో కూడిన బయో డేటా నమోదు ప్రక్రియ చేయబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనా రాయణ ,శ్రవణ్,అవినాష్ , రామేశ్వర రావు,ఓంకార్ , బాపు ,సాయి శ్వేత, చంద్రకిరణ్ అరుణ్ తేజ ,వంశీ కృష్ణ అన్నీ విభాగాల మినిస్ట్రియల్ స్టాఫ్, తదితరులు , పాల్గొన్నారు

## ఎపి మిర్చి రైతులను తక్షణమే ఆదుకోండి

### కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు సిఎం చంద్రబాబు లేఖ.. మెరిట్ ప్రకారమే వీసిల నియామకం చేపట్టామని వ్యాఖ్య

అమరావతి,ఫిబ్రవరి19(సాక్ష్యం): ఏపీలో మిర్చి రైతులను ఆదుకునేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు కోరారు. ఈ మేరకు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు ఆయన లేఖ రాశారు. మార్కెట్ జోక్యం ద్వారా తగ్గిన ధరను భర్తీ చేసేలా చూడాలని కోరారు. సాగు వ్యయానికి, విక్రయధరకు మధ్య వ్యత్యాసాన్ని గుర్తించాలని కోరారు. 50 శాతం నిష్పత్తిలో కాకుండా వందశాతం నష్టాన్ని కేంద్రం భరించాలని పేర్కొన్నారు. ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రైతులను ఆదుకోవాలని చంద్రబాబు కోరారు. గడిచిన 10 ఏళ్లుగా మిర్చి ఉత్పత్తి, ధరలపై వివరాలను సీఎం సమర్పించారు. ఇదిలావుంటే ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నత విద్య సరికొత్త అధ్యాయాన్ని సూచిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. వైస్ ఛాన్సలర్లను పూర్తి మెరిట్ ఆధారంగా నియమించామని తెలిపారు. భావి పౌరులను తీర్చిదిద్దడంలో ఉన్నత విద్య కీలక పాత్ర పోషిస్తోందన్నారు. గత పాలనలో రాజకీయ ప్రభావం, లాబీయింగ్‌తో వీసీల నియామక పక్రియ బలహీనపడిందని విమర్శించారు. తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెరిట్ ఆధారిత వ్యవస్థ.. సేవ చేయడానికి అర్హులైన వ్యక్తులను నియమించేలా చేస్తుందన్నారు. సామాజిక న్యాయాన్ని ప్రోత్సహిస్తూనే ఈ విధానం ఇప్పటికే ఫలితాలను అందిస్తోందని సీఎం వెల్లడించారు. మొదటిసారిగా ఎస్టీ మహిళ ప్రొఫెసర్ ప్రసన్నశ్రీ వైస్ ఛాన్సలర్‌గా నియమితుల య్యారన్నారు. ఇది విద్య, సామాజిక న్యాయానికి గర్వకారణమైన మైలురాయిగా సీఎం పేర్కొన్నారు. కొత్తగా నియమితులైన వైస్ ఛాన్సలర్లందరినీ సీఎం అభినందించారు. విద్య, విజ్ఞానాన్ని అభివృద్ధి చేయడంలో వారి పదవీకాలం విజయవంతం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు.



# బీసీలకు అట్రాసిటీ రక్షణ చట్టం తీసుకురావాలి

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి లేఖ రాసిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్

మిర్యాలగూడ డివిజన్ ఫిబ్రవరి 19 (సాక్ష్యం న్యూస్)
ఎస్సీ,ఎస్టీల మాదిరిగా బీసీలకు కూడా అట్రాసిటీ రక్షణ చట్టం తీసుకురావాలని ఈరోజు ఉస్మానియా యూనివర్సిటీలోనీ ఆర్ట్స్ కళాశాల నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి లేఖ రాసినట్లు బీసీ సంక్షేమ



సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న బీసీ కులాలను ఓర్వలేక కొన్ని ఉన్నత వర్గాలు కులం పేరుతో తిడుతూ దాడులు చేస్తున్నారని కొన్ని గ్రామాలలో కుల వృత్తులు చేయని వారిని గ్రామ అభివృద్ధి కమిటీ పేరుతో గ్రామ బహిష్కరణ చేస్తున్నారని అన్నారు.రజకులు (చాకలి వారు) ఖచ్చితంగా బట్టలు ఉతకాల్సిందేనని అలా చేయని వారికి గ్రామ ప్రజలు ఎవరు సహకరించొద్దని,ఊరు విడిచి హుకుం జారీ చేస్తున్నారని అన్నారు. అగ్రవర్ణాల అమ్మాయిని మంగలి (నాయి బ్రాహ్మణ) అబ్బాయి ప్రేమ వివాహం చేసుకుంటే వారి ఇంటిని తగలబెట్టి అతన్ని గ్రామం నుంచి వెలివేసేరని ఇంకా మనకు తెలియని సంఘటనలు ఎన్నో జరుగుతున్నాయని అందువల్ల బీసీలకు రక్షణ చట్టం తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు గోద రవీందర్ పాల్గొన్నారు.

# ఘనంగామిర్యాలగూడ తహసిల్దార్ కుమార్తె పుట్టినరోజు వేడుకలు

### ఏరియా ఆసుపత్రిలో పండ్ల పంపిణీ

మిర్యాలగూడ డివిజన్ ఫిబ్రవరి 19 (సాక్ష్యం న్యూస్)
లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ వారి ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణం ఏరియా హాస్పిటల్ నందు మిర్యాలగూడ తహసిల్దార్ హరిబాబు రెండవ కూతురు స్నికిత పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఉన్నటువంటి ఇన్ పేషెంట్లకు



అరటి పండ్లు కమలాలు దానిమ్మ పండ్లు పంపిణీ చేయడం జరిగింది అలాగే రెండు యూనిట్ల రక్తాన్ని రక్త దానం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి మిర్యాలగూడ తహసిల్దార్ హరిబాబు దామరచర్ల తహసీల్దార్ జవహర్ లాల్ మాడుగుల పల్లి తహసీల్దార్ సురేష్ కుమార్ ఎంఈఓ బాలాజీ నాయక్ ఆర్ ఐ లు రామకృష్ణ సత్యనారాయణ సతీష్ విచ్చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ అధ్యక్షులు యనగండ్ల లింగయ్య ట్రెజరర్ బి యం నాయుడు లయన్స్ క్లబ్ సీనియర్ నాయకులు పరమేష్ భాస్కర క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ ఏచూరి మురహరి భాగ్యలక్ష్మి దంపతులు లయన్ లీడర్స్ సింగు రాంబాబు గట్టు వెంకటేశ్వర్లు సామ శ్రీనివాస్ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి సూపర్డెంట్ శ్రీనివాస్ సామ్రాట్ మరియు డాక్టర్ల బృందం మరియు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి.. పాయం

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఫిబ్రవరి 19 ,(సాక్ష్యం న్యూస్)
చత్రపతి శివాజీ ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారంఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్ లో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ ఆధ్వర్యంలో హిందూ సామ్రాజ్య వ్యవస్థాపకులు చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా చత్రపతి శివాజీ



చిత్రపటానికి ఆయన పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ భవాని దేవి భక్తుడు, భారతదేశ రక్షకుడు, వీర శివాజీ పరమత సహనం కలిగిన చక్రవర్తి ,దేశ వ్యతిరేకులకు సింహస్వప్నం లాంటి వారని మీ రక్తాన్ని ధార పోయండి మీకు దేశ ద్రోహుల నుంచి విముక్తి కలిగిస్తానని శివాజీ అన్నారని కొనియాడారు. ప్రతి ఒక్కరూ శివాజీ మహారాజ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాని ముందు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు శివ సైదులు , మహిళ మండల అధ్యక్షులు సౌజన్య , మణుగూరు శివాలయం గుడి చైర్మన్ కూచిపూడి బాబు , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# సమన్వయంతో మహా శివరాత్రి మహొత్సవములు విజయవంతం చేయాలి

- **ఆధ్యాత్మిక శోభతో ఘనంగా నిర్వహించాలి.**
- **ఈ నెల 26 నుంచి ఫిబ్రవరి 28 వరకు జాతర నిర్వహణ.**
- **భక్తుల నుంచి ఫిర్యాదు రాకుండా ఏర్పాట్లు చేయాలి**
- **అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు : ఎం సంపత్ రావు**

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 19 (సాక్ష్యం)
అన్ని శాఖల అధికారులు సమన్వయంతో మహా శివరాత్రి మహొత్సవములు విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు ఆదేశించారు.బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహాశివరాత్రి జాతర సందర్భంగా డిఎస్పీ రవీందర్, ఆర్డీఓ వెంకటేష్, రామప్ప శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ఈవో, ఆయా శాఖల అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం.



సంపత్ రావు జాతర సమన్వయ సమావేశం నిర్వహించారు.మహా శివరాత్రి జాతర సందర్భంగా అదనపు బస్సులు, పారిశుధ్యం, పార్కింగ్, రోడ్ల నిర్వహణ, దేవాలయం వద్ద వసతి సౌకర్యం, త్రాగునీటి సరఫరా, హెల్త్ క్యాంప్ ల ఏర్పాటు, ఫైర్ ఇంజన్ సౌకర్యం, హెల్ప్ సెంటర్ ఏర్పాటు సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అంశాల పై సంబంధిత శాఖ అధికారులు సిద్ధం చేసుకున్న ప్రణాళికను వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 26నుంచి 28వ తేదీ వరకు మహా శివరాత్రి మహొత్సవ వేడుకలను వైభవోపేతంగా నిర్వహించాలని ఆదేశించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా జాతర నిర్వహించాల్సి ఉంటుందని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. జాతర కు వచ్చే భక్తుల సంఖ్య దృష్ట్యా పటిష్ట భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని, రామప్పకు వచ్చే అన్ని రోడ్లలో ఉన్న గుంతలను వెంటనే పూడ్చి వేయాలని రోడ్డుకు ఇరు వైపులా పిచ్చి మొక్కలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. భక్తుల కోసం అవసరమైన మేర పందిర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. జాతర సందర్భంగా వచ్చే భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా ఎక్కడికక్కడ చలి వేంద్రాలను, చలువ పందిరిలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ పరిసరాలలో అపరిశుభ్రత కాకుండా పారిశుధ్య సిబ్బంది విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా వైద్య క్యాంపులు ఏర్పాటు చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ముఖ్యమైన ప్రదేశాలలో అన్ని పందిళ్ళ వద్ద మంటలు ఆర్పే ఫైర్ యంత్రాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంబంధిత జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వాడపల్లి మీనాక్షి అగస్తీశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

నల్గొండ పిబ్రవరి 19(సాక్ష్యం న్యూస్):
మహాశివరాత్రి సందర్భంగా దామరచర్ల మండలం వాడపల్లి మీనాక్షి అగస్తీశ్వర స్వామి దేవాలయంలో అవసరమైన అన్ని





ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బుధవారం ఆమె వాడపల్లి మీనాక్షి అగస్తీశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. ప్రసిద్ధ శైవ క్షేత్రాలలో ఒకటైన మీనాక్షి అగస్తేశ్వర స్వామి ఆలయానికి మహాశివరాత్రి సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని, అందువల్ల ఏర్పాటల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆమె ఆదేశించారు. ముఖ్యంగా కృష్ణా నదిలో లోతట్టు ప్రాంతంలో నీరు ఉన్నందున భక్తులకు స్నానం ఆచరించేందుకు ఇబ్బంది అవుతుందని, అందువల్ల షవర్ బాత్ ఏర్పాటు చేయాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. అలాగే తాగునీటి కొరత లేకుండా చూడాల్సిందిగా ఆమె ఆదేశించారు. అంతేకాక ఎప్పటికప్పుడు ఆలయ పరిసరాలు, గ్రామంలో పరిశుభ్రంగా ఉండేలా చూడాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య ను ఆదేశించారు. భక్తులకు అవసరమైన తాగునీటితో పాటు, వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని, పోలీస్ బందోబస్తు, పార్కింగ్ అన్ని సదుపాయాలు కల్పించి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆమె చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థినిలతో ముఖాముఖి మాట్లాడారు. కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో పరిసరాలను, వంటగదిని, తరగతి గదులను, వాష్ రూమ్ మరుగుదొడ్లు పరిశీలించారు. అంతేకాక నూతనంగా నిర్మిస్తున్న అదనపు తరగతి గదులను తనిఖీ చేశారు. నెలలోపు అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అంతేకాక దామరచర్ల మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి పూజిత ఫర్టిలైజర్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఎరువుల





దుకాణంలో యూరియా సరఫరా ఆన్లైన్ వివరాల నమోదు, తదితర వివరాలను తనిఖీ చేసి వ్యవసాయ అధికారితో మాట్లాడారు.
యూరియాకు ఎలాంటి కృత్రిమ కొరత సృష్టించకుండా చూడాలని, ఎప్పటికప్పుడు ఎరువుల దుకాణాలను తనిఖీ చేయాలని ఆమె ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ధరణి రికార్డులను పరిశీలించారు. అంతేకాక రైతు భరోసా కింద నమోదు చేస్తున్న వివరాలను ఆమె పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయ యోగ్యం కానీ సబ్ డివిజనల్ సర్వే నంబర్ల వివరాలను ఆన్లైన్లో పొందుపరచాలని చెప్పారు. రైతు భరోసా, ఎరువుల సరఫరా ప్రత్యేకించి యూరియా సరఫరాకు సంబంధించి మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, తహసిల్దార్ జవహర్లాల్, వాడపల్లి వెంకటేశ్వర స్వామి దేవాలయం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జ్యోతి, అనువంశిక ధర్మకర్త సిద్దయ్య, ఎంపీడీవో, మెడికల్ ఆఫీసర్ తదితరులు ఉన్నారు.

# బీఎస్పీ ఛీఫ్ మాయవతిని చంపాలన్న కాంగ్రెస్ నేత ఉదిత్ రాజ్ ను అరెస్ట్ చేయాలి

### అంబేద్కర్ ను అవమానించిన నీచమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీది..!

### బహుజన రాజ్యాధికారమే బీఎస్పీ అంతిమ లక్ష్యం

### బహుజన నేతలను ఇబ్బందులకు గురి చేస్తే ఊరుకునేది లేదు

### బిఎస్పీ పాలకుర్తి అసెంబ్లీ అధ్యక్షులు ఈదునూరి ప్రసాద్ డిమాండ్

పాలకుర్తి, పిబ్రవరి 19, (సాక్ష్యం ):
బహుజన్ సమాజ్ పార్టీ అధినేత్రి సోదరి కుమారి మాయావతిని చంపేయాలన్న కాంగ్రెస్ నేత ఉదిత్ రాజును తక్షణమే అరెస్టు చేయాలని, భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అడుగడుగున అవమానించిన కాంగ్రెస్ నేడు బహుజన నాయకులను టార్గెట్ చేసిందని బిఎస్పీ పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు ఈదునూరి ప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని లక్ష్మీనారాయణ పురం గ్రామంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నీచ రాజకీయాలను బహుజన సమాజం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. నాడు అంబేద్కర్ పై రాళ్లు వేసిన నీచమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని ఆరోపించారు. బహుజన సమాజాన్ని రాజ్యాధికారం దిశగా బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలను చైతన్యవంతం చేస్తున్న మాయావతిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నప్పటికీ కాంగ్రెస్ నాయకులు



మౌనంగా ఉండటంలో అర్థమేమిటని ప్రశ్నించారు. జై భీమ్ జై మండల్ అనుకుంటూ కాంగ్రెస్ ఆ నినాదాల వెనుక దళితులపై కుట్ర చేస్తుందని మండిపడ్డారు. ఈ సమావేశంలో జిల్లా ఈసీ మెంబర్ బండిపెల్లి యాదగిరి , తూటి భాస్కర్, చిటూరీ ప్రభాకర్ మహారాజ్, రమేష్ ,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యుత్ సమస్య పరిష్కారానికి 1912 టోల్ ఫ్రీ నంబర్

- 24/7 వినియోగదారులకు అందుబాటులో..
- 1912 నంబర్ కుహొవిస్తృతంగా ప్రచారం.
- జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 19(సాక్ష్యం)
విద్యుత్ వినియోగదారులకుహొమరింత మెరుగైన, నాణ్యమైనహొసేవలు అందించడం లో భాగంగా ఎటువంటి విద్యుత్ సమస్యహొతలెత్తినహొ1912 టోల్ ఫ్రీనంబర్ కుహొ సంప్రదించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు.విద్యుత్ సమస్యల పరిష్కారానికిహొ 1912హొ టోల్ ఫ్రీహొ నంబర్, హొ 24/7 వినియోగదారులకు అందుబాటులో ఉండిహొసేవలు అందిస్తారనిహొవ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరాలో తలెత్తే ఇబ్బందులు అనగా : ట్రాన్స్ఫార్మర్ల ఫేయిల్యూర్లు, ఫ్యూజ్ ఆఫ్ కాల్స్ , లోవోల్టేజి , బ్రేక్ డౌన్స్, , ప్రమాదభరింతగా ఉన్న స్థంబాలు , వైర్లు తదితరవి. విద్యుత్ బిల్లులహొ



సమస్యలు అనగా : హొపేరు మార్పు , బిల్లులలోహొతేడాలు, బిల్లులో ఏమైనా హెచ్చుతగ్గులు ఉన్న .విద్యుత్ మీటర్లలో సమస్యలు, అనగా, ఆగిపోయిన మీటర్లు, పోయిన మీటర్లు. విద్యుత్ సర్వీసుల సమస్యలు అనగా, నూతన సర్వీసు మంజూరు సర్వీస్ క్యాన్సలేషన్.హొఅన్ని రకాల విద్యుత్ సేవలో ఉన్నటువంటి సమస్యలు. మొదలగు అన్ని రకాల హొవిద్యుత్హొసమస్యలహొకొరకుహొటోల్ ఫ్రీ నంబర్ 1912 సంప్రదించి సేవలు పొందగలరని కోరారు . ప్రతి ఒక్క వినియోగదారుడు గుర్తుపెట్టుకునేలాహొటోల్ ఫ్రీ నంబర్ 1912 ను విస్తృతంగా ప్రచారం చేపడుతున్నామని చెప్పారు. అలాగేహొరైతులకుహొఅవగాహన కల్పించడం కొరకుహొ ఈ నంబర్ ను ప్రతి ట్రాన్స్ఫార్మర్ల పై ముద్రించామనిహొ తెలిపారు.హొవినియోగదారుల ఫిర్యాదులుహొసత్వర పరిష్కారంహొకావడానికి టోల్ ఫ్రీ నంబర్లు ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. వినియోగదారుల అభిప్రాయం కూడా తీసుకోబడుతుందని అన్నారు.హొ ముఖ్యమయినహొ కార్యాలయాలకి నిరంతర విద్యుత్ సరఫరా కిహొతగిన చర్యలు తీసుకోవాలని విద్యుత్ అదికారులని నిర్దేశించడం జరిగినదని ఆయన తెలిపారు.
ములుగు 9440814942, మల్లంపల్లి 8333923909, వెంకటాపూర్ :9440814859, గోవిందారవపేట: 9440814857, తాడ్వాయి 7901678229, ఏటురానాగరం 9440814867, కన్నాయిగూడెం 7901678232, మంగపేట్ :9440814941, వాజేడు :9440159490, .వెంకటాపూర్ :944081475 మండల్ అధికారుల ఫోన్ నంబర్ లను సంప్రదించగలరు.

# అథ్లెటిక్స్ పోటీల్లో సింగరేణి విజయ పతాకం ఎగురవేయాలి.. జిఎం

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఫిబ్రవరి 19,( సాక్ష్యం న్యూస్ )
కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో సింగరేణి విజయపతాకం ఎగరవేయాలని మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ అన్నారు . బుధవారం భద్రాద్రి స్టేడియంలో నిర్వహించిన ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడుతూ మణుగూరు ఏరియాలో సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో ఈ నెల 22 నుండి 23 వరకు జరుగు కోల్ ఇండియా టోర్నమెంట్ కి సెలెక్ట్ అయిన సింగరేణి ఉద్యోగ క్రీడాకారులకు ఫిబ్రవరి 10 నుండి ఫిబ్రవరి 19 వరకు 10 రోజుల కండిషినల్ కోచింగ్ క్యాంప్ ముగిసింది అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక ధృఢత్వాన్ని కలిగిస్తాయని, క్రీడల్లో అత్యంత ప్రతిభను చూపే




క్రీడాకారులకు రాష్ట్రీయ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎనలేని గుర్తింపును, గౌరవాన్ని తెచ్చిపెడుతాయని తెలిపారు.ఆ స్థాయిలో పేరు తెచ్చుకోవాలంటే సరియైన శిక్షణ, నిరంతర సాధన ఎంతో అవసరం ఉన్నారు. పోటీలలో మనల్ని మనం ఎక్కువగా ఊహించుకోవడం, ఎదుటి జట్టును తక్కువగా అంచన వెయ్యటం కోరి అపజయాన్ని ఆహ్వానించడమే. అవుతుందన్నారు. కావున క్రీడా మెళకువలు ఆకళింపు చేసుకొని సమయస్ఫూర్తితో ఆడితే తప్పక విజయం సిద్ధిస్తుందని తెలిపారు. అనుభవుజ్ఞులైన కోచ్ లు ఉద్యోగ క్రీడాకారులకు అథ్లెటిక్స్ శిక్షణ ఇప్పించడం జరిగిందన్నారు. ఫిబ్రవరి 22 నుండి ఫిబ్రవరి 23 వరకు కార్పొరేట్, కొత్తగూడెంలో నిర్వహించబడునున్న కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో అత్యంత ప్రతిభ కనబర్చి సింగరేణి విజయ పతాకాన్ని ఎగురవేయాలని సూచించారు.అనంతరం డిజిఎం పర్సనల్ ఎస్ రమేష్ మాట్లాడుతూ అనేక రీజినల్ కంపెనీ లెవెల్, కోల్ ఇండియా లెవెల్ పోటీలు విజయవంతంగా నిర్వహించబడి మణుగూరు ఏరియాకు ఎంతో గుర్తింపు దక్కిందన్నారు. క్రీడాకారులకు అన్నీ రకాల సౌకర్యాలు ఏర్పాటు చెయ్యడంతో పాటు చక్కని శిక్షణ కూడా ఇవ్వటం జరిగిందని తెలిపారు. అన్నీ ఏరియాల సింగరేణి ఉద్యోగ క్రీడాకారులు క్రీడల్లో సమిష్టిగా, సమయస్ఫూర్తిగా ఆడి కోల్ ఇండియా అథ్లెటిక్ పోటీలలో విజేతలుగా తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అవినాష్, పుల్లయ్య , వి.కృష్ణం రాజు , జాన్ వెస్లీ, అథ్లెటిక్స్ శిక్షకుడు రమేశ్ , స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ ఆర్ శ్రీనివాస్ , ఇతర ఏరియా ఉద్యోగ క్రీడాకారులు, తదితరులు, పాల్గొన్నారు.

## 22 నుంచి 24 వరకు కడపలో ప్రాజెక్టుల మహాసభలు

### కరపత్రం విడుదల చేసిన ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం

అనంతపురం,ఫిబ్రవరి19(సాక్ష్యం): ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి గ్రామానికి త్రాగునీటి సాధనకై ఫిబ్రవరి 22 నుండి 24 వరకు కడప నగరంలో రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాల ప్రాజెక్టులు మహాసభను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో బుధవారం పుట్లూరు మండల అరకటివేముల గ్రామంలో ప్రాజెక్టుల మహాసభ కరపత్రాలు విడుదల చేయడం జరిగినది. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీటి రామాంజనేయులు మాట్లాడుతూ, కరువు వలసలు ఆత్మహత్యలకు నిలయంగా మారిన రాయలసీమ శాశ్వతవిముక్తికి పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు పంట కాలువలకు పూర్తిగా నిధులు నీటి వివాదాలకు శాశ్వత పరిష్కారం, నికర జలాలు కేటాయించి ప్రతి గ్రామ పట్టణానికి త్రాగునీరు ప్రతి ఎకరాకు సాగునీరు, సాధించాలన్న లక్ష్యంతో మరో మారు ఉద్యమానికి సన్నద్ధం చేసేందుకు కడపలో జరుగు రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం, ప్రాజెక్టుల మహా సభను జయప్రదం చేయాలని కరువు సీమకు కృష్ణ జలాలే ఏకైక శరణ్యమని గతంలోనే రైతు సంఘాలు కమ్యూనిస్టు పార్టీలు పోరాటాలు చేశాయని ఆ పోరాటాల ఫలితంగా హంద్రీనీవా, గాలేరు, నగరి, ప్రాజెక్టులను తీసుకొని వచ్చారని కానీ నేటికీ ఈ ప్రాజెక్టులను పూర్తి చేయకుండా కాలయాపన చేస్తున్నారని, రాష్ట్రంలో రాయలసీమ పేరు చెప్పి అన్ని ప్రాజెక్టుల ను పూర్తి చేస్తున్నామన్నారు గాని రాయలసీమలో ఉండే ఎండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయలేదన్నారు. వరుస కరువుతో ఇబ్బందులు పడుతూ వేసిన పంటలు పండక అప్పులు ఊబిలో కూరుకుపోయి రైతులు ఆత్మహత్యలు, ఆకలి చావుల, వలసలకు అనంతపురం జిల్లా నిలయమైనదన్నారు..

## హైకోర్టు బెంచ్ ఏర్పాటులో తుది నిర్ణయం మాదే

### ప్రభుత్వ ప్రతిపాదనకు వ్యతిరేకంగా పిటిషన్ దాఖలు
### విచారణను మూడు నెలలకు వాయిదా వేసిన హైకోర్టు

అమరావతి,ఫిబ్రవరి19(సాక్ష్యం): కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది .. హైకోర్టు బెంచ్ ఏర్పాటు విషయంలో ప్రభుత్వ ప్రతిపాదన సవాలు చేస్తూ దాఖలైన పిల్ పై హైకోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.. లా సెక్రటరీ హైకోర్టుకి పంపిన లేఖ నిబంధనలకు విరుద్ధమని పిటిషనర్ న్యాయవాది యోగేష్ అన్నారు. అయితే, బెంచ్ ఏర్పాటుపై తమదే తుది నిర్ణయమని న్యాయస్థానం పేర్కొంది.. ఆ లేఖ తమపై ప్రభావం చూపదన్న న్యాయస్థానం.. స్వతంత్రంగా మేం నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది.. వేర్వేరు రాష్ట్రాల నుంచి బెంచ్ ల ఏర్పాటు మీద వివరాలు తెప్పించుకున్నట్టు వ్యాఖ్యానించింది.. ఏపీలో బెంచ్ ఏర్పాటు అవసరం ఉందా లేదా అనే ఇతర అంశాల డేటాను తెప్పించుకుంటున్నామని న్యాయస్థానం చెప్పింది.. అసలు బెంచ్ ఏర్పాటుపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు కదా..? అప్పుడే ఎందుకు పిల్ దాఖలు చేశారని ఈ సందర్భంగా న్యాయమూర్తి ప్రశ్నించారు.. అసలు లేఖ ఇవ్వటమే న్యాయ వ్యవస్థలో జోక్యం చేసుకున్నట్టని.. అది నిబంధనలకు విరుద్ధమని పిటిషనర్ చెప్పారు. లేఖ సారాంశం బెంచ్ అవసరం ఇప్పటికే ఉందని, బెంచ్ ఏర్పాటుకి తీసుకున్నట్టు, బెంచ్ని కర్నూల్ లో ఏర్పాటు చేస్తున్నట్టు ఉందని.. ఇదంతా న్యాయ వ్యవస్థలో జోక్యం చేసుకున్నట్టే అని పిటిషనర్ పేర్కొన్నారు.. కాబట్టి బెంచ్ ఏర్పాటు ప్రతిపాదన పై స్టే ఇవ్వాలని కోరారు.. అయితే, మేం నిర్ణయం తీసుకున్న తర్వాత పిల్ అవసరం ఉండవచ్చు.. ఉండక పోవచ్చు.. కాబట్టి విత్ డ్రా చేసుకోవాలని పిటిషనర్కు సూచించింది హైకోర్టు.. కానీ, మళ్లీ పిల్ ÷ల్ చేయటానికి కొత్త అంశాలు లేవని ఈ పిల్ ను పెండింగ్ లో పెట్టాలని పిటిషనర్ కోరగా.. 3 నెలలకి వాయిదా హైకోర్టు వేసింది..

## వంశీ పోలీస్ కస్టడీపై విచారణ నేటికి వాయిదా

విజయవాడ,ఫిబ్రవరి19(సాక్ష్యం): టిడిపి కార్యాలయంలో పనిచేసిన సత్యవర్ధన్ను కిడ్నాప్ చేసి దాడి చేసిన కేసులో గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసిపి నేత వల్లభనేని వంశీని 10 రోజుల కస్టడీకి ఇవ్వాలని కోరుతూ పోలీసులు దాఖలు చేసిన పిటిషన్పై బుధవారం విచారణ జరిగింది. నిందితుల నుంచి కేసుకు సంబంధించి మరిన్ని వివరాలు రాబట్టాలని, దీని కోసం వంశీతో పాటు మరో ఇద్దరు నిందితులను కస్టడీకి తీసుకోవాల్సి ఉందని పిటిషన్లో పేర్కొన్నారు. పిటిషన్పై ఇరువైపులా వాదనలు విన్న న్యాయమూర్తి తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేశారు. మరో వైపు.. జైల్లో ప్రత్యేక వసతులు కల్పించాలని వంశీ దాఖలుచేసిన పిటిషన్పై ఎస్సీ, ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో విచారణ జరిగింది. జైల్లో వంశీకి అందిస్తున్న వసతులు ఏంటో తెలపాలని జైలు సూపరింటెండెంట్కు న్యాయమూర్తి నోటీసులు ఇచ్చారు. జైలు అధికారులు ఇచ్చిన వివరణ ఆధారంగా వసతుల కల్పనపై కోర్టు గురువారం నిర్ణయం తీసుకోనుంది. వంశీ తరఫున మాజీ ఏఏజీ పొన్నవోలు సుధాకర్రెడ్డి వాదనలు వినిపించారు. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో వంశీ ప్రస్తుతం విజయవాడ జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.

## ఎన్నికల కోడ్ నిబంధనలు బేఖాతర్

### అధికారుల ఆదేశాలను ధిక్కరించిన జగన్
### గుంటూరు యార్డుకు భారీ కాన్వాయ్తో రాక

గుంటూరు,ఫిబ్రవరి19(సాక్ష్యం): వైఎస్సార్సీపీ అధ్యక్షుడు బుధవారం గుంటూరు పర్యటనలో భాగంగా మిర్చి యార్డ్ కు వెళ్లి రైతులను పరామర్శించారు. ఎన్నికల కోడ్ కారణంగా రాజకీయ సమావేశాలు, సభలకు అనుమతి లేదని, జగన్ గుంటూరు పర్యటనకు రావద్దని, ఈసీ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినా వాటిని జగన్ భేఖాతరు చేశారు. జగన్ రాక నేపథ్యంలో వైఎస్సార్సీపీ నేతలు, కార్యకర్తలు జై జగన్ అంటూ వీరంగం సృష్టించారు.రైతులను పరామర్శించి.. వారితో మాట్లాడిన అనంతరం ప్రతిపక్ష నేతకు ప్రోటోకాల్ ఇవ్వటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆరోపించారు. ఎన్నికల కోడ్ అంటూ కనీసం పోలీస్ అధికారులు లేకుండా చేశారని అన్నారు. రాష్ట్రంలో ఏ పంటకు కనీసం మద్దతు ధర లేదని, మిర్చి రైతుల పరిస్థితి అధ్వానంగా ఉందన్నారు. తమ ప్రభుత్వంలో అత్యధిక మద్దతు ధర ఇచ్చి రైతుల్ని ఆదుకున్నామని చెప్పారు. ఇప్పుడు రైతు సమస్యలపై మాట్లాడటానికి వస్తుంటే అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్లీ 'తప్పకుండా మా ప్రభుత్వం వస్తుంది.... ఆరోజు చంద్రబాబుకి కనీసం సెక్యూరిటీ లేకుండా చేయగలం.. సచివాలయానికి మిర్చి యార్డ్కు ఎంత దూరం ఉంది... రైతుల కష్టాలు కనీసం నీకు పట్టడం లేదు' అని జగన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. కృష్ణా, గుంటూరు జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉందని రాజకీయ నేతలు ఎలాంటి సభలు, సమావేశాలు నిర్వహించరాదని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో జగన్ గుంటూరు పర్యటన కోసం మంగళవారం ఈసీకి అనుమతి కోరారు. అందుకు ఈసీ నిరాకరించింది. ఎన్నికల కోడ్ అమలులో ఉందని పర్యటించవద్దని ఆదేశించింది. ఈసీ ఆదేశాలను జగన్ ఉల్లంఘించి.. బుధవారం గుంటూరులో పర్యటించారు. యార్డ్లోకి వస్తే కేసులు నమోదవుతాయని గుంటూరు జిల్లా కలెక్టర్ హెచ్చరించినా వాటిని జగన్, వైఎస్సార్సీపీ నేతలు పట్టించుకోలేదు. అధికారుల ఆదేశాలు లెక్కచేయకుండా జగన్ గుంటూరు మిర్చి యార్డ్కు వెళ్లారు. ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో మిర్చి యార్డులో రాజకీయ ఫోటోలు, ఫ్లెక్సీలు, సమావేశాలు నిర్వహించడం నిషేధం అంటూ అధికారులు మైకులో ప్రచారం చేశారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామంటూ ఎన్నౌన్ మెంట్ చేశారు. అయితే జగన్ పర్యటన జరిపేందుకు పార్టీ నేతలు ఏర్పాట్లు చేశారు. ఎలాగైనా జగన్ గుంటూరు పర్యటనకు వస్తారని ఆ పార్టీ నేతలు స్పష్టం చేశారు.

# మానవసేవే మాధవసేవ అన్నది మన హైందవర ధర్మం

**ప్రపంచం యావత్తూ భారత్ వైపు అందుకే చూస్తోంది**

**పూజలు, పండగలు, ఆలయాలు మన సంస్కృతిలో భాగం**

**తిరుపతి దేవాలయాల ఎక్స్పోలో మంత్రి లోకేశ్ వెల్లడి**

**తిరుమలలో దర్శన ఇబ్బందులు తొలగించేలా చర్యలకు హామీ**

తిరుపతి,ఫిబ్రవరి19(సాక్ష్యం): హిందూ ధర్మం సనాతన ధర్మం.. మానవ సేవే మాధవ సేవ అన్నదే హిందూ ధర్మం సారమని మంత్రి నారా లోకేశ్ అన్నారు. సాటి మనుషులకు, సమాజానికి సేవ చేస్తే, ఆ దేవుడికి సేవ చేసినట్టేనని హిందూ ధర్మం చెబుతోందన్నారు. తిరుపతిలో జరిగిన అంతర్జాతీయ దేవాలయాల కన్వెన్షన్,ఎక్స్పో ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి లోకేష్.. మన దేశ సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో గొప్పవని అన్నారు. ఇప్పుడు ప్రపంచం మొత్తం మన వైపు చూస్తుందన్నారు.. మన సంస్కృతిలో ఆలయాలు, పండుగలు, పూజలు అనేది కీలకమైన భాగం అని వెల్లడించారు.. ఎంత టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వచ్చినా మానవ సమాజాన్ని నడిపించేది ఆ



దేవదేవుడేనని అన్నారు. ఇస్రో శాస్త్రవేత్తలు సైతం.. వారి ప్రయోగం సక్సెస్ కావాలని చెంగాలమ్మ ఆలయంలోనో.. తిరుమల శ్రీవారి ఆలయంలోనో ముందు రోజు పూజలు చేస్తారు. నమ్మకం మాత్రమే గాక ఇదొక నిజం. అందుకే ప్రజల్లో భక్తి భావాన్ని పెంచేందుకు ప్రభుత్వాలు, దేవాలయ వ్యవస్థలు, సంస్థలు కృషి చేయాలి.. దీని ద్వారా సమాజంలో మంచిని పెంచవచ్చన్నారు. పిల్లలకు గంటలకు గంటలు ఫోన్లు, ట్యాబ్ లు ఇచ్చే పద్ధతికి స్వస్తి చెప్పాలని సూచించారు నారా లోకేష్.. ఆ సమయంలో మన పురాణాలు, మన దేవుళ్లు, మన పండుగలు, ఆచారాల గురించి చెప్పే పుస్తకాలు ఇవ్వాలని.. సూపర్ మ్యాన్, స్పైడర్ మ్యాన్ ల కంటే



మన హనుమాన్ శక్తి వంతుడు అని చెప్పాలన్నారు. హారీపోర్టర్ కథల కంటే మన పురాణాల్లో ఉన్న కథలు ఇంకా బాగుంటాయని వివరించాలి. ఎవెంజర్స్ ఎండ్ గేం, క్యాప్టెన్ అమెరికా, అవతార్ సినిమాల కంటే.. మన శ్రీకృష్ణుడి లీలలు, మన శ్రీ రాముడి గొప్పతనం గురించి చెప్పాలి. అందరం కలిసి సంస్కృతిని కాపాడుకోవాలన్నారు.. వాట్సాప్ ద్వారా ఆలయాల సేవలు, డ్రోన్ నిఘా వంటి సాంకేతిక ఆధారిత కార్యక్రమాలతో మన ఆధ్యాత్మిక సంప్రదాయాలను కాపాడుతూ.. ఆలయాల పాలనా వ్యవస్థను ఆధునీకరించడంలో ఏపీ ప్రభుత్వం ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. శ్రీవారి దర్శనానికి భక్తులు బారులు తీరకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేశ్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ ఎక్స్పోలో భాగంగా నిపుణుల మధ్య ఆలయాలపై చర్చలు, వర్క్షాపులు నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. తిరుమలలో టికెట్ బుకింగ్, ఆలయ సర్వీసులు మరింత సరళతరం చేస్తామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆన్లైన్ సేవలు అందుబాటులోకి వచ్చాయని, భక్తులను ఆలయాలకు మరింత చేరువ చేసే దిశగా చర్యలు చేపడతామన్నారు. డ్రోన్లు, ఏఐ వినియోగంతో భక్తుల రద్దీ నియంత్రణకు చర్యలు తీసుకుంటామన్నారు. తిరుపతి ఘటన దృష్ట్యా భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సీఎం ఆదేశించారని తెలిపారు.

# అబద్ధాలతో జగన్ రాజకీయ డ్రామాలు

**పచ్చి అబద్ధాలతో రైతులను తప్పదోవ పట్టించే యత్నాలు**

**మిర్చియార్డు వద్ద తప్పదోవ పట్టించేలా ప్రసంగాలు**

**జగన్ మానసిక స్థితిపై అనుమానాలు ఉన్నాయి**

**ఓటమి భారంతో స్పృహ లేకుండా మాట్లాడితే ఎలా**

**జగన్ తీరుపై ఘాటు విమర్శలు చేసిన మంత్రి అచ్చన్నాయుడు**

అమరావతి,ఫిబ్రవరి19(సాక్ష్యం): జగన్ మాటలు వింటుంటే ఆయన మానసిక స్థితి బాగాలేదనిపిస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. జగన్ పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. జగన్ మిర్చియార్డు వద్ద పచ్చి అబద్దాలు చెప్పారు. ఎవరైనా నవ్వుకుంటున్నారన్న స్పృహ కూడా లేదు. గుంటూరు మిర్చియార్డు ఇప్పుడు కొత్తగా రాలేదు.. గతంలోనూ ఉంది. జగన్ సొంత మీడియాలో అబద్దాలు ప్రచారం చేయిస్తున్నారని మండిపడ్డారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని.. ఓడిపోతే అందుకు కారణాలు సమీక్షించుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. 150 సీట్లతో అధికారంలోకి వచ్చిన వ్యక్తి.. ఐదేళ్లు ప్యాలెస్లకే పరిమితం అయ్యారని విమర్శించారు. ప్రతిపక్షాలు, మీడియా ఎంత ఘోషించినా ఐదేళ్లూ ప్యాలెస్లు వీడలేదన్నారు. ఇలాంటి వ్యక్తి రాజకీయాల్లో ఉండొద్దనే ఈ ఎన్నికల్లో ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించారన్నారు. అధికారంలో ఉన్నా..విపక్షంలో ఉన్నా.. నిరంతరం ప్రజల



కోసం పనిచేసేవాడే నిజమైన నాయకుడని చెప్పారు. రాష్ట్రంలో 11 జిల్లాల్లో మిర్చి పంట పండుతోంది. ధర రూ.13వేలకు పడిపోయిందని జగన్ అంటున్నారు. గత పదేళ్లలో మిర్చి ధరలు పరిశీలిస్తే.. అత్యధికంగా రూ.13వేలు ధర ఉంది. రెండేళ్లు మాత్రమే మిర్చి రైతులకు రూ.20వేలు ధర పలికింది. మిర్చి రైతులకు ఇబ్బందులున్న మాట వాస్తవం.. సాగు ఖర్చులు పెరిగాయి. పని లేకపోవడంతోనే జగన్ అనవసర విమర్శలు చేస్తున్నారు. ఐదేళ్లూ నాటకాలాడి ఇప్పుడేమో ప్రేమ ఒలకబోస్తున్నారు. జగన్ పాలనలో వ్యవసాయశాఖను పట్టించుకున్న పాపానపోలేదని విమర్శించారు. ఆదాయం తెచ్చే శాఖలకు జగన్ తాళం వేసి బిగించారు. ఇప్పుడు ఆయన వాటి గురించి మాట్లాడుతున్నారు. ఐదేళ్ల పాలనలో జగన్ రైతుల కోసం ఒక్క మంచి పని చూడా చేయలేదు. సెంటు భూమికి కూడా భూపరీక్షలు చేయించలేదు. వ్యవసాయశాఖను అటకపై పెట్టారు. వ్యవసాయ యాంత్రీకరణ కోసం ఒక్క పైసా ఖర్చు చేయలేదు. తాను పుట్టిన రాయలసీమ లోనూ డ్రిప్, స్పిం÷-రక్లర్లు ఇవ్వలేదు. జగన్ రైతులకు పెట్టిన రూ.1600 కోట్ల బకాయిలను మేం వచ్చాక చెల్లించాం. టమాటా ధర తగ్గితే మార్కెటింగ్ శాఖ ద్వారా కొనుగోలు చేశాం. ఈ 8 నెలల్లో ఎరువులు బఫర్ స్టాక్ పెట్టాం. ప్రకృతి విపత్తుల సమయంలో జగన్ ఏనాడూ పైసా ఇవ్వలేదు. మేం వెంటనే పరిహారం చెల్లించాం. రైతులకు మేలు చేయాలనేదే కూటమి ప్రభుత్వం ఆలోచన' అని అచ్చెన్నాయుడు అన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా విజయగౌరిని గెలిపించడి

### ప్రజల పక్షాన గొంతుకగా ఉండి పోరాడుతారు
### పిడిఎఫ్ మాజీ ఎమ్మెల్సీ వితపు బాలసుబ్రమణ్యం వినతి

విశాఖపట్టణం,ఫిబ్రవరి19(సాక్ష్యం): ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ప్రజాపక్షంగా ఉండే అభ్యర్థిని ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిపించాలని పిడిఎఫ్ మాజీ ఎమ్మెల్సీ వితపు బాలసుబ్రమణ్యం విజ్ఞప్తి చేశారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పదవికి పోటీ చేస్తున్న పిడిఎఫ్ బలపరిచిన కోరెడ్ల విజయ గౌరి ప్రజాపక్షంగా ఉంటారని ఆయన చెప్పారు. బుధవారం అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ? 2007లో శాసనమండలి పునరుద్ధరించిన తర్వాత గెలుపొందిన ఎమ్మెల్సీలు ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్) గా ఏర్పడి ఉపాధ్యాయులు, అధ్యాపకులు, లెక్చరర్ల సమస్యలు, వారి ఉద్యోగ భద్రతపై ఎంతగానో కృషి చేశారన్నారు. పిడిఎఫ్ తరపున పోటీ చేసే ఏ ఒక్క అభ్యర్థి కూడా ఎన్నికల్లో డబ్బు ఖర్చు చేయబోరని, విరాళాలు వసూలు చేయరన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు రాజకీయాలతో ఎటువంటి సంబంధం లేదన్నారు. పిడిఎఫ్ తరఫున గెలుపొందే అభ్యర్థి భిన్నమైన వాణిని మండలిలో వినిపిస్తారని, ఇది తమ విధానం అన్నారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీగా పనిచేసిన తాను, అలాగే మిగిలిన పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఇదే విధానాన్ని అమలు చేసి నిరూపించడం జరిగిందన్నారు. ఎన్నికలలో విలువలను ప్రచారం చేస్తామన్నారు. ప్రస్తుతం పిడిఎఫ్ తరుపున పోటీ చేస్తున్న విజయ గౌరి 30 సంవత్సరాల పాటు ఉద్యమాలలో ఉన్నారని, ఆమె కుటుంబం కూడా ఉద్యమాలతో ముడిపడి పనిచేస్తున్నారని తెలిపారు. మొదటిసారిగా ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ పదవికి పిడిఎఫ్ తరపున మహిళా అభ్యర్థిని పోటీలో నిలపడం జరిగిందన్నారు. గత ఆరున్నర సంవత్సరాలుగా ప్రభుత్వాలు అనుసరించిన విధానాలు కారణంగా ఆరు లక్షల 50 వేల మంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలకు దూరం అయ్యారని చెప్పారు. 32 వేల ప్రాథమిక పాఠశాలలో మూతపడ్డాయన్నారు. ఇందువల్ల 12 వేల టీచర్ పోస్టులు రద్దు కాబడ్డాయని, ఇప్పటి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల కారణంగా మరికొన్ని ప్రాథమిక పాఠశాలలో మూతపడే పరిస్థితి ఉందని, 24 వేల టీచర్ పోస్టులు రద్దు అయ్యే వీలుందన్నారు. ఇష్టం వచ్చిన విధంగా పాఠశాలల విలీనం సరికాదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా, ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులు, లెక్చరర్లు 1,24,000 మంది ప్రైవేటు టీచర్ల సమస్యలు దారుణంగా ఉన్నాయన్నారు. వీరికి పిఎఫ్, ఇన్సూరెన్స్, హెల్త్ కార్డులు వంటి సౌకర్యాలు లేవన్నారు. వీరిని కనీసం ఉద్యోగులుగా ప్రభుత్వం గుర్తించడం లేదన్నారు. గతంలో తాను ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు 2018లో ప్రైవేటు టీచర్ల సమస్యలపై తీవ్ర స్థాయిలో పోరాటం చేయడం జరిగిందన్నారు. వీరికి సంక్షేమ బోర్డు, వేతన బోర్డు, ప్రత్యేక పెన్షన్, హెల్త్ కార్డులు ఇవ్వాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీలు పోరాటం చేయడం జరిగింది అన్నారు. వీటిలో కొన్ని అమలు చేసేందుకు ఇస్తామని అంగీకరించిన ప్రభుత్వం ఇంతవరకు ఇవ్వలేదు అన్నారు. ఇటువంటి సమస్యలను పరిశీలించి, పరిష్కారం కోసం కృషి చేసే పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి విజయ గౌరీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ÷డిఎఫ్ మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ? ప్రస్తుతం పోటీ చేస్తున్న కోరెడ్ల విజయ గౌరి, జిల్లా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డులు పొందారని చెప్పారు. ఉపాధ్యాయుల సమస్యల పైన, ప్రజా సమస్యల పైన ధర్నాలు, పికెటింగులు వంటి కార్యక్రమాల్లో పాల్గొని అరెస్టు అయిన సందర్భాలు ఉన్నాయన్నారు. మరో ఆరు సంవత్సరాల పాటు ఉపాధ్యాయురాలిగా కొనసాగే అవకాశం ఉన్నప్పటికీ, ఉపాధ్యాయ రంగానికి ప్రజలకు నిస్వార్ధంగా సేవలు అందుకోవాలని ఉద్దేశంతో ఆమె తన ఉద్యోగానికి రాజీనామా చేసి పోటీలో ఉన్నారని చెప్పారు. ఆమెకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు మురళీధర్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేల శిక్షణాతరగతులు వాయిదా

అమరావతి,ఫిబ్రవరి19(సాక్ష్యం): ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో ఎమ్మెల్యేల శిక్షణ తరగతుల కార్యక్రమం వాయిదా పడింది. దీంతో ఈ కార్యక్రమాన్ని ఎప్పుడు నిర్వహించేది తర్వాత తెలియజేస్తామని ప్రభుత్వం వెల్లడించింది. ఏపీ బడ్జెట్ సమావేశాలు.. ఫిబ్రవరి 24వ తేదీ నుంచి ప్రారంభంకానున్నాయి. ఆ క్రమంలో రెండు రోజుల ముందు అంటే.. ఫిబ్రవరి 22, 23 తేదీల్లో ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు నిర్వహించాలని అసెంబ్లీ స్పీకర్ సీహెచ్ అయ్యన్నపాత్రుడు నిర్ణయించారు. కానీ ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా ఈ కార్యక్రమాన్ని వాయిదా వేశారు. మరోవైపు ఈ ఎమ్మెల్యేల శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలంటూ లోకసభ స్పీకర్ ఓం బిర్లాను స్పీకర్ అయ్యన్నపాత్రుడి తో పాటు డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు స్వయంగా కలిసి ఆహ్వానించారు. అలాగే మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడును సైతం వారు ఆహ్వానించారు. అయితే ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా ఈ కార్యక్రమం వాయిదా పడింది.ఇక అసెంబ్లీ బ్జడెట్ సమావేశాలు ఫిబ్రవరి 24వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో భాగంగా మార్చి 3వ తేదీన రాష్ట్ర బడ్జెట్ను.. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్నారు. తెలుగు రాష్ట్రాల్లో మొత్తం ఆరు ఎమ్మెల్సీ పదవులకు ఎన్నికలు జరగనున్నాయి. ఇవి ఫిబ్రవరి 27న ఎన్నిక జరగనుంది. వీటి ఫలితాలు మార్చి 3వ తేదీన వెలువడనున్నాయి.

# మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయం పునరుద్ధరణ

### లాంఛనంగా ప్రారంభించిన ప్రత్యేక కార్యదర్శి సిసోడియా

మదనపల్లె,ఫిబ్రవరి19(సాక్ష్యం): మదనపల్లిలో పునరుద్ధరించిన సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి ఆర్పి సిసోడియా బుధవారం ప్రారంభించారు. సిసోడియాకు కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా సిసోడియా మీడియాతో మాట్లాడుతూ గత సంవత్సరం జూలైలో అగ్ని ప్రమాదం సంభవించి సబ్ కలెక్టర్ కార్యాలయం దగ్ధమైన సంఘటన అందరికీ తెలిసిందేనన్నారు. సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ చొరవ తీసుకుని తిరిగి కార్యాల యాన్ని పునరుద్ధరించడంతో మళ్లీ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అగ్ని ప్రమాదంలో దాదాపు 2,400 దస్త్రాలు దగ్ధం కాగా తిరిగి వాటిని పూర్తి స్థాయిలో సేకరించిన్లు తెలిపారు. ప్రమాదంపై పూర్తిస్థాయిలో లోతుగా దర్యాప్తు జరుగుతోందని పేర్కొన్నారు. ఈ కేసులో ఇప్పటికే ఇద్దరు ఆర్డిఒలు, కొంత మంది సిబ్బందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. అగ్ని ప్రమాదం జరిగిన తర్వాత తాను మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించిన సమ యంలో ప్రజల వద్ద నుంచి 484 అర్జీలను స్వయంగా తీసుకున్నానని, వాటిల్లో దాదాపు 80 శాతం పూర్తయ్యాయని మిగతా అర్జీలను త్వరలోనే పరిష్కరిస్తామని చెప్పారు. డిప్యూటీ తహశీల్దార్ల కొరత, తహశీల్దార్ల నియామకం పై మాట్లా డుతూ డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా డిప్యూటీ తహశీల్దార్లను త్వరలోనే నియమిం చడం జరుగుతుందని చెప్పారు. ప్రమోషన్ల విషయంపై, హైకోర్టులో కేసు జరుగుతోందని, త్వరలోనే కేసు పరిష్కారమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన అర్జీదారుల నుంచి పలు అర్జీలను స్వీకరించారు. అనంతరం కలెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ కలెక్టర్ కార్యాలయాన్ని పునరుద్ధరించి మళ్లీ ప్రారంభించడానికి వచ్చిన సిసోడియాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని తిరిగి ప్రారంభించుకోవడం శుభ పరిణామమన్నారు. కార్యక్రమంలో మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, వివిధ మండలాల తహశీల్దార్లు పాల్గొన్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయానికి ఐఎస్ఒ సర్టిఫికెట్ : మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయం ఐఎస్ఒ 9001:2015 సర్టిఫికెట్ను అందుకుంది. రెవెన్యూ, సాధారణ పరిపాలన, విపత్తు నిర్వహణ తదితర పాలనా విషయాలకు సంబంధించి, ఐఎస్ఒ ప్రమాణాలను అనుసరిస్తూ, నాణ్యతతో కూడిన సేవలను ప్రజలకు అందించడాన్ని హైదరాబాదుకు చెందిన గ్లోబల్ మేనేజ్మెంట్ సర్టిఫికెట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ గుర్తిస్తూ మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయానికి 17న,



ఐఎస్ఒసర్టిఫికెట్ను అందించింది. బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని ప్రారంభించడానికి మదనపల్లికు విచ్చేసిన ఆర్పి సిసోడియాకు కలెక్టర్ శ్రీధర్ చామకూరి, మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం అందుకున్న ప్రతిష్టాత్మక ఐఎస్ఒ ఫోటో ఫ్రేమ్ను అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్లను ఆర్పి సిసోడియా, ప్రత్యేకంగా అభినందించారు.

## నాటు సారాపై యుద్ధానికి 'నవోదయం

### 2.0' కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి కొల్లు రవీంద్ర

ఒంగోలు,ఫిబ్రవరి19(సాక్ష్యం): నాటు సారాపై యుద్ధం చేయడానికి 'నవోదయం 2.0' కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.నాటుసారా తయారీ, వినియోగాన్ని నిర్మూలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన నవోదయం - 2.0 కార్యక్రమాన్ని ఒంగోలు పోలీస్ పరేడ్ గ్రౌండ్లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి తో కలిసి ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. 2016లో నవోదయం కార్యక్రమంతో దాదాపు 10 జిల్లాల్లో నాటు సారాను



నిర్మూలించామన్నారు. తరువాత వచ్చిన ప్రభుత్వం నవోదయాన్ని పట్టించుకోలేదని తెలిపారు. గంజాయి, డ్రగ్స్, నాటుసారా విషయంలో యువత అప్రమత్తంగా ఉండాలని, గంజాయి, డ్రగ్స్ ఎక్కడ కనిపించినా, ఎక్కడ అమ్మకాలు జరుగుతున్నా టోల్ ఫ్రీ నెంబర్ 14405, 1972కు సమాచారం అందించాలని కోరారు. మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి మాట్లాడుతూ.. యువత నిర్వీర్యం కాకూడదనే ఆలోచనతోనే ప్రభుత్వం ఇన్ని చర్యలు చేపట్టిందని, ఎక్సైజ్ అధికారులు ఇదే స్ఫూర్తితో క్షేత్రస్థాయిలో పనిచేయాలని కోరారు. ముందుగా నాటు సారా, డ్రగ్స్, గంజాయి వినియోగించడం వలన కలిగే దుష్ప్రభావాలను తెలియజేస్తూ సమాజంలో చైతన్యం నింపేలా రూపొందించిన ప్రత్యేక గీతాన్ని మంత్రులు విడుదల చేశారు.

# మూడో టైటిల్‌పై రోహిత్ సేన గురి!

### ఛాంపియన్స్ ట్రోఫీనైనా ముద్దాడాలని ఉవ్విళ్లూరుతోన్న ఇండియా

ఛాంపియన్స్ ట్రోఫీకి రంగం సిద్ధమైంది. టైటిల్ ఫేవరెట్‌గా టీమ్‌ఇండియా బరిలోకి దిగుతోంది. రోహిత్ శర్మ నేతృత్వంలోని



భారత్ జట్టు అన్ని విభాగాల్లో పటిష్ఠంగా కనిపిస్తోంది. 2023లో వన్డే వరల్డ్‌కప్ చేజార్చుకున్న టీమ్‌ఇండియా, ఈసారి ఛాంపియన్స్ ట్రోఫీనైనా ముద్దాడాలని ఉవ్విళ్లూరుతోంది. గురువారం బంగ్లాదేశ్‌తో భారత్ తొలి మ్యాచ్ ఆడనుంది. ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో భారత్ రెండుసార్లు విజేతగా నిలిచింది. 2002లో తొలిసారి సౌరభ్ గంగూలీ నాయకత్వంలో శ్రీలంకతో సంయుక్తంగా నెగ్గగా, 2013లో ధోనీ కెప్టెన్సీలో టైటిల్ దక్కించుకుంది ఈ టోర్నీలో 7ఎడిషన్లలో కలిపి భారత్ 29 మ్యాచ్‌లు ఆడింది. అందులో 18 విజయాలు ఉండగా, 8 మ్యాచ్‌ల్లో ఓడింది. మరో మూడింట్లో ఫలితం రాలేదు. ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ అత్యధిక స్కోరు 331-7 (50 ఓవర్లు). 2013 ఎడిషన్‌లో సౌతాఫ్రికాపై టీమ్‌ఇండియా ఈ స్కోర్ సాధించింది. ఇదే భారత్ హైయ్యెస్ట్ స్కోర్. టీమ్‌ఇండియా అత్యల్ప స్కోరు 158-10 (30.3 ఓవర్లు). 2017 ఎడిషన్ ఫైనల్‌లో పాకిస్థాన్‌పై భారత్ అత్యల్ప స్కోర్ నమోదు చేసింది. 2017లో పాకిస్థాన్ (గ్రూప్ స్టేజ్)పై భారత్ 158 పరుగుల తేడాతో నెగ్గింది. పరుగుల పరంగా ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్‌కు ఇదే అతి పెద్ద విజయం అదే 2017 ఎడిషన్‌లో బంగ్లాదేశ్‌పై టీమ్‌ఇండియా 9 వికెట్ల తేడాతో నెగ్గింది. వికెట్ల పరంగా ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్‌కు ఇదే అతి పెద్ద విజయంఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ తరఫున అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ గా శిఖర్ ధావన్ టాప్‌లో ఉన్నాడు. ధావన్ 10 మ్యాచ్‌ల్లో 701 పరుగులు చేశాడుఅత్యధిక వ్యక్తిగత పరుగుల రికార్డు మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ పేరిట ఉంది. 2000లో గంగూలీ సౌతాఫ్రికాపై 141లి పరుగులు బాదాడు. ఎక్కువ సిక్స్‌లు బాదింది కూడా గంగూలీనే. అతడు 17 సిక్స్‌లతో టాప్‌లో ఉన్నాడుఈ టోర్నీలో భారత్ తరఫున అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్‌గా రవీంద్ర జడేజా టాప్‌లో కొనసాగుతున్నాడు. జడ్డూ ఇప్పటివరకు 16 వికెట్లు నేలకూల్చాడుఛాంపియన్స్ ట్రోఫీలో అత్యధిక సెంచరీలు బాదిన ప్లేయర్లుగా ధావన్, గంగూలీ ఉన్నారు. ఈ ఇద్దరూ చెరో 3 సెంచరీలు బాదారుకెప్టెన్‌గా ఎక్కువ మ్యాచ్‌లు నెగ్గిన రికార్డ్ కూడా గంగూలీ పేరిటే ఉంది. గంగూలీ 11మ్యాచ్‌ల్లో టీమ్‌ఇండియాకు సారథ్యం వహించగా, 7సార్లు విజయం సాధించాడుఇక ఈసారి మూడో టైటిల్ వేటలో రోహిత్ సేన బరిలో దిగనుంది. గ్రూప్ స్టేజ్‌లో బంగ్లాదేశ్, పాకిస్థాన్ (ఫిబ్రవరి 23), న్యూజిలాండ్ (మార్చి 02)ను ఢీకొట్టనుంది. పాకిస్థాన్ ఆతిథ్యమిస్తున్న ఈ టోర్నీలో భారత్ తమ మ్యాచ్‌లన్నీ తటస్థ వేదిక దుబాయ్‌లో ఆడనుంది.

# నెట్ బౌలర్ తో రోహిత్ సరదా చిట్ చాట్

ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ కోసం దుబాయ్ వెళ్లిన టీమిండియా ఆటగాళ్లు అక్కడ విపరీతంగా ప్రాక్టీస్ చేస్తున్నారు. దాదాపుగా అందరు ప్లేయర్ల కఠోర శిక్షణ తీసుకుంటున్నారు. తాజాగా కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ, వికెట్ కీపర్ కేఎల్ రాహుల్, శుభమాన్ గిల్, హార్దిక్ పాండ్యా తదితరులు తమ బ్యాటింగ్ కు పదును పెడుతున్నారు. ఇక నెట్ సెషన్ లో స్థానిక బౌలర్ అహ్మద్ ను రోహిత్ ప్రశంసించాడు. లెఫ్టార్మ్ పేసరైన అహ్మద్ పదే పదే యార్కర్లు విసురుతూ బ్యాటర్లను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేశాడు. షాహిన్ షా ఆఫ్రిది, ట్రెంట్ బౌల్ట్ ను పోలి ఉండే అతని యాక్షన్ లో యార్కర్లను చూసి రోహిత్ ముచ్చట పడ్డాడు. ట్రైనింగ్ సెషన్ ముగిశాక అతనితో సరదాగా చిట్ చాట్ చేశాడు.

ట్రైనింగ్ లోనే తమ కాళ్లు విరగ్గొడతావా..? అని చమత్కారంగా మాట్లాడాడు. తాజాగా ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరలైంది. అభిమానులు తమకు తోచిన కామెంట్లు చేస్తూ, లైకులు, షేర్లతో పోస్టు చేస్తున్నారు. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని మూడోసారి నెగ్గాలని భారత్ పట్టుదలగా ఉంది. 2002, 2013లో టోర్నీని నెగ్గిన టీమిండియా, 2017లో రన్నరప్ గా నిలిచింది. దీంతో ఈసారి ఎలాగైనా టోర్నీని నెగ్గాలని ప్రణాళికలు రచిస్తోంది. ఇక రెగ్యులర్ వికెట్ కీపర్ గా బరిలోకి దిగుతున్న కేఎల్ రాహుల్ తన హిట్టింగ్ జోరును పెంచాడు. భారీ షాట్లను ఆడుతూ ప్రాక్టీస్ లో కనిపించాడు. హార్దిక్ కూడా పలురకాల షాట్లను ప్రాక్టీస్ చేశాడు. ఇంగ్లాండ్ తో జరిగిన వన్డే సిరీస్ లో రెండు ఫిఫ్టీలు, ఒక సెంచరీతో రాణించి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు పొందిన గిల్.. పుల్ షాట్లు ఆడుతూ కనిపించాడు. రోహిత్ తన ట్రేడ్ మార్కు పుల్ షాట్లు ఆడగా, కోహ్లీ.. బంతిని మిడిల్ చేయడంపై దృష్టి సారించాడు. పాకిస్థాన్ లో బుధవారం నుంచి ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్ లో న్యూజిలాండ్ తో పాక్ ఢీకొంటుంది. ఈనెల 19 నుంచి మార్చి 9 వరకు ఈ టోర్నీ జరుగుతుంది. బారత్ ఆడే మ్యాచ్ లు హైబ్రీడ్ పద్ధతిలో జరుగుతాయి. ఈనెల 20 బంగ్లాదేశ్, 23న చిరకాల ప్రత్యర్థి, ఆతిథ్య పాక్ , మార్చి 2న న్యూజిలాండ్ తో తలపడనుంది. భారత్ ఆడే మ్యాచ్ లన్నీ దుబాయ్ లోనే జరుగుతాయి. గ్రూపు-ఎలో భారత్ బరిలోకి దిగుతోంది. ఈ గ్రూపులో భారత్ తో పాటు పాక్, బంగ్లా, కివీస్ ఉన్నాయి. గ్రూపులో టాప్-2లో నిలిచిన జట్లు నేరుగా సెమీస్ కు చేరుతాయి.



## బోణీ కొట్టిన ముంబై..

డబ్ల్యూపీఎల్ లో మాజీ చాంపియన్ ముంబై ఇండియన్స్ బోణీ కొట్టింది. మంగళవారం వడోదరలో జరిగిన లీగ్ మ్యాచ్ లో గుజరాత్ జెయింట్స్ పై ఐదు వికెట్ల తో ఘన విజయం సాధించింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన గుజరాత్ సరిగ్గా 20 ఓవర్లలో 120 పరుగులకు ఆలౌటైంది. హర్లీన్ డియోల్ (31 బంతుల్లో 32, 4 ఫోర్లు) బంతికో పరుగు చొప్పున సాధించి, టాప్ స్కోరర్ గా నిలిచింది. హీలీ మథ్యూస్ మూడు వికెట్లతో రాణించింది. ఛేదనను 16.1 ఓవర్లలోనే ఐదు వికెట్లకు 122 పరుగులు చేసి ముంబై పూర్తి చేసింది. వన్ డౌన్ బ్యాటర్ నాట్ స్కివర్ బ్రంట్ ఫిఫ్టీ (39 బంతుల్లో 57, 11 ఫోర్లు)తో సత్తా చాటింది. బౌలర్లలో ప్రియా మిశ్రా, కశ్వీ గౌతమ్ లకు రెండేసి వికెట్లు దక్కాయి. హీలీకి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. టోర్నీలో గుజరాత్ కిది రెండో పరాజయం కావడం గమనార్హం. టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన గుజరాత్ కు శుభారంభం దక్కలేదు. 14 పరుగులకే ఓపెనర్లు బేత్ మూనీ, లారా వోల్వార్ట్ వికెట్లను కోల్పోయింది. ఈ దశలో హర్లీన్ ఓపికగా ఆడింది.

# పాక్ గడ్డపై ఎగిరిన భారత జెండా!

శత్రు దేశం పాకిస్థాన్ గడ్డపై ఎట్టకేలకు భారత మువ్వెన్నల పతాకం రెపరెపలాడింది. కరాచీ స్టేడియం వేదికగా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఘనంగా ప్రారంభమైంది. ఆతిథ్య పాకిస్థాన్, న్యూజిలాండ్ మధ్య తొలి మ్యాచ్ ప్రారంభమైంది. ఈ మ్యాచ్ సందర్భంగా కరాచీ స్టేడియం పైకప్పుపై ఈ టోర్నీలో బరిలోకి దిగిన 8 దేశాల జెండాలను ఎగరవేసారు. అయితే రెండు రోజుల క్రితం జెండా వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. కరాచీ, లాహోర్ మైదానాల్లో భారత్ జెండాను పీసీబీ ఎగరవేయలేదు. మిగతా ఏడు జట్ల జెండాలను ఎగరవేసింది. ఇందుకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఈ ఘటనపై భారత అభిమానులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. పీసీబీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. పాకిస్థాన్ తన నీచ బుద్ధిని బయటపెట్టుకుందని మండిపడ్డారు. ఈ టోర్నీ కోసం భారత జట్టు పాకిస్థాన్‌లో పర్యటించకపోవడంతోనే పీసీబీ జెండాను ఎగరవేయలేదని ఆ దేశ నెటిజన్లు, జర్నలిస్ట్‌లు సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై పీసీబీ కూడా స్పందించింది. 'ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లు ఆడేందుకు పాకిస్థాన్‌కు భారత్ రావట్లేదు. కరాచీ, రావల్పిండి, లాహోర్ స్టేడియాల్లో మ్యాచ్‌లు ఆడుతున్న జట్ల జెండాలను మాత్రమే ఎగరవేశాం. భారత్ తన మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడనుంది. బంగ్లాదేశ్ కూడా ఇంకా పాకిస్థాన్‌కు రాలేదు. ఆ జట్టు తమ తొలి మ్యాచ్‌ను భారత్‌తో ఆడనుంది. కాబట్టి భారత్, బంగ్లాదేశ్ జెండాలను ఇంకా ఎగరవేయలేదు. పాకిస్థాన్‌కు వచ్చిన మిగతా జట్ల జాతీయ పతకాలను మాత్రమే ఎగరవేసాం. ఈ జెండాల గురించి పీసీబీ అధికారికంగా స్పందించాల్సిన అవసరం లేదు.'అని ఆ బోర్డు వర్గాలు మీడియాకు తెలిపాయి. ఈ వ్యవహారంపై బీసీసీఐ ఆగ్రహం వ్యక్తం చేసింది. టోర్నీలో భాగమయ్యే అన్ని దేశాల జెండాలను ఎగరవేయాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా భారత జెండా ఎగరవేయాలని పేర్కొన్నారు. ఇక తొలి మ్యాచ్ సందర్భంగా భారత జెండాను ఎగరవేసి ఈ వివాదానికి పీసీబీ ముగింపు పలికింది. ప్రస్తుతం కరాచీ స్టేడియం ఎగురుతున్న భారత జెండా వీడియో, ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఆటగాళ్ల భద్రతను కారణంగా చూపిస్తూ పాకిస్థాన్‌లో పర్యటించేందుకు బీసీసీఐ అభ్యంతరం చెప్పిన విషయం తెలిసిందే. దాంతో ఈ టోర్నీని హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించేలా పీసీబీని ఐసీసీ ఒప్పించింది. ఇందుకుగానూ బీసీసీఐ-పీసీబీల మధ్య ఓ ఒప్పందం జరిగింది. భారత్ వేదికగా జరిగే ఐసీసీ టోర్నీల్లోనూ తమ మ్యాచ్‌లను తటస్థ వేదికగా నిర్వహించాలని పీసీబీ కోరగా.. అందుకు బీసీసీఐ అంగీకరించింది.





# ఐసీసీ ర్యాంకుల్లో శుభ్‌మన్ గిల్ హవా ..

ఐసీసీ తాజా వన్డే ర్యాకింగ్స్‌లో టీమ్‌ఇండియా యంగ్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ సత్తా చాటాడు. ఇంగ్లాండ్ సిరీస్‌లో అదరగొట్టిన ఈ స్టార్ క్రికెటర్ తొలిసారి కెరీర్‌లో అగ్రస్థానానికి చేరుకున్నాడు. తాజా ర్యాంకింగ్స్‌లో ఒక స్థానం మెరుగుపర్చుకొని 796 రేటింగ్స్‌తో టాప్‌లో కొనసాగుతున్నాడు. కొంత కాలంగా అగ్రస్థానంలో ఉన్న పాకిస్థాన్ ప్లేయర్ బాబర్ ఆజమ్ (773 రేటింగ్స్) రెండో ప్లేస్‌కు పడిపోయాడు. కెప్టెన్ రోహిత్ శర్మ (761 రేటింగ్స్) మూడో స్థానంలో ఉండగా, విరాట్ కోహ్లీ (727 రేటింగ్స్) 6వ ప్లేస్‌లో కొనసాగుతున్నాడు. ఇదిలా ఉండగా, వన్డేల్లో గిల్ టాప్ బ్యాటర్‌గా నిలవడం ఇది రెండోసారి. అంతకుముందు 2023లో వన్డే ప్రపంచకప్ జరుగుతున్న సమయంలోనూ బాబర్‌ను దాటి గిల్ నంబర్ వన్ పొజిషన్‌కు దూసుకెళ్లాడు. రీసెంట్‌గా భారత్‌లో జరిగిన ఇంగ్లాండ్ సిరీస్‌లో గిల్ అదరగొట్టి రికార్డుకెక్కాడు. మూడు మ్యాచ్‌ల్లో ఒక సెంచరీ, అలాగే రెండు హాఫ్ సెంచరీలు చేసి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డును అందుకున్నాడు. ఇదిలా ఉండగా, బౌలర్ల ర్యాంకింగ్స్‌లో శ్రీలంక స్టార్ ప్లేయర్ మహీశ్ తీక్షణ నంబర్ వన్ పొజిషన్‌కు చేరుకున్నాడు. అఫ్గానిస్థాన్ కెప్టెన్ రషీద్ ఖాన్‌ను దాటి అతడు ఈ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. నమీబియా ప్లేయర్ బెర్నార్డ్ స్కోల్జ్ మూడో స్థానాన్ని సాధించగా, టీమ్‌ఇండియా బౌలర్ కుల్‌దీప్ యాదవ్ నాలుగో స్థానానికి చేరుకన్నాడు. రీసెంట్‌గా గిల్ కెరీర్‌లో ఇది తనకు 50వ వన్డే మ్యాచ్‌ను ఆడాడు. ఈ క్రమంలో భారత్ తరఫున 50వ వన్డేలో సెంచరీ సాధించిన తొలి బ్యాటర్‌గా రికార్డుకెక్కాడు.గిల్ కన్నా ముందు ఏ భారత ఆటగాడు కూడా 50వ మ్యాచ్‌లో శతకం బాదలేదు. 50 మ్యాచ్‌ల్లోనే గిల్ 2500 పరుగుల మార్క్ దాటాడు. ఈ క్రమంలో వన్డేల్లో అత్యధిక వేగంగా ఈ మైలురాయి అందుకున్న ఆటగాడిగా నిలిచాడు. ఇదివరకు ఈ రికార్డ్ సౌతాఫ్రికా బ్యాటర్ హాషీమ్ ఆమ్లా (51 మ్యాచ్‌ల్లో) పేరిట ఉంది. తాజా మ్యాచ్‌తో గిల్ ఆ రికార్డ్ బద్దలు కొట్టాడు. గిల్ వన్డేల్లో ఇప్పటివరకు 2587 పరుగులు చేశాడు.

# శతక్కొట్టిన విల్ యంగ్, టామ్ లాథమ్!

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025ని న్యూజిలాండ్ బ్యాటర్లు ఘనంగా ప్రారంభించారు. ఆతిథ్య పాకిస్థాన్‌తో కరాచీ వేదికగా జరుగుతున్న ఆరంభ మ్యాచ్‌లో విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగారు. దాంతో ముందుగా బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 4 వికెట్లకు 330 పరుగుల భారీ స్కోర్ చేసింది.



విల్ యంగ్(113 బంతుల్లో 12 ఫోర్లు, సిక్స్‌తో 107), టామ్ లాథమ్(104 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లతో 118 నాటౌట్) శతకాలతో చెలరేగగా.. గ్లేన్ ఫిలిఫ్స్((39 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లతో 61) విధ్వంసకర హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. పాకిస్థాన్ బౌలర్లలో నసీమ్ షా(2/63), హ్యారీస్ రౌఫ్(2/80) రెండేసి వికెట్లు తీయగా.. అబ్రర్ అహ్మద్ ఓ వికెట్ పడగొట్టాడు. ఆఖరి 10 ఓవర్లలోనే న్యూజిలాండ్ 113 పరుగులు చేయడం గమనార్హం. మిడిల్ ఓవర్లలో పాకిస్థాన్ బౌలర్లు తేలిపోయారు. ముఖ్యంగా స్పిన్నర్లు దారుణంగా విఫలమయ్యారు. అబ్రర్ అహ్మద్ ఒక వికెట్ తీయగా.. కుష్దిల్ షా ఒక్క వికెట్ తీయలేకపోయాడు. హ్యారీస్ రౌఫ్ అయితే ధారళంగా పరుగులిచ్చుకున్నాడు. మిడిల్ ఓవర్లలో పాకిస్థాన్ బౌలర్ల వైఫల్యం న్యూజిలాండ్‌కు కలిసొచ్చింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్‌కు ఆశించిన శుభారంభం దక్కలేదు. ఆదిలోనే ఓపెనర్ డెవాన్ కాన్వే(10)ను స్పిన్నర్ అబ్రర్ అహ్మద్ క్లీన్ బౌల్డ్ చేశాడు. ఆ మరుసటి ఓవర్‌లోనే కేన్ విలియమ్సన్(1)ను నసీమ్ షా పెవిలియన్ చేర్చాడు. దాంతో తొలి పవర్ ప్లేలోనే న్యూజిలాండ్ 2 వికెట్లు కోల్పోయి 48 పరుగులే చేసింది. క్రీజులోకి వచ్చిన డారిల్ మిచెల్(10)ను హ్యారీస్ రౌఫ్ క్యాచ్ ఔట్ చేశాడు. ఓవైపు వికెట్లు పడినా మరోవైపు ఆచితూచి ఆడిన విల్ యంగ్ 56 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అతనికి జత కలిసిన టామ్ లాథమ్ పాక్ బౌలర్ల సహనానికి పరీక్షగా నిలిచాడు. ఈ ఇద్దరూ వీలు చిక్కిన బంతులను బౌండరీలకు తరలించారు. ముఖ్యంగా స్పిన్నర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. ఈ క్రమంలోనే విల్ యంగ్ 107 బంతుల్లో శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. ఆ కాసేపటికే టామ్ లాథమ్ 61 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. సెంచరీ అనంతరం ధాటిగా ఆడే క్రమంలో విల్ యంగ్.. నసీమ్ షా బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. దాంతో నాలుగో వికెట్‌కు నమోదైన 118 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి వచ్చిన గ్లేన్ ఫిలిప్స్‌తో కలిసి టామ్ లాథమ్ ఇన్నింగ్స్‌ను కొనసాగించాడు. దూకుడుగా ఆడిన ఈ జోడీ వేగంగా పరుగులు చేసింది. ఈ క్రమంలోనే టామ్ లాథమ్ 95 బంతుల్లో శతకాన్ని సాధించాడు. పాకిస్థాన్ బౌలర్లు స్లో ఓవర్ రేట్ కారణమయ్యారు. నిర్ణీత సమయం కన్నా రెండు ఓవర్లు తక్కువగా వేసారు. దాంతో నిబంధనల ప్రకారం చివరి రెండు ఓవర్ల పాటు సర్కిల్ బయట నలుగురు ఫీల్డర్లను మాత్రమే పెట్టాల్సి వచ్చింది. ఈ అవకాశాన్ని న్యూజిలాండ్ బ్యాటర్లు సద్వినియోగం చేసుకున్నారు. ఈ రెండు ఓవర్లలో 24 పరుగులు సాధించారు. 34 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న ఫిలిప్స్.. భారీ షాట్ ఆడే ప్రయత్నంలో క్యాచ్ ఔటయ్యాడు. దాంతో ఐదో వికెట్‌కు నమోదైన 125 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది.

# 'మజాకా' మంచి ఎమోషన్స్ ఉన్న ఫుల్ ఆన్ ఎంటర్‌టైనర్

## ఇప్పటివరకూ చేయని క్యారెక్టర్ చేశాను
## ఖచ్చితంగా ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు: హీరోయిన్ రీతూ వర్మ

**ఈ సినిమా చేయడానికి మిమ్మని ఎట్రాక్ట్ చేసిన ఎలిమెంట్స్ ఏమిటి ?**

–ప్రసన్న గారు ఈ కథ చెప్పినపుడు చాలా ఎంటర్ టైనింగ్ గా అనిపించింది. అదే సమయంలో కథ హై ఎమోషనల్ కోషేంట్ గా వుంది. రెండు ఫీమేల్ క్యారెక్టర్స్ కి కథ లో చాలా ఇంపార్టెన్స్ వుంది. నరేషన్ చాలా నచ్చింది. త్రూ అవుట్ నవ్వుతూనే వున్నాను.

**సినిమాలో మీకు మెమరబుల్ మూమెంట్ అంటే ?**

సెకండ్ హాఫ్ లో నాకు రావు రమేష్ గారికి ఓ సింగిల్ టేక్ సీన్ వుంది. ఆ రోజు షూట్ చేసినప్పుడు అవుట్ పుట్ విషయంలో అందరూ చాలా హ్యాపీ అయ్యారు. సీన్ చాలా అద్భుతంగా వచ్చింది. రావు రమేష్ గారు డబ్బింగ్ పూర్తి చేసి ఫోన్ చేశారు. ఆ సీన్ గురించి మాట్లాడుతూ.. 'చాలా అద్భుతంగా చేశావ్ అమ్మా..16 నా ఏళ్ల కెరీర్ లో అలాంటి సీన్ చూడాలేదు'అని ఆయన చెప్పడం నాకు చాలా మెమరబుల్.

–ఈ సినిమా షూటింగ్ చాలా ఎంజాయ్ చేస్తూ చేశాం. సెట్స్ లో అందరూ ఎనర్జిటిక్ గా వుండేవారు. అదే ఎనర్జీ ప్రమోషన్స్ లో కూడా కనిపిస్తుంది. బాటిల్ రీల్ కి మంచి రెస్పాన్స్ రావడం చాలా ఆనందంగా వుంది.

**త్రినాథ్ రావు గారి సినిమాలు ఎంటర్టైనింగ్ గా వుంటాయి. ఈ సినిమా ఎలా వుండబోతోంది?**

–ఫుల్ ఎంటర్ టైనింగ్ గా వుండబోతోంది. లాట్స్ అఫ్ కామెడీ. హై ఆన్ ఎమోషన్. సాంగ్స్ చాలా గ్రాండియర్ గా వుంటాయి. టీజర్ అందరికీ నచ్చింది. చాలా పాజిటివ్ వైబ్స్ వున్నాయి. తప్పకుండా అందరూ ఎంజాయ్ చేశారు.

**ఇందులో మీ క్యారెక్టర్ ఎలా ఉంటుంది ?**

–ఇందులో యంగ్ కాలేజ్ గర్ల్ గా కనిపిస్తా. బాల్యంలో ఎమోషనల్ కాన్ ఫ్లిక్ట్ వలన తనపై ఎలాంటి ఎఫెక్ట్ పడింది? సందీప్ క్యారెక్టర్ తో తన రిలేషన్ షిప్ ?.. ఇలా చాలా ఇంట్రస్టింగ్ గా వుంటుంది. నా క్యారెక్టర్ ని కొత్తగా ప్రజెంట్ చేశారు. ఇప్పటివరకూ చేయని క్యారెక్టర్ లో కనిపిస్తా. ఆడియన్స్ కి నచ్చుతుందనే నమ్మకం వుంది.

**సందీప్ కిషన్ గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?**

–సందీప్ గారు చాలా పాజిటివ్ పర్సన్. లవ్లీ కోస్టార్. చాలా ఎనర్జిటిక్ గా వుంటారు. చాలా సపోర్టివ్. ఆయనతో వర్క్ చేయడం వండర్ ఫుల్ ఎక్స్ పీరియన్స్.

**అన్షు గారితో యాక్ట్ చేయడం ఎలా అనిపించింది ?**

–తను చాలా పాజిటివ్ పర్సన్. చాలా హార్డ్ వర్కింగ్. తెలుగు క్లాసులు కూడా తీసుకుంది. తన కం బ్యాక్ గురించి నేనూ ఎక్సయిటెడ్ గా ఎదురుచూస్తున్నాను.

**సాంగ్స్ షూటింగ్స్ ఎలా జరిగాయి ?**

–సాంగ్స్ ని చాలా ఎంజాయ్ చేశాను. సాంగ్స్ అద్భుతంగా వచ్చాయి. పాటలన్నీటికీ మంచి రెస్పాన్స్ వచ్చింది. రావులమ్మ పాట రాబోతోంది. ఆ పాట కూడా చాలా బావొచ్చింది.

**డైరెక్టర్ త్రినాధ్ రావు గారి గురించి ?**

–ఆయన చాలా జోవియల్ పర్సన్. చాలా ఎనర్జిటిక్ గా వుంటారు. అందరినీ అదే ఎనర్జీతో ఉంచుతారు. టీం అంతా చాలా పాజిటివ్ గా వుంటారు. ప్రతిరోజు ఒక పండగలా వుంటుంది.
త్రినాధ్ రావు, ప్రసన్న వెరీ గుడ్ కాంబో. ప్రసన్న గారు ప్రతి రోజు సెట్ కి వచ్చేవారు. కామిక్ టైనింగ్ లో ఆయన చాలా పర్టిక్యులర్.

**హాస్య మూవీస్ లో వర్క్ చేయడం గురించి?**

–రాజేష్ గారు, అనిల్ గారు పాషనేట్ ప్రొడ్యూసర్స్. ఆడియన్స్ కి క్యాలిటీ సినిమా ఇవ్వాలని చాలా హార్డ్ వర్క్ చేశారు. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు. వారి ప్రొడక్షన్ లో మరో సినిమా చేయాలని వుంది.

**మీ డ్రీమ్ రోల్ ?**

–నాకు యాక్షన్ రోల్ చేయాలని వుంది. అలాగే కామెడీ కూడా చేయడం నాకు చాలా ఇష్టం. అలాగే ఫుల్ లెంత్ పీరియడ్ సినిమా చేయాలని వుంది.

**మీ జర్నీ ఎలా అనిపిస్తుంది ?**

–చాలా హ్యాపీగా వున్నాను. నటిగా చాలా మంచి సినిమాలు పాత్రలు చేశాను. అందులో గుర్తు పెట్టుకునే కొన్ని పాత్రలు వుండటం ఆనందాన్ని ఇస్తుంది.

**పెళ్లి చూపులు2 ఎప్పుడు ?**

–నాకు కూడా దాని కోసం ఎదురుచూస్తు న్నాను. ప్లాన్ చేస్తే చాలా బావుటుంది.

**కొత్త ప్రాజెక్ట్స్ గురించి ?**

–తెలుగులో ఓ మల్టీ స్టారర్ సైన్ చేశాను. అలాగే ఓ వెబ్ సిరిస్ చేశాను. అది హాట్ స్టార్ లో రిలీజ్ కానుంది.

పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ ల్యాండ్‌మార్క్ 30వ సినిమా 'మజాకా'కి ధమాకా మేకర్ త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎకె ఎంటర్టైన్మెంట్స్, హాస్య మూవీస్ బ్యానర్స్ పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ మాస్ ఎంటర్టైనర్లో రీతు వర్మ హీరోయిన్. మన్మధుడు ఫేమ్ అన్షు, రావు రమేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన టీజర్, సాంగ్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ హైలీ ఎంటర్ టైనింగ్ మూవీ శివరాత్రి కానుకగా ఫిబ్రవరి 26న థియేటర్లలో గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ రీతూ వర్మ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.





# "జాట్" డబ్బింగ్ ప్రారంభం

బాలీవుడ్ లెజెండ్ సన్నీ డియోల్, మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని మోస్ట్ ఎవైటెడ్ మూవీ "జాట్" విడుదలకు సిద్ధమవుతోంది. ప్రతిష్టాత్మక మైత్రి మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్లపై డైనమిక్ ప్రొడ్యూసర్స్ నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మించిన ఈ చిత్రం ఏప్రిల్ 10, 2025న థియేటర్లలో విడుదల కానుంది. తాజాగా ఈ సినిమా డబ్బింగ్ ని ప్రారంభించారు మేకర్స్. ఇప్పటికే జాట్ టీజర్ అందరినీ ఆకట్టుకొని సినిమా మోస్ట్ బ్లాస్ట్ యాక్షన్ డ్రామాగా వుండబోతోందని హామీ ఇచ్చింది. ఈ చిత్రంలో రణదీప్ హుడా, వినీత్ కుమార్ సింగ్, సయామి ఖేర్, రెజీనా కాసాండ్రా కీలక పాత్రలు పోషిస్తున్నారు. "జాట్" చిత్రానికి సంగీతం థమన్ ఎస్, రిషి పంజాబీ సినిమాటోగ్రఫీ, నవీన్ నూలి ఎడిటింగ్, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైన్‌ను నిర్వహిస్తున్నారు. అనల్ అరసు, రామ్ లక్ష్మణ్, వెంకట్ కొరియోగ్రఫీ చేసిన యాక్షన్ సన్నివేశాలు ప్రేక్షకులను కట్టిపడేస్తాయని హామీ ఇస్తున్నాయి. ఆడియన్స్ అడ్రినలిన్ రష్ తో కూడిన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించే 'జాట్' కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌లో రక్తదానం చేసిన ప్రముఖ సంగీత దర్శకుడు మణిశర్మ

తెలుగు చిత్రపరిశ్రమలో ఎవరెస్ట్ శిఖరం మెగాస్టార్ చిరంజీవి. వెండితెరపై నటనతో పాటు డాన్సులతోనూ అలరించే ఆయన చిరంజీవి ఐ అండ్ బ్లడ్ బ్యాంక్‌ను స్థాపించి తన అభిమానుల సహకారంతో ఎనలేని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోన్న సంగతి తెలిసిందే. చిరంజీవి మానస పుత్రిక అయిన చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌లో అభిమానులు, సినీ సెలబ్రిటీలు ఎందరో రక్తదానం చేస్తుంటారు. తాజాగా ప్రముఖ సంగీత దర్శకుడు మణిశర్మ రక్తదానం చేసి చిరంజీవిపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఇలా మణిశర్మ రక్తదానం చేయటం ఇది రెండోసారి కావటం విశేషం. ' రక్తదానం 'తో లక్షలాది ఆపన్నుల ప్రాణాలు నిలపాలన్న చిరంజీవి ఆశయాన్ని తమ సంకల్పాన్ని భావించి రక్తదానం చేసిన అభిమానులెందరో.. వారిలో తన స్వరాలతో ప్రేక్షకుల్ని మైమరపించే స్వరబ్రహ్మ 'మణిశర్మ' ఒకరు. చిరంజీవి పిలుపును కర్తవ్యంగా భావించి నేడు ఈ మహత్కార్యంలో భాగమై రక్తదానం చేసిన మణిశర్మ మరెందరికో స్ఫూర్తిగా నిలిచారు. పాటలకు స్వరాలు కూర్చడమే కాదు.. మానవత్వానికి చిరునామాగా నిలవడమూ తెలుసునని నిరూపించారు మణిశర్మ. ఈ సందర్భంగా మెలోడీ బ్రహ్మ మణిశర్మ మాట్లాడుతూ ''ఎప్పటి నుంచో రక్త దానం చేయాలని అనుకుంటున్నాను. నేను నా సంగీతాన్ని చిరంజీవిగారి సినిమాలకు అందించటం ద్వారా అభిమానాన్ని చాటుకున్నాను. ఇప్పుడు రక్తదానం చేయటం అనేది సంతోషంగా ఉంది.. నా వంతు కర్తవ్యంగా భావిస్తున్నాను. లక్షలాది మంది ఇందులో భాగమైయ్యారు. అందులో నేను ఒక బొట్టులాగా ఇప్పుడు చేరాను. ఇలాంటి మంచి కార్యక్రమంలో అందరూ భాగం కావాలి'' అన్నారు.



# అతిథులకు కండిషన్స్..

**రకుల్ ప్రీత్ సింగ్ రకుల్ ప్రీత్ సింగ్ వివాహం జరిగి, ఆవిడ ఓ ఇంటి కోడలు అయ్యి మరికొన్ని గంటల్లో ఏడాది కానుంది. ఫిబ్రవరి 21, 2024లో ఆమె పెళ్లి చేసుకున్నారు. గోవాలో ఇరువురి కుటుంబ సభ్యులు, అతికొద్ది మంది బంధు మిత్రుల సమక్షంలో ఆ పెళ్లి జరిగింది. అప్పట్లో పెళ్లికి వచ్చిన అతిథులు అందరినీ పెళ్లి మండపం దగ్గరకు ఫోన్స్ తీసుకు రావద్దని చెప్పారు. ఎందుకు? అని లేటెస్ట్ ఇంటర్వ్యూలో రకుల్ వెల్లడించారు.**



పెళ్లి గురించి రకుల్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ "మేం ఎప్పుడూ మా పెళ్లి చాలా సింపుల్‌గా ఉండాలని అనుకున్నాం. మాకు (రకుల్, జాకీ) లగ్జరీ కంటే కంఫర్ట్ ముఖ్యం. లైఫ్ మూమెంట్స్ ఎంజాయ్ చేయడం ముఖ్యం. అన్నిటి కంటే సంతోషానికి మేం ఎక్కువ ఇంపార్టెన్స్ ఇస్తాం. పెళ్లి ఎంజాయ్ చేయడం కోసం ఫోన్స్ వద్దు (నో ఫోన్ పాలసీ) అని చెప్పాం. అంతే తప్ప... పెళ్లి ఫోటోలు లీక్ చేస్తారని కాదు. నేను పెళ్లిలో వేసుకున్న ప్రతి డ్రస్ లో డ్యాన్స్ చేశా. ఆఖరికి నా పెళ్లి గౌనులో కూడా" అని చెప్పారు. చేతిలో ఇప్పుడు తెలుగు సినిమాలు లేవు. కానీ, ఆవిడకు స్టార్ స్టేటస్ రావడానికి కారణం టాలీవుడ్డే. తెలుగు ఇండస్ట్రీలో టాప్ స్టార్ హీరోలు అందరితోనూ రకుల్ సినిమాలు చేశారు. కథానాయికగా మంచి పొజిషన్ ఉన్నప్పుడే బాలీవుడ్ నటుడు నిర్మాత జాకీ భగ్నానీతో ఏడు అడుగులు వేశారు. వివాహం చేసుకొని జీవితంలో ఓ ఇంటి కోడలు అయ్యారు. జాకీ, రకుల్ దంపతులు తమ పెళ్లికి వచ్చిన అతిథులకు కొన్ని కండిషన్స్ పెట్టారు.
అందులో నో ఫోన్ పాలసీ ఒకటి. దాని వెనుక కారణాలను ఆవిడ తాజాగా వివరించారు.రకుల్ ప్రీత్ సింగ్ వివాహం జరిగి, ఆవిడ ఓ ఇంటి కోడలు అయ్యి మరికొన్ని గంటల్లో ఏడాది కానుంది. ఫిబ్రవరి 21, 2024లో ఆమె పెళ్లి చేసుకున్నారు. గోవాలో ఇరువురి కుటుంబ సభ్యులు, అతికొద్ది మంది బంధు మిత్రుల సమక్షంలో ఆ పెళ్లి జరిగింది. అప్పట్లో పెళ్లికి వచ్చిన అతిథులు అందరినీ పెళ్లి మండపం దగ్గరకు ఫోన్స్ తీసుకు రావద్దని చెప్పారు. ఎందుకు? అని లేటెస్ట్ ఇంటర్వ్యూలో రకుల్ వెల్లడించారు.పెళ్లి గురించి రకుల్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ "మేం ఎప్పుడూ మా పెళ్లి చాలా సింపుల్‌గా ఉండాలని అనుకున్నాం. మాకు (రకుల్, జాకీ) లగ్జరీ కంటే కంఫర్ట్ ముఖ్యం. లైఫ్ మూమెంట్స్ ఎంజాయ్ చేయడం ముఖ్యం. అన్నిటి కంటే సంతోషానికి మేం ఎక్కువ ఇంపార్టెన్స్ ఇస్తాం. పెళ్లి ఎంజాయ్ చేయడం కోసం ఫోన్స్ వద్దు (నో ఫోన్ పాలసీ) అని చెప్పాం. అంతే తప్ప... పెళ్లి ఫోటోలు లీక్ చేస్తారని కాదు. నేను పెళ్లిలో వేసుకున్న ప్రతి డ్రస్ లో డ్యాన్స్ చేశా. ఆఖరికి నా పెళ్లి గౌనులో కూడా" అని చెప్పారు.

# గ్లామర్ పెంచేసిన వర్షబొల్లమ్మ



చైల్డ్ ఆర్టిస్ట్ గా వెండి తెరకు పరిచయమైంది అందాల భామ వర్ష బొల్లమ్మ. ఆతర్వాత పలు సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేసింది. విజయ్ సేతుపతి హీరోగా నటించిన 96సినిమాలో స్టూడెంట్ గా కనిపించింది. అలాగే దళపతి విజయ్ నటించిన విజిల్ లోనూ ఆకట్టుకుంది. దళపతి విజయ్ విజిల్ సినిమాలో ఫుట్ బాల్ ప్లేయర్ గా కనిపించింది వర్ష. ఇక హీరోయిన్ గా మారిన తర్వాత ఆనంద్ దేవరకొండ హీరోగా నటించిన మిడిల్ క్లాస్ మెలోడిస్ తెలుగు తెరకు పరిచయమైంది.
ఈ సినిమాలో తన క్యూట్ క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ తో ప్రేక్షకులను తన నటనతో ప్రేక్షకుల చూపును తనవైపు తిప్పుకుంది అందాల ముద్దుగుమ్మ వర్ష బొల్లమ్మ. పక్కింటి అమ్మాయిలా కనిపించే రూపంతో ఆకట్టుకుంటూ కుర్రకారును ఫిదా చేస్తోంది బ్యూటీ.. తెలుగులో రీసెంట్ గా ఊరుపేరు భైరవకోన అనే సినిమాతో హిట్ అందుకుంది. ఈ మధ్య గ్లామర్ మీద కూడా ఫోకస్ పెడుతూ అప్పుడప్పుడు ఫొటోస్ తో ఆకట్టుకుంటుంది.
సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ థన్ ఆ బ్యూటీఫుల్ ఫోటోలను అభిమానులతో పంచుకుంటుంది. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.
తెలుగు, తమిళ్ భాషల్లో సినిమాలు చేస్తూ బిజీగా ఉన్న ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తుంది. గ్లామరస్ ఫొటోలతో కుర్రకారుకు నిద్రపట్టకుండా చేస్తుంది ఈ వయ్యారి భామ.

# "నిశ్శబ్ద" సినిమా టైటిల్ లాంచ్

శ్రీ రిషి సాయి ప్రొడక్షన్ No.4 బ్యానర్‌పై తెరకెక్కుతున్న "నిశ్శబ్ద" సినిమా టైటిల్ లాంచ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ ఈవెంట్‌లో సినిమా టీమ్‌తో పాటు పలువురు సినీ ప్రముఖులు పాల్గొని సినిమాకు శుభాకాంక్షలు తెలిపారు. హారర్ జానర్‌లో రూపొందుతున్న ఈ చిత్రానికి సంబంధించి షూటింగ్ పూర్తయ్యి ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. కథానుగుణంగా ఎక్కువ భాగం రాత్రి సమయంలో చిత్రీకరించడంతో సినిమా చాలా ఇంటెన్స్‌గా, రియలిస్టిక్‌గా ఉంటుందని టీమ్ పేర్కొంది. సినిమా గురించి మాట్లాడిన చిత్రబృందం "ఈ సినిమా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించబోతోంది. కథ, టేకింగ్‌లో ఓ ప్రత్యేకత ఉంటుంది. ఫైనల్ అవుట్‌పుట్ చాలా అద్భుతంగా వచ్చింది" అని పేర్కొంది.త్వరలోనే టీజర్ విడుదల చేసి ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా హారర్ ప్రేమికులకు కొత్త అనుభవాన్ని అందించనుంది.



# "సంతాన ప్రాప్తిరస్తు" పోస్టర్ రిలీజ్

విక్రాంత్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "సంతాన ప్రాప్తిరస్తు". ఈ సినిమాను మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. అల్లు శిరీష్ హీరోగా "ఏబీసీడీ" సినిమా, రాజ్ తరుణ్ తో "అహ నా పెళ్లంట" అనే వెబ్ సిరీస్ రూపొందించిన దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. వెంకటాద్రి ఎక్స్ ప్రెస్, ఎక్స్ ప్రెస్ రాజా, ఏక్ మినీ కథ లాంటి చిత్రాలకు స్క్రీన్ ప్లే అందించిన రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే రాస్తున్నారు. మ్యూజికల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా తెరకెక్కుతోంది. ఈ రోజు "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా నుంచి అభినవ్ గోమటం నటించిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ సుబ్బు క్యారెక్టర్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. పాన్ ఇండియా మాట్రిమోని ప్రొఫైల్స్ ఉన్న ఫ్రస్టేటెడ్ అన్ మారీడ్ సాఫ్ట్ వేర్ ఇంజనీర్ సుబ్బు పాత్రలో అభినవ్ గోమటం ప్రేక్షకుల్ని నవ్వించబోతున్నారు. సుబ్బు ఫ్రస్టేషన్ ఏ స్థాయిలో కామెడీ పండించిందో థియేటర్స్ లో చూడాల్సిందే. ఒక కాంటెంపరరీ ఇష్యూను కథలో చూపిస్తూ వినోదాత్మకంగా "సంతాన ప్రాప్తిరస్తు" సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు సంజీవ్ రెడ్డి. ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ క్రియేట్ చేస్తున్న ఈ సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది



# ప్రభాస్ స్పిరిట్ ప్రాజెక్టులో డైరెక్టర్ వంగా కండీషన్స్

అగ్ర కథానాయకుడు ప్రభాస్, అర్జున్ రెడ్డి, యానిమల్ చిత్రాల దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా కాంబోలో రాబోతున్న భారీ బడ్జెట్ చిత్రం 'స్పిరిట్'. దాదాపు రూ. 300 కోట్లకు పైగా బడ్జెట్‌తో రానున్న ఈ మూవీని టీ సిరీస్, భద్రకాళి పిక్చర్స్ నిర్మించనున్నారు.
ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి అప్‌డేట్స్ కోసం ప్రభాస్ అభిమానులంతా కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ చిత్రం ఈ ఏడాది సమ్మర్‌లో సెట్స్ మీదకి వెళ్లనున్నట్లు టాక్ నడుస్తుంది. ఇదిలావుంటే ఈ సినిమా కోసం దర్శకుడు సందీప్ వంగా నటినటులందరికి కండిషన్స్ పెట్టబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే రాజమౌళి ఎస్ఎస్ఎంబీ ప్రాజెక్ట్ కోసం చిత్రబృందానికి కండిషన్స్ పెట్టిన విషయం తెలిసిందే. రాజమౌళి సినిమా కంప్లీట్ అయ్యేంతవరకు మూవీకి సంబంధించిన ఎటువంటి అప్‌డేట్‌లను బయటపెట్టడానికి వీల్లేదంటూ బాండ్ కూడా రాయించుకున్నాడు రాజమౌళి. అయితే ఇదే పనిని ఇప్పుడు సందీప్ కూడా చేయబోతున్నట్లు తెలుస్తుంది. ప్రభాస్‌తో తెరకెక్కించబోతున్న సినిమాకి సందీప్ కండిషన్స్ పెట్టబోతున్నట్లు తెలుస్తుంది. ఇందులో భాగంగానే సినిమాలో నటించే నటినటులతో పాటు హీరో హీరోయిన్లకి కూడా ఎటువంటి అప్‌డేట్స్ బయటపెట్టవద్దని బాండ్ రాసుకోబోతున్నట్లు తెలుస్తుంది. అలాగే ఈ సినిమాలో ప్రభాస్ లుక్‌కి సంబంధించి కూడా సందీప్ కండిషన్స్ పెట్టబోతున్నట్లు తెలుస్తుంది. మూవీలో ప్రభాస్ లుక్ కీలకం అని.. ఒకవేళ సినిమా షూటింగ్ మధ్యలో లుక్ మార్చుకున్న సినిమాకి ఎఫెక్ట్ పడుతుందని అందుకనే ఏది మార్చకుండా సినిమా అయ్యేవరకు ప్రభాస్ అలానే ఉండలాని సందీప్ ఆలోచిస్తున్నట్లు సమాచారం.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756